# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 84 | సోమవారం 24-03-2025 | పేజీలు : 12 | వెల-6




1931 మార్చి 23న వీరిని ఉరి తీసిన బ్రిటీష్ ప్రభుత్వం

ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుందామన్న చంద్రబాబు

వీరి పేర్లు వింటేనే గుండె గర్వంతో నిండిపోతుందన్న మోదీ



# భగత్ సింగ్ కు మోదీ, చంద్రబాబు నివాళి

వివరాలు 2లో

రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయి రాజకీయంగా ఆటుపోట్లను ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌లో కరీంనగర్‌లో ఆదివారం జరిగిన సిల్వర్‌జూబ్లీ సభ సన్నాహాక సమావేశం ఉత్సాహం నింపింది. అధిషా'నం ఆశించిన దానికంటే రెట్టింపు సంఖ్యలో తరలివచ్చారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని నాలుగు జిల్లాల నుంచి సుమారు నాలుగు వేల మంది ఈ సన్నాహాక సమావేశానికి హాజరవుతారని అంచనా వేసిన ఆ పార్టీ నాయకత్వం అందుకు తగిన ఏర్పాట్లు చేసింది. అంతకు రెట్టింపు సంఖ్యలో పార్టీనేతలు,శ్రేణులు ఈ సమావేశానికి తరలివచ్చారు. పార్టీ నేతల్లో, శ్రేణుల్లో ఉన్న ఉత్సాహాన్ని చూసిన పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు వారిలో మరింత జోష్‌ను నింపేందుకు మళ్ళీ అధికారంలోకి వచ్చేది మనమే... పార్టీ కార్యకర్తలను, నేతలను ఇబ్బంది పెడుతున్నవారిని ఎవరిని వదిలిపెట్టేది లేదు అంటూ మాట్లాడారు.

**వచ్చే నెల నుంచి సభ్యత్వ నమోదు**

అధికారంలో ఉన్నప్పుడు ద్వితీయశ్రేణి నేతలకు, కార్యకర్తలకు పదవులు ఇవ్వలేక పోయామని, ఏప్రిల్ 27 నుంచి పార్టీలో కొత్తగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తామని, ప్రజల్లో నిత్యం తిరుగుతూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఉండే నాయకులకు, కార్యకర్తలకు తప్పకుండా ప్రాధాన్యం ఇస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. సభ్యత్వ నమోదు తర్వాత రాజకీయ

2లో




## కరీంనగర్ లో కేటీఆర్ కాన్వాయ్ లో అపశృతి

నేడు కరీంనగర్ పర్యటనలో ఉన్న కేటీఆర్

కానిస్టేబుల్ పద్మజను ఢీకొన్న బీఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్ బైక్

పద్మజను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిన పార్టీ శ్రేణులు

వివరాలు 2 లో



# చిక్కుల్లో టాలీవుడ్ స్టార్ హీరోలు!

## ప్రభాస్, బాలకృష్ణ, గోపీచంద్‌లపై ఫిర్యాదు

ముగ్గురు బెట్టింగ్ యాప్ ప్రమోషన్లు చేశారని ఆరోపణ

హైదరాబాద్ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్



# వడగళ్ల వానతో పంట నష్టం.

## ఆరాతీసిన సీఎం చంద్రబాబు

రాయలసీమ జిల్లాల్లో వడగళ్ల వానలు


అనంతపురంలో రైతుల ఆత్మహత్యాయత్నం

మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశం

పంట నష్టంపై సమీక్ష

-మిగతా2లో

అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా పంట నష్టపోయి తీవ్ర మనస్తాపానికి గురైన ఇద్దరు అరటి రైతులు ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించారు. అనంతపురం జిల్లా యల్లనూరు మండలం నీర్జంపల్లిలో జరిగిన ఈ సంఘటనపై ఆయన జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర ఉన్నతాధికారులతో అత్యవసరంగా సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా, ఆత్మహత్యకు ప్రయత్నించిన రైతుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి, వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రస్తుతం వారి





# కొండకర్ల ఆవలో నిలువు దోపిడీ!

## పర్యాటకుల నుంచి ఇష్టారాజ్యంగా చార్జీలు వసూలు

అచ్యుతాపురం, మునగపాక మండలాల సరిహద్దులో వున్న ప్రముఖ పర్యాటక ప్రదేశం కొండకర్ల ఆవలో సందర్శకులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. సొమ్ముకొరిది.. సోకు మరొకరిది అన్న చందంగా గ్రామ పంచాయతీ నిధులతో ఆవ వద్ద అభివ ృద్ధి పనులు చేయగా, పర్యాటకుల నుంచి టికెట్ రూపంలో వసూలు చేసే ఆదాయంలో ఒక్క రూపాయి కూడా పంచాయతీకి చెందడంలేదు. ఇక్కడ ఫైబర్ బోట్ల నిర్వాహకులు సిండికేట్‌గా ఏర్పడి, పర్యాటకులకు అడ్డగోలుగా దోచుకుంటున్నారు. సహజసిద్ధంగా ఏర్పడిన మంచినీటి సరస్సుగా కొండకర్ల ఆవ పేరు పొందింది. కొండకర్ల, అందలాపల్లి, వాడ్రాపల్లి గ్రామాలకు చెందిన రెండు కులాల వారు అనాదిగా కాలంగా ఈ ఆవలో చేపల వేట సాగిస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఈ ప్రాంతం పర్యాటకును ఆకర్షిస్తుండడంతో రెండు, మూడు దశాబ్దాల నుంచి సందర్శకుల రాక బాగా పెరిగింది. దీంతో చేపల వేటతోపాటు ఆవలో తాటిదోనెలపై పర్యాటకులను ఆవలో తిప్పుతూ ఆదాయాన్ని పొందుతున్నారు.

చేపల వేట సాగించాల్సిన బోట్లతో ఆవలో విహారం

ఒక్క బోటులో కూడా కానరాని లైఫ్ జాకెట్లు

ఫొటో షూట్‌లు, షార్ట్ ఫిల్మ్‌లు తీసినా.. డబ్బులు ఇవ్వాల్సిందే

ఆవను రూ.కోటితో అభివృద్ధి చేసిన పంచాయతీ

ఆదాయంలో ఒక్క రూపాయి కూడా దక్కని వైనం

2లో



# ఉగాదికి సన్నబియ్యం

నల్గొండ నుంచి స్టార్ట్

త్వరలోనే కొత్త రేషన్ కార్డులు కూడా ఇస్తం

పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక

ఎండాకాలంలో తాగునీటి సమస్య ఉండొద్దు

మంత్రి పొన్నం ప్రభాకర్

## ఏసీబీ కేసుపై విడదల



# భోజనం వద్దు.. మాకు గంజాయే కావాలి..

## జైల్లో మర్చంట్ నేవీ అధికారి హంతకుల వింత ప్రవర్తన!

మీరట్‌లో భార్య, ఆమె ప్రియుడి చేతిలో సౌరభ్ రాజ్‌పుత్ అనే మర్చంట్ నేవీ అధికారి దారుణ హత్య

ఈ కేసులో అరెస్టయిన అధికారి భార్య ముస్కాన్, ఆమె ప్రియుడు సాహిల్

వారిద్దరూ డ్రగ్స్‌కు బానిసలుగా మారారన్న పోలీసులు

జైలుకు వచ్చినప్పటి నుంచి అవి లేకపోవడంతో వింతగా ప్రవర్తిస్తున్నారని వెల్లడి

యూపీలోని మీరట్‌లో భార్య, ఆమె ప్రియుడి చేతిలో సౌరభ్ రాజ్‌పుత్ అనే మర్చంట్ నేవీ అధికారి దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్టయిన అధికారి భార్య ముస్కాన్, ఆమె ప్రియుడు సాహిల్ జైల్లో వింతగా ప్రవర్తిస్తున్నారని తాజాగా పోలీసులు తెలిపారు. వారిద్దరూ డ్రగ్స్‌కు బానిసలుగా మారారని, జైలుకు వచ్చినప్పటి నుంచి అవి లేకపోవడంతో వింతగా ప్రవర్తిస్తున్నారని



# “పంచభూతాల” సాక్షిగా

ఈ మధ్య నాకో సందేహం వచ్చింది, “పంచభూతాలు” సాక్షిగా అని ఎందుకంటారని? న్యాయస్థానాలు ‘భగవంతుని సాక్షిగా’ అని భగవద్గీత మీద ప్రమాణం చేయిస్తారు. అగోచరుడయిన భగవంతునికి ప్రతినిధిగా, తనచే చెప్పబడిన గీతను భగవత్ స్వరూపంగా భావిస్తూ ప్రమాణం చేయిస్తారని

**పంచభూతాలు :-** ప ృథ్వి, అగ్ని, జలం, వాయువు, ఆకాశం. నిరాకారుడు, నిరంజనుడు, నిర్గుణుడు, శక్తిమంతుడు, చైతన్యుడు, అతీంద్రియుడు, సర్వాతీతుడు, సర్వజ్ఞుడు, సర్వసాక్షి, పరబ్రహ్మ, బ్రహ్మాత్మ, పూరా?త్మ ... అని మనం పిలిచే కొలిచే భగవంతుడు నుండే ఈ పంచభూతాలు ఓ క్రమపద్ధతిలో ఉత్పన్నాలైనాయి. ముందుగా శబ్దమయమైన ఆకాశం పుట్టగా, దాని నుండి స్పర్శతత్వం గలవాయువు పుట్టింది. ఈ వాయువు నుండి ఘర్షణ చేత రూపం గల అగ్ని పుట్టింది. అగ్ని నుండి రస స్వరూపమైన జలము పుట్టింది. దీని నుండి వాసన కలిగిన ప ృథ్వి పుట్టింది.

ఈ చరాచర విశ్వాలన్నీ పంచభూతాల జనితమే.

ఈ స ృష్టి యావత్తు పంచభూతాల సంయోగమే.

స ృష్టికి ఆధారమైన పంచభూతములు మనలోనూ ఉన్నాయి. ఈ పంచభూతాల సమ్మిళిత స్వరూపమే దేహం. ఇక ఈ దేహమును చైతన్యవంతం చేయుటకు జీవశక్తి అవసరం. ఆ జీవశక్తి కూడా ఈ పంచభూతాల సమ్మిళితమే.

మన స్థూల దేహంలోని పంచభూతముల అమరిక ఇలా వుంటుంది -

**ప ృథ్వి :-** వాక్కు, పాణి, పాదం, పాయువు, ఉపస్థ అనబడు కర్మేంద్రియాలు ప ృథ్విభూతంచే ఏర్పడెను. దీని గుణం గంధం /వాసన.

**అగ్ని :-** శరీరంలో జఠరాగ్ని రూపంలో వున్నది. చర్మం, ముక్కు, కన్నులు, చెవులు, నాలుక అనబడు జ్ఞానేంద్రియములు అగ్నిభూతంచే ఏర్పడినవి. దీని గుణం రూపం.

**జలం :-** రక్తరూపంలో యున్నది. శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం పంచతన్మాత్రలు జలభూతంచే ఏర్పడెను. దీని గుణం రసం.

**వాయువు :-** శరీరంలో ప్రాణ రూపంలో ఉన్నది. పంచప్రాణములు (ప్రాణం, ఆపానం, వ్యానం, ఉదానం, సమానం) వాయుభూతంచే ఏర్పడెను. దీని గుణం స్పర్శ.

**ఆకాశం :-** అంతఃకరణమై యున్నది. మనస్సు, బుద్ధి, చిత్తం, జ్ఞానం, అహంకారములతో కూడిన ఈ అంతరింద్రియం ఆకాశభూతంచే ఏర్పడెను. దీని గుణం శబ్దం.




ఇక సూక్ష్మ దేహంలో పంచభూతాల అమరిక -

మనలో పంచకోశాలు వున్నాయి మొదటిది అన్నమయకోశం. ఇది భూతత్వం నకు సంబంధించినది. రెండవది జలతత్వంతో కూడిన ప్రాణమయకోశం. మూడవది అగ్నితత్వంనకు సంబంధించిన మనోమయకోశం. నాల్గవది వాయుతత్వంనకు చెందిన విజ్ఞానమయకోశం. ఐదవది ఆకాశతత్వంనకు చెందిన ఆనందమయకోశం. ఈ ఐదు కోశాల మధ్య పరబ్రహ్మతత్వమైన ఆత్మ యున్నది.

అలానే పంచభూతాలకు ప్రతీకలుగా మనలో ఐదు శక్తి నాడీకేంద్రములున్నాయి. ఇవే శక్తి చక్రాలు. అవి భూతత్వంనకు చెందిన మూలాధారం, జలతత్వానికి చెందిన స్వాధిష్టానం, అగ్నితత్వానికి ప్రతీకగా మణిపూరకచక్రం, వాయువుకు ప్రతీకగా అనాహతం, ఆకాశతత్వానికి ప్రతీకగా విశుద్ధిచక్రం. టఆజ్ఞా, సహస్రారాలు తత్వాతీత చక్రాలుఊ. మన నడవడిక, అలవాట్లు, ఆలోచనలు, సంస్కారాలు, ప్రారబ్ధ వాసనలు బట్టి ప్రభావితమౌతూ ఇవి పనిచేస్తుంటాయి.

పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

# రెవెన్యూలో ‘ఫండ్’ పట్టాడు



**సర్కారుకు చేరిన నిఘా విభాగం నివేదిక**

**సర్కారుకు తెలియకుండా 350 డీటీ పోస్టుల సృష్టి**
**175 మంది జూనియర్లకు అక్రమంగా పదోన్నతులు**
**సొంత మనుషులను పెట్టి భారీగా సొమ్ము వసూలు**
**తహసీల్దార్లకు జిల్లాల కేటాయింపులో మరో దందా**
**రాజకీయ లక్ష్యాలతో ఎన్నికల ఫండ్ కోసం వేట**
**రూ. తొమ్మిదిన్నర కోట్లు వసూలు చేసిన అధికారి**
**ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు రాజీనామా..**
**ముడుపులు చెల్లించినవారంతా లబోదిబో**

రెవెన్యూశాఖలో మండల ఆఫీసుల్లో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జూనియర్ అసిస్టెంట్ వంటి పోస్టులు ఉంటాయి. ఇందులో ఏ పోస్టుకు సంబంధించిన కొత్తగా ఖాళీలు భర్తీచేయాలన్నా లేదా ఆ పోస్టుల కేడర్ సంఖ్యను పెంచాలన్నా విధిగా రెవెన్యూశాఖ ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. అంటే ఆర్థిక శాఖ ఆమోదంతోపాటు ముఖ్యమంత్రి ఆమోదం ఉండితీరాల్సిందే. ఆఫీసు సబార్డినేట్ పోస్టుకయినా ఇదే విధానం! అయితే, జగన్ ప్రభుత్వంలో అత్యంత కీలకమైన నాలుగైదు శాఖలకు ఇన్‌చార్జీగా ఉంటూనే, రెవెన్యూలో కీలకమైనస్థానంలో ఉన్న ఓ అధికారి ఆ సూత్రాలను ఉల్లంఘించారు. ఇందుకు కారణం ఆయనకు ఈజీమనీ కావాల్సి రావడమే. ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నారు. అడ్డగోలుగా ఖర్చుపెట్టి ఓట్లు దండుకునేందుకు సొమ్ము కావాలనుకున్నారు. ఇందుకోసం తన పరిధిలోని ఓ అధికారాన్ని ఉపయోగించారు. అదే డీటీ పోస్టుల స ృష్టి. 2023 మే నాటికి మంజూరయిన డీటీ పోస్టులు 1,213. అదనంగా ఒక్క పోస్టును కొత్తగా స ృష్టించాలన్నా ప్రభుత్వం అనుమతి తీసుకోవాలి. కానీ ఆయన ఈ విధానాన్ని బేఖాతరు చేసి ప్రభుత్వానికి అక్షరం ముక్క సమాచారం ఇవ్వకుండానే ఏకబిగిన 350 డీటీ పోస్టులను స ృష్టించారు. మొత్తం కేడర్ పోస్టులను పెంచేశారు. కొత్త పోస్టుల స ృష్టిద్వారా అదనంగా 175 ఖాళీలు ఏర్పడ్డాయి. అంటే, సీనియారిటీని నిర?యించి, ప్యానళ్లు ఖరారుచేసినా, ఇంకా సర్దుబాటు చేయానికి 175 మంది అధికారులు లేరు. దీంతో ఆగమేఘాల మీద 175 మందికి డీటీలుగా పదోన్నతులు ఇచ్చారు. సర్వీసు కమిషన్‌తో సంబంధం లేదు. ప్రభుత్వంతో సంబంధం లేదు. సారు అనుకున్నారు...పదోన్నతులు ఇచ్చారు. ఇంత వరకు బాగానే సాగింది. కానీ ఇక్కడే చిక్కు వచ్చిపడింది.

**జాయింట్ అకౌంట్ స్ర్కీన్ తీసి..** ప్రభుత్వానికి తెలియకుండా, జిల్లా కలెక్టర్ల భాగస్వామ్యం లేకుండా పోస్టుల స ృష్టి, ఆగమేఘాల మీద ఇచ్చిన పదోన్నతుల వెనక భారీ వసూళ్ల దందా సాగినట్లు ఆరోపణలున్నాయి. ఎన్నికల్లో పోటీచేయాలన్న సంకల్పంతో ఉన్న సదరు రెవెన్యూ అధికారి కోసం ఓ వ్యక్తి వసూళ్లకు పాల్పడినట్లు తెలిసింది. ప్రభుత్వానికి తెలియకుండానే స ృష్టించిన డీటీ పోస్టుల ద్వారా 7.50 కోట్లుబీ తహసీల్దార్ పదోన్నతులు, సర్వీసు(క్రమశిక్షణ చర్యల ఎత్తివేత) కేసుల రివిజన్ ద్వారా మరో 2 కోట్లు సొంత మనిషి ద్వారా వసూలు చేసినట్లు సమాచారం. ఇందులో అత్యధిక శాతం నగదు రూపంలో, మిగతా సొమ్మును ఆయనభార్యతో కలిపి ఉన్న జాయింట్ అకౌంట్ లో డిపాజిట్లు చేయించినట్లు తెలిసింది. ఆ జాయింట్ అకౌంట్ పాస్ పుస్తకం స్ర్కీన్‌షాట్‌లు తీసి సారు చర్యలతో లబ్ది పొందిన వారికి ఆ వ్యక్తి వాట్స్‌పద్వారా పంపించారు. ఆ అకౌంట్‌లో డబ్బులు డిపాజిట్లు చేయించారని తెలిసింది. బ్యాంక్ డిపాజిట్, ఆన్‌లైన్ చెల్లింపుల కన్నా నేరుగా నగదు వసూళ్లే చాలా ఎక్కువగా జరిగాయని సమాచారం. కర్నూలు జిల్లాకు చెందిన ఓ వ్యక్తి, రెవెన్యూలోనే ఓ జూనియర్ అధికారి కలిసి ఈ వసూళ్లను స్వయంగా నిర్వహించినట్లుగా తెలిసింది. కొత్తగా పోస్టులు, పదోన్నతులు వస్తున్నాయని ఆశపడ్డ కొందరు చాలా పెద్దమొత్తంలోనే ఆయనకు సమర్పించుకున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసేందుకు నోటీఫికేషన్‌కు ముందే సదరు అధికారి తన పోస్టుకు రాజీనామా చేశారు. అయితే, ఏడాదిన్నర దాటినా ఆ పోస్టులు, పదోన్నతులకు ఆర్థికశాఖ ఆమోదం రాలేదు. అసలు ఫైలే వెళ్లకుండా ఆమోదం ఎలా లభిస్తుంది? కాబట్టి విషయం బోధపడిన వారు బాధితులయ్యామని ఆందోళన చెందుతున్నారు. **కథ అడ్డం తిరిగింది...** కొత్తగా స ృష్టించిన పోస్టులను, వాటి ఆధారంగా ఇచ్చిన పదోన్నతులను ప్రభుత్వం ర్యాటిఫై చేయించాలి. ఆర్థికశాఖ ఆమోదం తీసుకోవాలి. అయితే, ఫైలును ఆర్థికశాఖకు కాకుండా కేవలం రెవెన్యూశాఖ స్థాయిలోనే సెటిల్ చేయిద్దామని సదరు అధికారి ప్రయత్నించారు. దీన్ని సచివాలయం స్థాయిలో రెవెన్యూ అధికారులు వ్యతిరేకించారు. ఫైలును విధిగా ఆర్థికశాఖ ఆమోదానికి పంపించాలని నోట్ ఫైల్స్‌పై రాశారు. ఆర్థికశాఖ ఆమోదం ఉంటే తప్ప ఆ పోస్టులకు విలువ ఉండదని, కేడర్ సంఖ్య పెంపు అనేది ప్రభుత్వ స్థాయిలో తీసుకొనే నిర?యం అని, దీనికి సంబంధించిన ఫైలుపై క్రిస్టల్ క్లియర్‌గా రాశారు. దీంతో భలే చిక్కువచ్చిపడింది. ఆర్థిక శాఖకు ఫైలు వెళ్తే ఆమోదించరు. తిరస్కరించడంతోపాటు చీవాట్లు పెడుతారు. మరేం చేయాలి? ఫైలును వెనక్కి తెప్పించుకొని రెవెన్యూ స్థాయిలోనే ‘స్పీకింగ్ ఆర్డర్‘ జారీ చేశారు. దీన్నే జిల్లా కలెక్టర్‌లకు పంపించారు. దీన్ని చూసి నాటి కలెక్టర్లు కంగుతిన్నారు. తమకు తెలియకుండా, మాటమాత్రమైనా డీటీల ప్యానళ్లు సిద్ధం చేయాలని తమకు చెప్పకుండా కొత్తగా పోస్టులు స ృష్టించడం, వేగంగా వాటిని పదోన్నతులతో భర్తీ చేయడంపై విస్తుపోయారు. అయితే, పెద్దల పని కావడంతో ప్రశ్నలువేయకుండా కలెక్టర్లు మౌనంగా ఉండిపోయారు.

# వడగళ్ల వానతో పంట నష్టం.

ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ప్రాణాపాయం తప్పిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. మరింత మెరుగైన చికిత్స కోసం వారిని అనంతపురం తరలించినట్లు తెలిపారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా జరిగిన పంట నష్టంపై సమగ్ర సమీక్ష జరిపారు. కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లోని 40 గ్రామాలలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అధికారులు నివేదించారు. దాదాపు 1,364 మంది రైతులకు చెందిన 1,670 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వారు వివరించారు. క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని, ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. నష్టపోయిన రైతులకు తగిన సహాయం అందించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. రైతులు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలని, ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడకూడదని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# భగత్ సింగ్ కు మోదీ, చంద్రబాబు నివాళి

స్వాతంత్ర్య సమరవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన సంగతి తెలిసిందే. వారు ప్రాణత్యాగం చేసిన షహీద్ దివస్ సందరరేగా వారికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. భారత జాతికి స్వేఛ్ఛా జీవితాన్ని ప్రసాదించడానికి 23 ఏళ్ల వయసులోనే వీరోచిత పోరాటాలు చేసి యువ హ ృదయాలపై చెరగని ముద్ర వేసిన స్వాతంత్ర్య సమరవీరులు అని చంద్రబాబు కొనియాడారు. ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారికి నివాళి అర్పిద్దామని చెప్పారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు ప్రధాని మోదీ కూడా నివాళి అర్పించారు. వీరి పేర్లు వింటే చాలు ప్రతి భారతీయుడి గుండె గర్వంతో నిండిపోతుందని చెప్పారు. ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడారని అన్నారు. ఈ త్యాగమూర్తులను ఈరోజు దేశం స్మరించుకుంటోందని చెప్పారు. 1931 మార్చి 23న ఈ ముగ్గురినీ బ్రిటీష్ ప్రభుత్వం ఉరి తీసింది. బ్రిటీష్ అధికారి శాండర్స్ ను హత్య చేయడం, పార్లమెంట్ లో బాంబులు వేయడం వంటి కారణాలు చూపుతూ ఈ ముగ్గురినీ ఉరి తాశారు. ఈ ఘటన భారత స్వాతంత్ర్య పోరాటాన్ని తీవ్రతరం చేసింది. వీరి ప్రాణత్యాగాలకు గుర్తుగా ప్రతి ఏడాది మార్చి 23న అమరవీరుల దినోత్సవం జరుపుకుంటారు.

# కొండకర్ల ఆవలో నిలువు దోపిడీ!

ఇటీవల కాలంలో పర్యాటకుల రాక మరింత అధికంగా వుండడం, తాటి దోనెలపై ఆవలో విహరించడం ప్రమాదకరంగా వుండడంతో వాటి స్థానంలో ఫైబర్ బోట్లు అందుబాటులోకి తేచ్చారు. అయితే చేపల వేట సాగించే ఫైబర్ బోట్లలో పర్యాటకులను ఎక్కించుకుని ఆవలో సందర్శించే వారితోపాటు ఆవ వద్ద ఫొటో షూట్‌లకు వచ్చే వారి నుంచి, షార్ట్ ఫిల్మ్‌లు రూపొందించే వారి నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. పర్యాటకుల నుంచి నిరి?త మొత్తంలో చార్జీలు వసూలు చేయాలన్న నిబంధనలు ఏవీ లేకపోవడంతో బోట్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆందోళనకరమైన విషయం ఏమిటంటే ఒక్క బోటులో కూడా లైఫ్ జాకెట్లు లేవు. కొండకర్ల ఆవను పర్యాటకంగా అభివ ృద్ధి చేయాలనే ఉద్దేశంతో పంచాయతీ నిధులు సుమారు రూ.60 లక్షలతో మెయిన్ రోడ్డు నుంచి కిలోమీటరు మేర సిమెంటు రోడ్డు వేయించారు. సీఎస్ఆర్ నిధులతో సోలార్ వీధి దీపాలు, టాయిలెట్లు, ఒక షెడ్డు, శుద్ధజల ప్లాంటు ఏర్పాటు చేశారు. రూ.20 లక్షలతో పిల్లల పార్కు, కార్ పార్కింగ్‌లను అభివ ృద్ధి చేశారు. మొత్తం మీద కోటి రూపాయలకుపైగా ఖర్చుచేశారు. కానీ పర్యాటకుల ద్వారా వచ్చే ఆదాయంలో ఒక్క రూపాయి కూడా పంచాయతీకి చెందడంలేదు

# గులాబీ దళంలో జోష్...

శిక్షణ తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పాలనలోని లోపాలను, హామీల వైఫల్యాలను వారు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు చేరవవుదామంటూ ఆయన పిలుపునిచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఉమ్మడి జిల్లా పరిధిలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గులాబీ జెండా ఎగురే విధంగా కథానాయకులమై పోరాడుదామంటూ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసే వారి వెన్నంటి ఉంటామని, ఆ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు తామంతా కూడా వచ్చి గల్లీగల్లీ తిరిగి పనిచేస్తామని అన్నారు.

# భోజనం వద్దు.. మాకు గంజాయే కావాలి..

వెల్లడించారు. నిందితులు ఇద్దరు ప్రతిరోజు మాదకద్రవ్యాల ఇంజెక్షన్లు తీసుకుంటారని గుర్తించామని, అవి లేకపోవడంతో ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. జైల్లో పెట్టిన భోజనం కూడా తినడం లేదని జైలు అధికారులు తెలిపారు. తమకు గంజాయి కావాలని, మత్తు ఇంజెక్షన్లు ఇవ్వాలని అడుగుతున్నారని చెప్పారు. జైలుకు వచ్చినప్పటి నుంచి నిందితుల ఆరోగ్యం క్రమంగా క్షీణించడం మొదలుపెట్టిందని తెలిపారు. దాంతో సాహిల్‌ను ఆస్పత్రికి తరలించగా అక్కడ తీవ్ర గందరగోళం స ృష్టించాడని, గంజాయి ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. మానసికస్థితి సరిగా లేకపోవడంతో వారు తోటి ఖైదీలపై దాడి చేసే అవకాశం ఉండడంతో వారిని సపరేట్ గా ఉంచినట్లు తెలిపారు. హత్య సమయంలోనూ సాహిల్ డ్రగ్స్ మత్తులోనే ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం వారిని జైలులోని డీ అడిక్షన్ సెంటర్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నామని చెప్పారు. కాగా, సౌరభ్ రాజ్‌పుత్(29), ముస్కాన్(27) 2016లో ప్రేమ వివాహం చేసుకున్నారు. అతడు మర్చంట్ నేవీలో పని చేసేవాడు. వారికి 2019లో ఒక పాప పుట్టింది. ఆ తర్వాత ముస్కాన్‌కు సాహిల్ (25)తో వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం సౌరభ్ రాజ్‌పుత్‌కు తెలియడంతో వ్యవహారం విడాకుల వరకు వెళ్లింది. కానీ, కూతురు కోసం సౌరభ్ వెనక్కి తగ్గాడు. తర్వాత ఉద్యోగం నిమిత్తం విదేశాలకు వెళ్లిపోయాడు. అయితే, గతనెల కుమార్తె పుట్టినరోజు కోసం తిరిగొచ్చాడు. భర్త అలా తిరిగి రావడం నచ్చని ముస్కాన్.. ప్రియుడితో కలిసి హత్య చేసింది. సౌరభ్ శరీరాన్ని ముక్కలు చేసి, వాటిని ఓ డ్రమ్ములో వేసి సిమెంట్‌తో సీల్ చేసింది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో విషయం వెలుగులోకి వచ్చింది.

# కరీంనగర్ లో కేటీఆర్ కాన్వాయ్ లో అపశ ృతి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు కరీంనగర్ పర్యటనలో ఉన్నారు. ఈ సందరరేగా ఆయన కాన్వాయ్‌లో అపశ ృతి చోటుచేసుకుంది. విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ పద్మజను పార్టీ కార్యకర్త శ్రీకాంత్ బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె కాలు విరిగింది. వెంటనే పార్టీ శ్రేణులు ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేటీఆర్ ఆరా తీశారు. పద్మజకు వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు.

# నదులు.. విలవిల!

నదీ తీరాలు.. మానవ నాగరికతకు పునాదులు. ఆదిమ మానవుడు వ్యవసాయం నేర్చుకుని ఆధునికత దిశగా అడుగులు వేయడానికి బాటలు వేసిన జలజీవధారలు. మన పూర్వీకుల నుంచి నదీమ తల్లులను దేవతామూర్తులుగా భావించి పూజించడం భారతీయ సంస్క ృతి. అంతటి విశిష‘త ఉన్న నదులను.. నేడు చెత్తబుట్టల్లా మార్చేస్తున్నారు. తాగు, సాగునీటితో పాటు విద్యుత్ కాంతులు అందిస్తున్న నదులను కాలుష్య కోరల్లోకి నెట్టేస్తున్నారు. టన్నుల కొద్దీ వ్యర్థాలను కుమ్మరిస్తున్నారు. ఇళ్లు, గ్రామాలు, కాలనీల నుంచి మురుగునీటిని నేరుగా నదుల్లో కలిపేస్తున్నారు. పలు పట్టణాలు, నగరాల్లో ప్లాంట్లలో శుద్ధి చేయకుండా డ్రైనేజీ అవుట్ లెట్లు నదుల్లోకి కలిపేశారు. మన రాష్ట్రంలో వంశధార నుంచి గోదావరి, క ృషా?, తుంగభద్ర.. ఇటు చివరన చిత్రావతి వరకు నదులన్నింటినీ కలుషితం చేసేస్తున్నారు. డ్రైనేజీలలో ప్రవహించే నీటిని మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో శుద్ధి చేశాక సాగు, ఇతర అవసరాలకు వినియోగించాలి. కానీ చాలా చోట్ల ప్లాంట్లు ఏర్పాటు చేయలేదు. ఉన్నవి కూడా నామమాత్రంగా పనిచేస్తున్నాయి. మురుగునీటిని నేరుగా నదుల్లోకి వదిలేస్తున్నారు. ఫలితంగా తాగే నీరు, కాలువల ద్వారా పంటలకు అందించే సాగు నీరు విషతుల్యంగా మారుతున్నాయి. కొన్నిచోట్ల తాగడానికి కాదు కదా కనీసం స్నానం చేయడానికి కూడా పనికి రాని పరిస్థితి. చాలా చోట్ల నదీ పరివాహక గ్రామాల్లోని భూగర ్జలాలూ కలుషితమవుతున్నాయి. కొన్నిచోట్ల బోర్లు, బావుల్లో నీరు ఉప్పుగా మారుతోంది. నాడు మానవ నాగరికతకు దోహదపడ్డ నదులు నేడు తన సహజ స్వరూపాన్ని కోల్పోయి వ్యర్థాలు, మురుగుతో నిండిపోయాయి. ప్రజల బాధ్యతారాహిత్యం, అధికారుల నిర్లక్ష్యం, నాయకుల అలసత్వమే ఇందుకు కారణం. ఎన్నో ఏళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ పరిస్థితి మారకపోతే ‘భవిష్యత్’ మరింత దారుణంగా ఉండే ప్రమాదముంది. రాష్ట్రంలోని నదుల దుస్థితిపై ‘ఆంధ్రజ్యోతి’ ప్రత్యేక కథనం.

**కాలుష్య క ృషా?!** పదమూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు జీవనాధారం... ఎన్టీఆర్, క ృషా?, గుంటూరు, పల్నాడు జిల్లాల దాహార్తిని తీరుస్తున్న క ృషా? నది కాలుష్యం కోరల్లో చిక్కుకుంది. రాష్ట్ర విభజన తర్వాత టీడీపీ ప్రభుత్వ హయాంలో స్వఛ్ఛ క ృషా? కార్యక్రమానికి పిలుపునివ్వటంతో.. చాలావరకు నదీ కాలుష్యాన్ని అరికట్టారు. అయితే మేజర్ గ్రామ పంచాయతీల అలసత్వం, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్వాకం కారణంగా పలుచోట్ల మురుగునీరు క ృషా? నదిలో కలుస్తోంది. ఇబ్రహీంపట్నం ఫెర్రీ దగ్గర భారీ అవుట్ ఫాల్ డ్రెయిన్ నేరుగా నదిలో కలుస్తోంది. ఈ డ్రెయిన్ క్యాచ్‌మెంట్ పరిధిలో ఉన్న పశ్చిమ ఇబ్రహీంపట్నం, ఫెర్రీ డౌన్ ఏరియా, ఆర్టీసీ కాలనీల నుంచి వచ్చే మురుగు నీరంతా కూడా క ృషా? నదిలో కలుస్తోంది. తుమ్మలపాలెం దగ్గర మరో మైనర్ డ్రెయిన్ నుంచి మురుగునీరు నేరుగా క ృషా? నదిలోకి కలుస్తోంది. ప్రకాశం బ్యారేజీ దిగువ ప్రాంతాలలో విజయవాడ నగర పరిధిలో రెండు చోట్ల అవుట్ ఫాల్ డ్రైనేజీల నుంచి నేరుగా క ృషా?నదిలోకి కలుస్తోంది. రాణిగారితోటలో మురుగునీటితో పాటు చెత్త కూడా కొట్టుకువస్తూ క ృషా?నదిలో కలుస్తుంది.

విజయవాడ తూర్పు నియోజకవర్గం పరిధిలో పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డు, బెంజ్ సర్కిల్ ఏరియా, ఎన్టీఆర్ సర్కిల్ ఏరియాల నుంచి వచ్చే మురుగునీరు క ృష?వేణి రోడ్డు మీదుగా పటమట దర్శిపేట, అంబేడ్కర్ నగర్‌ల మీదుగా క ృషా? నదిలో కలుస్తోంది. విజయవాడ



నగరంలో కాల్వ గట్లపై ఉన్న ఇళ్లలో మరుగుదొడ్లలోని వ్యర్థాలు నేరుగా కాల్వలలోకి వదులుతున్నారు. నగరంలోని బందరు కాల్వ, ఏలూరు కాల్వలపై ఇలాంటి పరిస్థితి ఉంది. ఇదే నీటిని దిగువ ప్రాంతాల వారికి తాగునీటి కోసం చెరువులను నింపుతారు.

# ఉదయం 9 నుండే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 23 పల్లె వెలుగు** వేసవికాలం ఎండల ద ృష్ట్యా ఈ నెల 24 వ తేదీ నుండి సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మార్చి 24 వ తేది సోమవారం ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం, 9.30 నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు. **గమనిక:** అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.



# ఎఐఎస్ఎఫ్- ఎఐవైఎఫ్ ఆద్వర్యంలోభగత్ సింగ్ వర్ధంతి.




## షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందరరేగా నివాళులు.

**బేతంచెర్ల మార్చి 23(పల్లె వెలుగు ).** బేతంచర్ల పట్టణంలో ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బాయ్స్ హాస్టల్ నందు,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులువై.ఉదయ్ అధ్యక్షతన స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు, సుగుదేవ్ ల 94వ వర్ధంతి సందరరేగా కార్యక్రమాన్ని నిర్వహించారు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు హాజరై, భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .అనంతరం వారు మాట్లాడుతూ ఉక్కు కండరాలు, విద్యుత్తు నరాలున్న యువతరం ఈ దేశానికి కావాలని, నెత్తురు మండే శక్తిని నింపుకొని ఈ సమాజపు చీకటి కుంపటి నుంచి నవతరం ముందుకు రావాలని, ఈ దేశంలో 30 కోట్లకు పైగా ఉన్న యువత, యువశక్తి మొదువారి పోయిందని, ఆశ్లీల చిత్రాల చిందుల్లో మునిగి, మత్తు మందులో ఊగిసలా డుతున్నారు. స్వార్థ రాజకీయ నేతల వలలో పడి నేరస్తులుగా, మాఫియాలుగా మారి నేరస్తులుగా జీవితాలు గడుపుతున్నారని అన్నారు అవినీతి,నిరక్ష్యరాష్యులుగా, నిరుద్యోగులుగా పేదరికం దారిద్ర్యం, కపట కన్నీళ్లు, గుట్కాలు, సినిమాలు, మనిషి మనిషిని హీనంగా చూసే ఈ దౌరాగ్యం కులం, మతం, ప్రాంతీయ భాష యువతను పట్టిపీడిస్తున్నదని అన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, పేరుతో గద్దెనెక్కిన కేంద్ర బిజెపి ప్రభుత్వం మతకలహాలు స ృష్టించి హిందూ, ముస్లిం, క్రైస్తవ్యం పేరుతో యువతను, ప్రజలను రెచ్చగొట్టి,




ధమనకాండ సాగుతున్నదని, ఈ పాలన దొంగలకు దొరలకు నిలయమైందని, నాడు బ్రిటిష్ పాలనపై సమరభేరి మ్రోగిస్తే, ఈనాడు యువత అవినీతిని ఆహ్వానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దిక్కుమాలిన ఈ వ్యవస్థ మీద పోరాటానికి స్పందించాలని,దేశభక్తితో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సీపీఐ మండల.కార్యదర్శి భార్గవ్ యన్నా, ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ మండల నాయకులుఎలక ృష?, ప్రదీప్,కార్తీక్,నాగరాజు, సూర్యతేజ,భాస్కర్,వికాస్ మరియు హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆమె శ్రీక ృష్ణుడిని నమ్మింది గమ్యం చేరుకొంది

**మంత్రాలయం మార్చి23 పల్లె వెలుగు (ప్రతినిధి)** చిన్నప్పటి నుంచి శ్రీక ృష?డిని చాలా భక్తితో పూజించే ఒక అమ్మాయి ఉండేది. డాక్టర్ కావాలనే తన కలను నిజం చేసుకోవటానికి ఆమె చాలా కష్టాలను ఎదుర్కోవలసి వచ్చింది. అయినప్పటికీ ఆమె క ృష?డిని నమ్మింది. ఆమె గ్రాడ్యుయేషన్ పూర్తి కావడానికి కొన్ని నెలలు ఉన్నప్పుడు, భయంకరమైన వెన్నునొప్పి వచ్చింది. నొప్పి తగ్గలేదు మరియు అది పాదాలకు సోకింది. (ఎడమ పాదం ఉపయోగించ లేకపోవడం).దీని వలన ఆమె నడవడం కష్టమైంది. ఎంఆర్ఐ స్కాన్‌లో ఆమెకు తీవ్రమైన డిస్క్ ప్రోలాప్స్ ఉందని తేలింది, ఇది ఆమె పాదాల నరాలను ప్రభావితం చేస్తుంది, ఇది ఆమెను జీవితాంతం వికలాంగురాలుని చేస్తుంది. అత్యవసర చర్య శస్త్రచికిత్స. శస్త్రచికిత్స ఆమెను ఎడమ కాలు పక్షవాతం నుండి కాపాడగలదు, కానీ అప్పటికే పాదానికి ఏర్పడిన నాడీ సంబంధిత నష్టం మాత్రం అలాగే ఉంటుంది. ఆ అమ్మాయి విలవిల్లాడి పోయింది. ఆమెకు మార్గ నిర్దేశం చేయడానికి ఎవరూ లేరు. ఆమె స్వయంగా డాక్టర్ కాబట్టి, శస్త్రచికిత్స చేయక పోతే కలిగే పరిణామాలు ఆమెకు బాగా తెలుసు. ఆమెకు ఒక ఎంపిక ఇవ్వబడింది. శస్త్రచికిత్స కొనసాగించాలా లేదా ప్రతిదీ సంప్రదాయవాద చికిత్సకు (మందులు మాత్రమే) వదిలివేయాలా, ఆమె విషయంలో విజయానికి అవకాశాలు చాలా తక్కువ. క ృష?డిపై ఆమెకున్న నమ్మకం బలంగా ఉంది ప్రతిదీ ఒక కారణంతోనే జరిగిందని ఆమెకు తెలుసు. ఆశస్త్ర చికిత్స కొంచెం ప్రమాదకర మైంది. క ృష?డిని నమ్మి, ఆమె సంప్రదాయవాద చికిత్సను కొనసాగించాలని ప్రణాళిక వేసుకుంది. ఆమెకు చికిత్స సూచించిన సీనియర్ డాక్టర్ కూడా ఆయన భక్తుడు, ఆయన నమ్మకం ప్రశంస నీయం. మూడు నెలలు గడిచాయి, నొప్పి తగ్గింది. ఆమె నడక నెమ్మదిగా అసలు స్థితికి వచ్చింది ఆమె పాదంలో నొప్పి పూర్తిగా తగ్గిపోయింది! ఇన్ని రోజులు ఆమె, ఆమె ప్రియమైనవారు చికిత్సతో పాటు ప్రార్థనలు కూడా చేశారు. ఇప్పుడు ఆమె నడవడం మాత్రమే కాదు, న ృత్యం చేస్తుంది, పరిగెత్తు తుంది, వ్యాయామం చేస్తుంది, ఇంకేముంది? ఆ అమ్మాయి ఇప్పుడు ఒక ప్రఖ్యాత ప్రభుత్వ వైద్య కళాశాల నుండి ఎంబీబీఎస్, ఎండీ గ్రాడ్యుయేట్. ప్రజలు దీనిని వైద్య అదుతేం అని పిలుస్తారు కానీ నిజం చెప్పాలంటే వైద్యం ద్వారా పనిచేసింది క ృష?డే. అప్పటి నుండి, ఆమె ఎక్కడికి వెళ్ళినా ఈ కథనే చెబుతుంది.క ృష?డు ఎల్లప్పుడూ మనల్ని జాగ్రత్తగా



చూసుకుంటూ ఉంటాడని ఇతరులు తెలుసుకోవాలని ఆమె కోరుకుంటుంది.

# మనఇంట్లో మనఆర్థిక పరిస్థితి సమస్యలకు కారణం

**మంత్రాలయం మార్చి23 పల్లె వెలుగు (ప్రతినిధి)** మనలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక పరిస్థితిలో ఆర్థిక సమస్యలను ఎదుర్కొనే ఉంటాం. కారణం తెలియక అయోమయంలో ఉంటాం. చాలా సందరాల్లో మన ఇంట్లో చేసే కొన్ని పొరపాట్లే దీనికి ప్రధాన కారణమని మీకు తెలుసా? అవును, వాస్తు శాస్త్రం ప్రకారం, భార్య చేసే కొన్ని అలవాట్ల వల్ల ఇంట్లో ప్రతికూల శక్తి పెరగడమే కాకుండా డబ్బు నష్టం కూడా జరుగుతుందని చెబుతోంది. ఇంకాచెప్పాలంటే, భార్య ఇంట్లో చేసే కొన్ని పొరపాట్ల వల్ల భర్త జేబు ఖాళీ అవుతుంది. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. భార్య ఇంట్లో చేసే కొన్ని పొరపాట్లు ఇవి ఉప్పును ఇందులో పెట్టకండి వాస్తు శాస్త్రం ప్రకారం, ప్లాస్టిక్ డబ్బాలో ఉప్పు ఉంచడం మంచిది కాదు. దీనివల్ల ఇంట్లో ఆర్థిక సమస్యలు వస్తాయి. కాబట్టి, సానుకూల శక్తి ఇంట్లో నిలకడగా ఉండాలంటే, ఉప్పును ఎప్పుడూ గాజు సీసాలో లేదా జాడీలో ఉంచండి. దేవుడికి ఆహారం పెట్టే ముందు ఈతప్పు చేయకండి దేవుళ్లకు ఆహారం పెట్టే ముందు దాన్ని ఎప్పుడూ రుచి చూడకూడదు. దీనివల్ల వాస్తు దోషం ఏర్పడుతుందని వాస్తు శాస్త్రంలో చెప్పబడింది. దీనివల్ల ఇంట్లో డబ్బు నష్టం కూడా జరుగుతుంది. వెల్లుల్లి, ఉల్లిపాయ తొక్కలను కాల్చకండి వెల్లుల్లి, ఉల్లిపాయ తొక్కలను కాల్చితే ఇంట్లో ప్రతికూల శక్తి పెరుగుతుందని వాస్తు శాస్త్రంలో పేర్కొన్నారు. దీనివల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది, ఇంట్లో అశాంతి నెలకొంటుంది. సాయంత్రం దీపం వెలిగించకండి. వాస్తు ప్రకారం, సాయంత్రం వేళల్లో ఇంట్లో, ముఖ్యంగా పూజ



గదిలో దీపం వెలిగించడం మంచిది కాదు. దీనివల్ల ఇంట్లోకి పేదరికం వస్తుంది. కాబట్టి పూజ గదిలో దీపం వెలిగించడానికి సరైన సమయం సూర్యోదయానికి ముందు. సింక్‌లో పాత్రలు వేయకండి రాత్రి భోజనం చేసిన తర్వాత సింక్‌లో మురికి పాత్రలు వేస్తే ఇంట్లో డబ్బు నష్టం జరుగుతుంది. ముఖ్యంగా ఇంట్లో లక్ష్మీదేవి ఉండదు. దీనివల్ల మీరు మరింత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారు. పాలు, పెరుగును తెరచి ఉంచకండి వాస్తు శాస్త్రం ప్రకారం పాలు, పెరుగును రాత్రిపూట తెరిచి ఉంచితే ఇంట్లో ప్రతికూల శక్తి పెరుగుతుంది, ఆర్థిక నష్టం జరుగుతుంది. తులసి మొక్కను ఈదిక్కులో పెట్టకండి తులసిని హిందూ మతంలో శుభప్రదమైన మొక్కగా భావిస్తారు. దీన్ని ఇంట్లో ఉంచితే సంతోషం, శ్రేయస్సు, సానుకూల శక్తి పెరుగుతాయి. కానీ తులసి మొక్కను గుమ్మానికి దక్షిణ దిశలో ఎప్పుడూ పెట్టకూడదు. అలా చేస్తే ఆర్థిక నష్టంజరుగుతుంది. దీపాన్ని ఊది ఆర్పివేయకండి వాస్తు శాస్త్రం ప్రకారం ఇంట్లో దీపం వెలిగించిన తర్వాత దాన్ని ఎప్పుడూ ఊది ఆర్పివేయకూడదు. దీనివల్ల ఇంట్లో ఆర్థిక పరిస్థితి క్షీణిస్తుంది. దాన్ని ఏదో ఒక వస్తువుతో ఆర్పివేయాలి. ప్రధాన ద్వారం కాలుతో తెరవకండిప్రధాన ద్వారం గుండానే ఇంట్లోకి సానుకూల శక్తి ప్రవేశిస్తుందని వాస్తు శాస్త్రంలో చెప్పబడింది. కాబట్టి ప్రధాన ద్వారంను ఎప్పుడూ కాళ్లతో తెరవకండి. అది అశుభంగా పరిగణించబడుతుంది. దీనివల్ల లక్ష్మీదేవి మీపై కోపపడుతుంది.10. మిగిలిన పిండితో రొట్టెలు చేయకండి వాస్తు ప్రకారం రాత్రి కలిపిన పిండితో మరుసటి రోజు ఉదయం రొట్టెలు చేయడం మంచిది కాదు. దీనివల్ల డబ్బు నష్టం జరుగుతుంది. కాబట్టి ఉదయం రొట్టెలు చేయాలంటే కొత్త పిండి కలిపి చేయండి.

## జీవితంలో దుఃఖం ఏనాటికీ తొలగిపోదు

**మంత్రాలయం మార్చి23 పల్లె వెలుగు (ప్రతినిధి)** ధ్యానం అంటే రోజూ ఒక భంగిమలో కాసేపు కళ్ళు మూసుకొని, శ్వాస లాంటి ఏదో ఒక విషయం మీద ద ృష్టి నిలపడం అనే అభిప్రాయం చాలా బలంగా ఉంది. ఈ ప్రక్రియవల్ల తాత్కాలికమైన ప్రశాంతత కలుగుతుందేమో కానీ. మనసులోని సంఘర్షణలు, జీవితంలో దుఃఖం మాత్రం తొలగిపోవడం లేదు.ఈవాస్తవం మనందరికీ తెలుస్తూనే ఉంది. మరి ఏది అసలైన ధ్యానం? మనం ఏ విషయాన్నైనా మనసుతోనే గ్రహిస్తాం. అందుకే జీవితం గురించి స్పష్టత రావాలంటే... మనసు గురించి లోతుగా తెలియాలి. శరీరాన్ని అద్దంలో చూసుకోవడం మనకు అలవాటే. ఆ సమయంలో మన ఆకార వికారాలు మన అవగాహనలోకి వస్తాయి. అలాగే, మన మనసును మనమే అద్దంలో చూసు కోగలమా? దాని తీరు తెన్నులను సాక్షిలా గమనించగలమా? అవును. అటువంటి నిశితమైన, నిరంతరమైన పరిశీలనే ధ్యానం. మనసు మాయలు కనిపెట్టడమే ధ్యానంఅరువు తెచ్చుకున్న జ్ఞానందేవుడు, మత విశ్వాసాలు, జీవితం పట్ల ద ృక్పథం... ఇలా మన జీవితాన్ని నడిపే ముఖ్యమైన విషయాల పట్ల మనకున్న అభిప్రాయాల్లో ఎక్కువ శాతం మన అనుభవం లోంచి వచ్చినవి కావు. ఇది ఇతరుల నుంచి వచ్చిన సెకెండ్ హ్యాండ్ జ్ఞానం. అలా అనేకానేక ప్రభావాలు, నమ్మకాలు, అరువు తెచ్చుకున్న జ్ఞానంతో మన మనసు నిబద్ధీకరణ అయిపోయింది. అలాంటి మనసు... దుమ్ము పట్టిన కళ్ళద్దాలలాంటిది. కళ్ళద్దాల మీద మురికి పేరుకుపోతే వాటి ద్వారా చుట్టూ ఉన్న ప్రపంచాన్ని సరిగ్గా చూడలేం. అలాగే, రకరకాల నిబద్ధీకరణలతో నిండిన మనసు వాస్తవాన్ని ఉన్నది ఉన్నట్టుగా చూడలేదు. సరైన నిర?యాలు తీసుకోవడంలో మనకు సహకరించలేదు. అలాంటి మనసు ఉన్నంత వరకూ దుఃఖం, సంఘర్షణల నుంచి మనకు విముక్తి లేదు. సత్యం వైపు మనం ప్రయాణించే అవకాశమే లేదు. శరీరం మీద ఆఛా?దనలు తొలగినప్పుడు అసలు రూపం బయట పడినట్టే మనసు మీద ఏర్పడిన ప్రభావాల గురించి, నిబద్ధీకరణ పొరల గురించి స్ప ృహ కలిగినట్టైతే అవి వాటంతట అవే తొలగి పోతాయి. అలాంటి అవగాహనతో పోయిన కాలం, ఇంకా రాని భవిష్యత్తు అనేవి అత్యంత విలువైన, తాజాది అయిన ప్రస్తుత క్షణాన్ని కలుషితంచేస్తున్నాయి అన్నమాట. ఈఅవగాహనతో ప్రతిక్షణంపై నిత్యం ఎరుక కలిగి ఉండడం కూడా ధ్యానంలో భాగమే. స్వీయాన్వేషణ.సత్యాన్వేషణ.మనసు వేసే మోసపు వేషాలనుకనిపెట్టడం, దాని తాలూకు కపటాన్ని కడిగి వేయడమే ధ్యానం" అంటారు ప్రఖ్యాత తత్త్వవేత్త జిడ్డు క ృష?మూర్తి. ప్రతి విషయాన్నీ ప్రశ్నించి, లోతుగా ఆలోచించి, సత్యాసత్యాలను బేరీజు వేసి తెల్చుకొనే సమయం, ఓపిక మనలో చాలామందికి ఉండవు. అందుకే ఎవరో ఇతరులు చెప్పిన జవాబులను ఇట్టే నమ్మేసి సమాధాన పడమంటూ మనసు మభ్య పెడుతుంది.ఈమాయకు లొంగకుండా అప్రమత్తంగా ఉండడం, దేనినైనా సొంత అన్వేషణ, స్వీయ అనుభవం ద్వారా తెలుసుకోవడం, తేల్చుకోవడం ఇవన్నీ ధ్యానంలో భాగమే. నిజమైన ధ్యానం అంటే స్వీయాన్వేషణ. సత్యా న్వేషణ. తనను తాను తెలుసుకొనే ప్రయాణంలో భాగంగా మనసును నిశితంగా పరిశీలన చేయడమే నిజమైన ధ్యాన సాధన. వాహనం నడిపేవారి కళ్ళు, కళ్ళద్దాలు సరిగ్గా పని చేస్తేనే ప్రయాణం భద్రంగా సాగుతుంది. అలాగే జీవిత ప్రయాణం సవ్యంగా సాగాలంటే.. స్పష్టంగా చూడగలిగే మనసు ద్వారానే కుదురుతుంది. నమ్మకాలు, గత జ్ఞానం తాలూకు దుమ్ము వదిలించుకోవడం ద్వారా తేటపడిన మనసు. ఉన్నదాన్ని ఉన్నట్టుగా చూడగలుగు తుంది. అంతర్గత సంఘర్షణల అన్నిటినీ అంతం చేస్తుంది. అసత్యమైన వాటిని గుర్తించి, తొలగించుకొనే తీక్షణతను సంతరించు కుంటుంది. అలాంటి ధ్యానాత్మకమైన మనసే సత్యానికి ద్వారాలు తెరుస్తుంది.

# దేవునికి ఇష్టమైన పూజా పుష్పాలు.

**మంత్రాలయం మార్చి23, పల్లె వెలుగు (ప్రతినిధి)** అహింస ప్రథమ పుష్పం పుష్పం ఇంద్రియ నిగ్రహం.సర్వభూత దయా పుష్పం క్షమా పుష్పం విశేషతః ధ్యాన పుష్పం దాన పుష్పం యోగపుష్పం తద్దైవచ సత్యం అష్టవిధం పుష్పం విష?ం ప్రసీదం కరే.




**భావం** :-విష? భగవానుడికి కంటికి కనిపించే పువ్వులు సంపెంగ, రోజా, మల్లెలు, చామంతి, బంతి ఇలాంటి పువ్వులు ఎన్నైనా ఇష్టం ఉండదు.అష్టవిధపువ్వులు ఇష్టం. అవి అహింసా పుష్పం :-హింస చేయకుండా ఉండటం. 2.ఇంద్రియ నిగ్రహ పుష్పం :- మనస్సుని అదుపులో పెట్టుకోవటం కోరికలను అదుపులో పెట్టుకోవటం. 3.దయా పుష్పం :- అందరి పట్ల ప్రేమ కలిగి ఉండాలి (సకల జీవారసులు మీద ప్రేమ చూపడం **4.క్షమాపుష్పం** :- క్షమించే గుణం ఉండటం, చెడుచేసిన వారినికూడా క్షమించడం. **5.ధ్యానపుష్పం** :-ధ్యానం చెయ్యాలి అప్పుడే దేవుడికి దగ్గరవుతావు (మౌనం, తపస్సు ) **6.దాన పుష్పం** :-దానం చేసే మనసు ఉండాలి, చెయ్యాలి 7.యోగ పుష్పం :- మంచి స్థితి ఒదుస్థితి ఏది జరిగినా దేవుని సంకల్పం తో జరిగిందనే భావన ఉండాలి.

**8.సత్య పుష్పం** :- మనసులో ఒకటి, బయట ఒకటి కాకుండా నిజాయితీ గా ఉండటం. సత్ వాక్కు, సత్ క్రియ, సత్ చిత్ కలిగిండటం. నిత్యం సత్యాన్వేషణకై ప్రయత్నం

# శివలింగానికి మొత్తం 5 ముఖాలు ఉంటాయి.

**మంత్రాలయం మార్చి23. పల్లె వెలుగు (ప్రతినిధి)** అందులో నాలుగు ముఖాలు నాలుగు దిక్కులనుచూస్తుంటే, ఐదవ ముఖం ఊర్ధ్వముఖమై (పైకి ఆకాశంవైపు చూస్తూ) ఉంటుంది. 5 ముఖాలకి 5 పేర్లు నిర్ధేశించబడ్డాయి. 5ముఖాలలో నుండే స ృష్టి, స్థితి, లయ, తిరోదానము, అనుగ్రహము. యివ్వబడుతుంది. అన్ని ముఖాలు పూజనీయమైనవే. అందుకే శివాలయంలో ఏ దిక్కున కూర్చుని అయినా పూజ చేయవచ్చు అంటారు. శివాగమనంలో చెప్పినట్లుగా మనం తప్పకుండా శివాలయంలో ఏదిక్కువైపు వెళితే ఆశివలింగం పేరుని స్మరించాలి. పశ్చిమాభి ముఖమైన శివాలయం అంటే మీరు గుడిలోకి వెళ్ళగానే శివలింగం పశ్చిమం వైపు చూస్తూ ఉంటుంది. అలా శివలింగానికి ఎదురుగా ఉన్న ద్వారం పశ్చిమంవైపు ఉన్నా లేదా శివలింగం పశ్చిమం వైపు చూస్తున్నా దానిని సద్యోజాత శివలింగం అని అంటారు. అప్పుడు మనం తప్పకుండా అటువంటి శివలింగాన్ని చూసినప్పుడు, ఓం సద్యోజాత ముఖాయ నమః అని స్మరించుకోవాలి.శ్రీకాళహస్తీశ్వర క్షేత్రంలో ఉన్న శివలింగం సద్యోజాత శివలింగం. శివలింగం తూర్పు వైపుకు చూస్తూ ఉంటే, అటుంటి శివలింగాన్ని తత్పురుష ముఖం అని అంటారు. తూర్పుని చూస్తూ ఉండే శివలింగం వాయువు మీద అధిషా'నం కలిగి ఉంటాడు. తత్పురుష ముఖం అనేది మనల్ని తిరోదానాన్ని చేస్తూ ఉంటుంది. అంటే చీకటిలో ఉంచటం. అది మనల్ని మాయ చేత కప్పి బడేస్తూ చీకటిలో ఉంచుతూ ఉంటుంది. ఆ మాయ కమ్మి ఉండడం చేతనే మనం అన్ని రకాల పాపాలు చేస్తూ ఉంటాము. ఆమాయని కప్పి ఉంచే ముఖమే ఆ తత్పురుష ముఖం. తత్పురుష ముఖం పూజించ తగినదే. ఏ మాత్రం అనుమానం లేదు. మనల్ని రక్షించినా, శిక్షించినా అన్నీ ఆపరమేశ్వరుడేగా. శివలింగం దక్షిణంవైపు చూస్తూ ఉంటే అటువంటి ముఖం దక్షిణామూర్తి స్వరూపం. మనకు శివాలయంలో దక్షిణంని చూస్తూ తప్పకుండా దక్షిణామూర్తి ఉండి తీరాలి. అసలు దక్షిణామూర్తి విగ్రహం లేకుండా శివాలయాలు కట్టకూడదు. ఆ ముఖాన్నే అఘోర ముఖం అంటారు. ఈఅఘోర ముఖం అగ్నిహోత్రానికి అంతటికీ అధిషా'నం అయి ఉంటుంది. ఈ సమస్త ప్రపంచాన్ని లయం చేసే స్వరూపమే ఈ అఘోర ముఖం. ఈ అఘోర ముఖమే సమస్త ప్రపంచాన్ని లయం చేసి, మళ్ళీ మనకు జన్మను ఇస్తూ ఉంటారు. మనకు మ ృత్యువుపట్ల భయం పోగొట్టేది, మనకి జ్ఞానం ఇచ్చేది ఇదే. ఉత్తరం వైపు చూసే ముఖాన్ని వామదేవ ముఖం అని అంటారు. ఇప్పటిదాకా 4 దిక్కుల్ని చూస్తున్న, 4 దిక్కులా గురించి తెలుసు కోగలిగాం. ఇక చివరి ముఖం శివలింగంపైన (అంటే ఆకాశంవైపు చూస్తూ ఉండే ముఖం)ఉండే ముఖం. ఆ ముఖాన్ని ఈశాన ముఖం అంటారు. మనం లింగంపైన చూసి, ఓం ఈశాన ముఖాయ నమః అని స్మరించుకోవాలి. ఈశాన ముఖ దర్శనం మనం మిగిలిన నాలుగు ముఖాల్ని దర్శించిన తరువాతనే దర్శించాలి. అప్పుడే విశిష్ట ఫలితం అని చెప్పబడింది. మనకు కాశీలో ఉండే ముఖం అఘోర ముఖం. కాశీలో శివలింగం ఉత్తరం వైపు కూర్చుని, దక్షిణంవైపు చూస్తూ ఉంటుంది. ఉత్తరం వైపు చూసి వాసుదేవ ముఖం నీటి మీద అధిషా'నం అయి ఉంటుంది. ఈ వాసుదేవ ముఖమే మనకు సమస్త మంగళము ఇచ్చే ముఖం.



# అమరావతి కథలు- శంకరమంచి సత్యం

**మంత్రాలయం మార్చి23పల్లె వెలుగు (ప్రతినిధి)** ఈవ్యాఖ్య రాయటానికి నేను సరిపోను, ముందుమాట రాయటానికి రమణ గారు, అవార్డు ఇవ్వటానికి రాష్ట్ర సాహిత్య అకాడమీ వారు, ఎవరూ సరిపోరేమో...! అందరూ కథల్లో లీనమై పోయి, అమరావతిని సొంతం చేసుకుని, మమేకమైపోయి, ఆస్వాదించి, ఓలలాడి, అప్పటికీ త ృప్తి చెందక,"ఇంక కథలులేవా !" అని ఒకింత బాధతో సంపూర్తి చేసే కథలు. పుస్తకం చదువుతూ చదువుతూ, లీనమై పోయి, ఆఫీసు మర్చిపోయి, సెలవు పెట్టిమరీ ఒక్కరోజులో అన్నీ చదివేలా చేసిన కథలు! అమరావతిని నేనెప్పుడూ చూడలేదు. నాకసలు ఎటు ఏడు తరాలూ సంబంధంలేదు. కానీ, పుస్తకం నా చేతిలో వున్నంత వరకు కథలోని అమరావతి నా సొంత వూరైపోయింది. అందులోని పాత్రలు నావూరివాళ్ళై పోయారు.ఎవరో అన్నట్టు , ఈపుస్తకంలో లేనిది లేదు. గాలి తో కథవుంది, మట్టితో కథవుంది, అసలేమీ లేకుండా కూడా కథలున్నాయి. ఏమీ జరగవు, కానీ కథలు! పూవు వుంది, ఆవు వుంది, దూడ, కోతి, పంది, పంది దొర్లిన బురద నుంచి వచ్చే వాసన తో కలిసిన పూల పరిమళముంది. ప్రజలకిష్టమైన నాయుడుగారు న్నారు. ఆరు ఆరు కావిళ్ళు తిండి తిని కూడా సరిపోని అప్పంభొట్లు వున్నాడు. జీవితాంతం పచ్చడి మెతుకులే తిని కూర మోహంకూడా ఎరుగని పిసినారి శెట్లు వున్నారు. అమ్మ వుంది, అమ్మ ప్రేమ వుంది. నాన్న వున్నాడు , నాన్న ప్రేమ వుంది. రచయిత కిష్టమైన లక్ష్మి వుంది, ఎంతో అందమైన కనకాంగి వుంది, అందవికారమైన డెబ్బై ఏళ్ళ అవ్వ వుంది. చావు వుంది, బ్రతుకు వుంది. ఊరికి వూపిరిగా, కోటి దండాలు భక్తితో పెట్టించుకుని కాసే తండ్రి అమరేశ్వరుడు ఉన్నాడు. రచయిత చెబుతున్న కథలని బాపు గారు గీసిన ముఖచిత్రంలో లాగా అబ్బురంగా వినే నా తల్లి పార్వతీదేవి వుంది. రైతుకు జీవం బసవన్న వున్నాడు. క ృష?డి పేరు వుండీ, క ృష?య్యగా కాక, క ృష?మ్మగా మారి వూరిని ప్రేమించే, ప్రేమించబడే ఒక నదీమతల్లి వుంది. అమరావతిలో విలసిల్లిన బౌద్ధం వుంది, బుద్ధుడు వున్నాడు. ఊరి జనానికి క ృష?మ్మ తో ప్రత్యేక మైన అనుబంధం వుంది. ఒక చిన్నబాబు తెల్లవారు ఝామున 5 గంటలకు చలికి వణుకుతూ నీటిలోకి స్నానానికి దిగుతాడు. నీటి అడుగున లోధారలో వెచ్చగా తన తల్లి ఒడి గుర్తుకువస్తుంది. హాయిని అనుభవిస్తాడు. వెళ్ళి తల్లిని వాటేసుకుంటాడు. క ృష?మ్మ గుర్తుకు వస్తుంది, అదే హాయిని అనుభవిస్తాడు. అది గదా అనుబంధం! జనాలు నీటిపై, నీటిలో, నీటికోసం , నీటిద్వారా, నీటి వల్ల , నీటితో - దారం ఒకదానితో ఒకటి పేని బట్ట ఐనట్టు మమేకమై బ్రతుకుతారు. ఇది నదీ తీర ప్రాంత వాసులైన క ృషా? గోదావరీ వాసులకే కదా సాధ్యం! పక్కవాడి కష్టాన్ని చూసి జనం కన్నీళ్ళు పెట్టుకుంటారు, లేనివాడికి ఇంత ముద్ద పెడతారు. కుటిలురు, కల్మషజీవులు, ఉత్తములు, ధర్మాత్ములు, పిల్లలు, జాతర్లు, ఉత్సవాలు, వసంత భోజనాలు.అబ్బో. ఒకచోట రచయిత సత్యం గారే అంటారు, భోజనంలో కూరా పప్పు ఐపోయినై, చారు దగ్గరికి వచ్చేసామన్నదీ నిజం! ఇది 101 రకాల సంపూర? భోజనం, తెలుగు జాతి చేసుకున్న అద ృష్టం. చదివిన వారి మనసు ఏమవుతుందో నేను మాటల్లో చెప్పలేకపోతున్నాను. చదివి తెలుసుకోండి! నాకు మట్టుకు అమ్మ ఒడిలో పడుకుని కథ వింటున్న భావన కలుగుతోంది. క ృష?మ్మలో ఈతకొడుతున్నట్టు వుంది. ( నేనెప్పుడూ క ృషా? నదిని చూడలేదు, నాకు ఈత రాదు) నదీ తీరంలో మట్టిలో ఆడుకుంటున్నట్టుగా వుంది. అక్కడే కళ్ళు మూసుకుని, ఇంకా ఇంకా అమరావతి కథలను వినాలని వుంది.

# కేసీఆర్ ఫ్యామిలీ దొంగ నోట్ల దందా చేసింది: బండి సంజయ్ సంచలన ఆరోపణలు

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై సంచలన ఆరోపణలు చేశారు. కరా?టకలోని బీదర్ లో బీఆర్ఎస్ అగ్రనేతకు ప్రింటింగ్ ప్రెస్ ఉందని అన్నారు. ఆ ప్రింటింగ్ ప్రెస్ లో దొంగ నోట్లు ముద్రించి, ఆ నోట్లను ఉద్యమంలో, ఎన్నికల్లో పంచారని వివరించారు. దొంగ నోట్ల దందాతోనే కేసీఆర్ కుటుంబ సభ్యులు కోటీశ్వరులయ్యారని బండి సంజయ్ పేర్కొన్నారు. కానీ తెలంగాణ మాత్రం అప్పులపాలైందన్నారు.

# పేద రోగులకు పీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసా

## రూ. 12 లక్షల పీఎం రిలీఫ్ ఫండ్ నిధుల విడుదల – ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ప్రతినిధి. మార్చి 23 . పల్లె వెలుగు**):అనారోగ్యంతో ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పేద రోగులకు ప్రధానమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని, నంద్యాల జిల్లాలో నలుగురు పేద రోగులకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ. 12 లక్షల నిధులు నా ద్వారా రోగులకు విడుదల అయ్యాయని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఆదివారం ఓ ప్రకటనలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరిస్తూ నాగాలుటి బి సి కాలనీకి చెందిన షేక్ గౌషియా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుందని, అలాగే నంద్యాల పూ బాలసుబ్బయ్యతోట ప్రాంతానికి జి. దేవి, కరిమద్దేల గ్రామానికి చెందిన గిరిరెడ్డి గాయత్రి, సుంకేసుల గ్రామానికి చెందిన చింతమనేని పెద్ద సుబ్బాయ్యలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్నారని, రోగులు, వారి కుటుంబ సభ్యులు తమను సంప్రదించడంతో ఆ కుటుంబాలకు కొంత ఆర్థిక సహకారం అందించేందుకు తన ఎంపీ లెటర్ ద్వారా పీఎం రిలీఫ్ ఫండ్ కు పంపడంతో ప్రధాన మంత్రి కార్యాలయం వెంటనే స్పందించి ఒక్కొక్క భాధితులకు రూ. 3 లక్షలు చొప్పున నలుగురు రోగులకు రూ. 12 లక్షలు పీఎం రిలీఫ్ ఫండ్ నిధులు విడుదల చేసి నేరుగా రోగి బ్యాంక్ అకౌంట్ కే జమచేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. రోగులు, వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ జబ్బుతో ఆసుపత్రిలో చేరి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ మా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మను ఆశ్రయించగా మా ఆసుపత్రి బిల్లులు, ఎంపీ లెటర్ తో ప్రధాన మంత్రి కార్యాలయంకు ఎంపీ శబరమ్మనే పంపించి అవసరమైన ఆసుపత్రి బిల్లులకు పీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేయించి మా బ్యాంకు అకౌంట్ కే జమచేయడం ఎంతో దైర్యం ఇచ్చిందని పీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మకు ప్రత్యేక ధన్యవాదములు చెబుతున్నామని రోగులు, వారి కుటుంబ సభ్యులు తెలిపారు.



# భగత్ సింగ్ ఆశయాలను సాధిస్తాం

**నంద్యాల వ్యవసాయం. మార్చి 23 .పల్లె వెలుగు**):నంద్యాల పట్టణం ఆత్మకూర్ బస్టాండ్ సమీపంలో ఉన్న పి.డి.ఎస్.యు కార్యాలయంలో ఆదివారం సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల వర్ధంతి సందఠరేగా పి.డి.ఎస్.యు నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్ర పటాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందఠరేగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.యం.డి.రఫీ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన వ్యక్తి సర్దార్ భగత్ సింగ్ అని స్వాతంత్రం మా జన్మహక్కుని బ్రిటిష్ పార్లమెంట్ మీద ఒక మందు గుండు బాంబును విసిరి తన నిరసన తెలిపిన వ్యక్తి భగత్ సింగ్ అని ఉదేట్టించారు, అత్యంత చిరుప్రాయంలో 22 ఏళ్ల వయసులో భారతదేశం కోసం తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా ఉరి కంబాన్ని ముద్దాడిన విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, ఆశయాల కోసం పి.డి.ఎస్.యు నిరంతరం క ృషి చేస్తుందని ఆయన తెలిపారు. బ్రిటిష్ సామ్రాజవాదుల నుండి మాత ృభూమి విముక్తి కోసం ఎందరో వీరులు తమ ప్రాణాలను త ృణపాయంగా అర్పించారని, వారిలో అగ్ర ఘన్యులు కామ్రేడ్ భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్ లని, 1931 మార్చి 23న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వీరి ముగ్గురిని క్రూరంగా ఉరితీసారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు నాడు ప్రవేశపెట్టిన మోకాలే విద్యా విధానమే నేటికీ కొనసాగుతుందన్నారు. విద్య సామాజిక అవసరాలకు కాకుండా కార్పొరేట్ కాషాయ శక్తుల అవసరాలకు అనుకూలంగా నేడు విద్యారంగాన్ని కాషాయ పాలకుల మారుస్తున్నారుని కేంద్ర 20 శాతం రాష్ట్ర బడ్జెట్ 30 శాతం జీడిపిలో 6శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా ఆ నిధులను కేటాయించడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి నిరుద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయన్నారు. మోడీ ఇచిన హామీ లో ప్రతి సంవత్సరం రెండు కోట్లు విడుదల చేస్తానని చెప్పి మాట మార్చారని, ఉద్యోగాల హామీ కలగానే మిగిలిందన్నారు. మరోవైపు విశాఖ వుక్కు ఫ్యాక్టరీ, ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే రక్షణ రంగం విమానయానం బొగ్గు గనులు వంటి సమస్యలన్నీ ఆదానీ అంబానీ పోస్కో వంటి కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెడుతున్నారు. మెగా డీఎస్సీ పెరు చెప్పి 16,437 పోస్టు విడుదల చేస్తా%శీ% అని చెప్పి అని 9 నెలలు పూర్తయ్యాయి, ఇప్పటికి ప్రకటించలేదు. మాత ృదేశ విముక్తి కోసం అశువులు బాసిన భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ల త్యాగాల సూర్తీతో విద్యార్థి యువతరం దేశంలో రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం వుంది. రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయలను విధ్వంసం చేసే యు జి సి నూతన నిబంధనలకు వ్యతిరేకముగా పోరాటం చేయాలనీ, సామ్రాజ్యవాద ఫాసిస్టు దాడులను ఖండించాల్సిన అవసరం మోడీ ప్రభుత్వ విద్యా కాసాయికరణ బ్రాహ్మణీయ ఫాసిస్టు విధానాలను ప్రతిఘటించాలని నిరసిస్తూ మార్చి 23 నుండి 30 వరకు భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సభ నిర్వహింస్తామని పి.డి.ఎస్.యు, రాష్ట్ర కార్యవర్గ%శీ% నిర?యించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షైక్ షాహీద్, నంద్యాల పట్టణ నాయకులు సుభాన్, హరి, నాయక్, కిరణ్, వినయ్, బాలాజీ, ధను, తదితరులు పోల్గొన్నారు .




# పూడికతీత వ్యర్థాలను త్వరితగతిన తొలగించాలి





## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

**కర్నూలు పల్లె వెలుగు.** నగరంలోని మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టిన అనంతరం వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన సి.క్యాంపు, చెక్‌పోస్ట్, ఎన్ఆర్ పేటలో వివిధ కాలనీల్లో పర్యటించారు. ప్రతి రెండు వారాలకు ఒకసారి తప్పనిసరిగా ప్రతి వీధి చివరి వరకు పూడికతీత పనులను పకడ్బందీగా చేపట్టాలని, పారిశు ధ్యం లోపించకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. రహదారులు అపరిశుభ్రంగా ఉండకూడదని, తనిఖీదారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మురుగు కాలువలపై ఆక్రమణలను పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకొని తొలగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారుడు మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాము

**పి డి ఎస్ యు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమణ కుమార్ పిలుపునిచ్చారు**

**భగత్ సింగ్ జయంతి వర్ధంతిని కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి**

**కర్నూల్ నగరంలో సిల్వర్ జూబ్లీ గ్రౌండ్ నందు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందఠరేగా పూలమాలవేసి నివాళు లర్పించిన పి డి ఎస్ యు నాయకులు**




**కర్నూలు పల్లె వెలుగు**....కర్నూలు స్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువకిశోరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని ఆదివారం నాడు స్థానిక సిల్వర్ జూబ్లీ గ్రౌండ్ నందు పిడి ఎస్ యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందఠరేగా పి డి ఎస్ యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణ కుమార్ మాట్లాడుతూ.. భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల యొక్క పోరాట సూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు, అతి చిన్న వయసులో వారు దేశ సంపూర? స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు, నాడు స్వేఛ్ేస్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు,మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు, యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పన్నుతోందని అన్నారు, దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ యొక్క పోరాట సూర్తితో విద్యార్థులను, యువకులను చైతన్య పరిచి నిరంకుశ వైఖరితో నడుస్తున్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి వర్ధంతిలను అధికారికంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నగర అధ్యక్షులు దామోదర్, ఇమామ్, ప్రశాంత్, హరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు ‘ప్రజా ఫిర్యాదుల’ స్వీకరణ

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూలు పల్లె వెలుగు** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ యస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పరిధిలో ఉన్న ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, తమ ద ృష్టికి తీసుకొచ్చి పరిష్కారం పొందగలరని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. నగర పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ గ్రూపు గ్రేటర్ టుడే తెలుగు దినపత్రిక ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**“వ్యక్తులను చంపటం, అరెస్టు చేసి హింసించడం సులభమైనప్పటికీ సిద్ధాంతాలు సమాధి చేయలేరు”అన్న నినాదం రూపకర్త భగత్ సింగ్**



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 23** ప్రొద్దుటూరు(గ్రేటర్ టుడే): భగత్ సింగ్ వర్ధంతి సందఠరేగా పొద్దుటూరు పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలోని రక్త నిధి కేంద్రం నందు భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ గ్రూప్ మరియు గ్రేటర్ టుడే తెలుగు దినపత్రిక ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వ్యక్తులను చంపటం,అరెస్టు చేసి హింసించడం సులభమైనప్పటికీ సిద్ధాంతాలను సమాధి చేయలేరు. తన మరణం వల్ల యువత ప్రేరేపితులై తెల్ల దొరలపై తిరగబడతారని భావించిన అతను భారత స్వాతంత్రోద్యమ కొనసాగింపుకు సహాయపడేలా వేలాది మంది యువకుల్లో సూర్తి నింపి, భారత దేశంలో ఉన్న బ్రిటిష్ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా ఆందోళనలు వెలువెత్తేలా చేశారు. అలాంటి వారిని స్మరించుకుంటూ ఈ రక్త నిధి శిబిరాన్ని నిర్వహించడం దానికి యువకులు,ప్రజల నుండి విశేషా ఆదరణ రావడం సంతోషంగా ఉందని, అలాగే ఆపదలో రక్తం అవసరం ఉన్నవాళ్లను ఏ సమయంలో నైనా చరవాణిలో తెలిపిన అందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని ఈ కార్యక్రమ నిర్వహకులు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు పండ్ల రసాలు ఇచ్చి ప్రయాణ సౌకర్యం కొరకు తగిన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలతో పాటు రక్త నిధి సిబ్బంది సహాయ సహకారాలు అందించి తమకు ఎంతో చేయుతనందించారని వారు తెలిపారు.

## సొంత ఖర్చులతో ఆటో కొనుగోలు చేసి ఇచ్చిన మంత్రి సవిత

**ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం.**

**రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివ సవిత .**



**అనంతపురం చీఫ్ బ్యూరో మార్చి 23పల్లె వెలుగు**శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణము కు చెందిన ఎన్.బి.కె ఫ్యాన్స్, తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడ్డే రాముకు స్వయం ఉపాధి కోసం సొంత నిధులతో నూతన ఆటోను కొనిచ్చిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఈ సందఠరేగా ఆటోను స్వయంగా నడిపి కార్యకర్త రాముకు అందజేసిన మంత్రి సవిత గారు. ఈ కార్యక్రమంలో పలువురుకూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారు బైక్ ను ఢీకొనడంతో అక్కడికక్కడే వ్యక్తి మ ృతి



**దువ్వూరు పల్లె వెలుగు మార్చి 23** కడప జిల్లా దువ్వూరు మండలంలోని జిల్లెల్ల సమీపంలో కారు బైకును ఢీ కొనడంతో అక్కడిక్కడే ఒక వ్యక్తి మ ృతి... మ ృతి చెందిన వ్యక్తి జిలేళ్ళ %వా.జ% కాలనీకి చెందిన దానమయ్యగా గుర్తింపు... సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు....

# నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐక్య ఉద్యమాలకు సిద్ధం కండి.





**నంద్యాల ప్రతినిధి. మార్చి 23 .పల్లె వెలుగు :**దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని మార్చి 23 నుండి బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ప్రచార ఆందోళన పట్టణములో వి.సి .కాలనీ నందు కరిష్మా అధ్యక్షతన జరిగింది.అనంతరం భగత్ సింగ్ 95 వ .వర్ధంతి సందరరేగా ఆయన చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సిపిఐ సీనియర్ నాయకులు యస్ ఏ సలాం ఖాన్. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న. ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు .సిపిఐ జిల్లా సమితి సభ్యులు భార్గవ్. హరినాథ్. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి. పట్టణ క న్వీనర్ సుశీలమ్మ. పాల్గొన్నారు .ఈ సందరరేగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక. కర్షక. రైతు. ప్రజా. వ్యతిరేక విధానాలు. ప్రజల మధ్య మత సిచ్చు పెడుతూ ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తూ యువత ఉపాధి లేకుండా నిరుద్యోగులుగా మారుస్తూ ప్రభుత్వ భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ అంబానీ ఆదా నీలకు ఊడిగం చేస్తున్నదని రోజు రోజుకు పెరుగుతున్న ధరలను అదుపులోకి చేయకుండా మత ఉన్మా దులను పెంచి పోషిస్తు న్నాడని ఆరోపించారు.దేశంలో మహిళలను చిన్నపిల్లలను అత్యాచారాలను చేస్తున్న తమ పార్టీ నాయకులను కాపాడుతూ తనను వ్యతిరేకించే వారిపై వీడి దాడులకు పాల్పడుతూ తమ పార్టీలో చేరి వారిని పునితులను చేస్తున్న నరేంద్ర మోడీ విధానాలను ఐక్యంగా అన్ని వర్గాల మేధావులు ప్రజలు కలిసి ఐక్య ఉద్యమాల ద్వారా మోడీ హటావో దేశ్ కు బచావో అని నినాదంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వందలాదిగా మహిళలు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదానికి మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాటాల్లోకి రావాలి

## -భగత్ సింగ్ ఆశయ సాధనకై కృషి చేయండి సిపిఎం నేతల పిలుపు

**నంద్యాల ప్రతినిధి. మార్చి 23 . పల్లె వెలుగు ):**దేశంలోని ప్రజల విముక్తి సాధనకై బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసి ఉరిశిక్షను సంతోషంగా ఆస్వాదించి ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్ ఆశయ సాధనకు సామ్రాజ్యవాదానికి మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాటాల్లోకి రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు లు అన్నారు. సిపిఎం పట్టణ కార్యాలయంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందరరేగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నంద్యాల పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, నంద్యాల మండల కార్యదర్శి వెన్న బాల వెంకటేశం, పట్టణ కమిటీ సభ్యులు డి మౌలాలి, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సందీప్ పాల్గొనడం జరిగింది.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ జిల్లా కార్యదర్శి బ్రిటిష్ కాలంలో ప్రజల బానిస విముక్తికై పోరాటం చేసి ఇది మూడు సంవత్సరాలకే ఉరితాడును ముద్దాడి ప్రాణాలు పెంచిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ ని ప్రజలు కుల మత ప్రాంతాలకు అతీతంగా ఐక్యమై బ్రిటిష్ వారిని దేశం నుంచి వెళ్లగొట్టాలని ప్రజల్లో చైతన్యవంతం తీసుకువచ్చేందుకు



పార్లమెంటులో ఒక బాంబు వేసి పారిపోకుండా అక్కడే నిలబడి ప్రజలకు తన వాణి ని వినిపించడం కోసం చేసిన ధీరత్వాన్ని యువత గుర్తు పెట్టుకోవాలని, బ్రిటిష్ వాడు ప్రజల ను పెడుతున్న ఇబ్బందులను చలించి తన పెరట్లో బుల్లెట్ ను నాటుతుండగా తన తండ్రి వచ్చి ఏం చేస్తున్నావు అని అడగగా బుల్లెట్ ను నాటుతున్నాను ఇది పెరిగి ఎక్కువ బుల్లెట్లు కాస్తాయని ఆ బుల్లెట్లతో బ్రిటిష్ వాడి గుండెల్లో దించాలని అందుకోసమే నాటుతున్నానని చెప్పిన ధైర్యాన్ని మానవత్వాన్ని అర్థం చేసుకొని మతోన్మాదాన్ని మన దేశం నుండి తరిమి కొట్టి ప్రజల బానిస విముక్తికి పోరాటం చేయాలని ఎన్నో పుస్తకాలను జైల్లో ఉన్నప్పుడే రచించి నా గొప్ప రచయిత భగత్ సింగ్ ని అటువంటి ఆశయ సాధనకు యువత నేడు నడుం బిగించాలని ఎందుకంటే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సామ్రాజ్యవాదానికి అనుకూలంగా పనిచేస్తూ దేశంలోని మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని ఈ దేశంలో ఉన్న బ్రిటిష్ పాలన కంటే బిజెపి పాలన దుర్మార్గంగా ఉందని ఈ పాలనలో కార్మికులు రైతులు ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని దోపిడీ లేని సమాజం కావాలని మతోన్మాదాన్ని అణిచివేయాలని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చిన భగత్ సింగ్ ఆశయ సాధనకు యువత పోరాటాల్లోకి రావాలని దేశ భవిష్యత్తును మార్చివేయాలని అటువంటి శక్తి యువతకు మాత్రమే ఉందని అన్నారు.

# 27 న విజయవాడలో రాష్టస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్



## -రాష్ట్రంలో జిల్లాల కేంద్రాల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు

## -ఇఫ్తార్ ఏర్పాట్ల కోసం రూ. 1.50 కోట్లు విడుదల

**అమరావతి . మార్చి 23 .పల్లె వెలుగు:**పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర?యించింది. ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మైనారిటీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే హర్షవర్ధన్ ఉత్తరులు జారీ చేశారు.ముస్లిం మైనార్టీల కు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన రంజాన్ మాసంలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించేందుకు నిర?యించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు రానున్న 4, 5 రోజులలో జిల్లా స్థాయి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారికి అనువైన రోజున నిర్వహిస్తారు. ఇఫ్తార్ ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా పకడ్బందీగా నిర్వహించాలని మైనార్టీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే. హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారు.

**రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు రూ.75 లక్షలు**

.విజయవాడ ఎంజీ రోడ్డు ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లోసెంటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేయబోయే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కార్యక్రమానికి రూ. 75 లక్షలు మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం విడుదల చేసిన మొత్తంలో మిగతా రూ. 75 లక్షలు మొత్తాన్ని జిల్లాల వారీగా కేటాయించి ఆయా జిల్లాల కలెక్టర్ల నేత ృత్వంలో జిల్లాస్థాయిలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. శ్రీకాకుళంకు రూ. 1.50 లక్షలు, విజయనగరం కు రూ. 1.50 లక్షలు, మన్యం కు రూ. 1 లక్ష, అల్లూరి సీతారామరాజు జిల్లాకు రూ. 1 లక్ష, విశాఖపట్నంకు రూ.3 లక్షలు, అనకాపల్లి కి రూ.2 లక్షలు, కాకినాడకు రూ.3 లక్షలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమకు రూ.3 లక్షలు, తూర్పుగోదావరి కి రూ.3 లక్షలు, పశ్చిమగోదావరి కి రూ.3 లక్షలు, ఏలూరుకురూ.3 లక్షలు, క ృషా? కు రూ.3 లక్షలు, గుంటూరుకు రూ.4 లక్షలు, బాపట్ల కు రూ.3 లక్షలు, పల్నాడుకు రూ.3 లక్షలు,ప్రకాశం కురూ.3 లక్షలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుకు రూ.5లక్షలు, కర్నూల్ కు రూ.4 లక్షలు, నంద్యాల కు రూ.5 లక్షలు, అనంతపురంకు రూ.3. 50 లక్షలు, శ్రీ సత్య సాయిజిల్లాకు రూ.3 లక్షలు, వైఎస్ఆర్ కడపకురూ.3.50 లక్షలు, అన్నమయ్య జిల్లాకు రూ.4లక్షలు, చిత్తూరు కు రూ.3 లక్షలు, శ్రీ బాలాజీ జిల్లా కు రూ.3 లక్షలు ప్రకారం జిల్లా స్థాయి ఇఫ్తార్ నిర్వహణకు నిధులు కేటాయిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లకు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అప్పజెప్పడం జరిగింది.

# భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాం





## భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలి

**బద్వేల్ మార్చి 23పల్లె వెలుగు:** బద్వేల్ పట్టణంలోని భగత్ సింగ్ 94వ వర్ధంతి సందరరేగా విగ్రహానికి సిపిఐ ఏ ఐ వై ఎఫ్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.స్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువకిశోరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల భగత్ సింగ్ విగ్రహానికిపూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందరరేగా జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ ...భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల యొక్క పోరాట సూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు, అతి చిన్న వయసులో వారు దేశ సంపూర? స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు, నాడు స్వేఛ్ఛాస్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు,మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పన్నుతోందని అన్నారు, దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ యొక్క పోరాట సూర్తితో విద్యార్థులను, యువకులను చైతన్య పరిచి నిరంకుశ వైఖరితో నడుస్తున్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి వర్ధంతిలను అధికారికంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. ప్రభాకర్ ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి నవీన్. జిల్లా సమితి సభ్యులు పడిగ వెంకటరమణ. పొంగూరు.నాగరాజ్ డిహెచ్ పి ఎస్ పట్టణ కార్యదర్శి మునిరత్నం.తదితరుల పాల్గొన్నారు.

# శ్రీ పాద శ్రీ వల్లభ అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 23** ప్రతి సంవత్సరం కూడా శ్రీపాద శ్రీ వల్లభ అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో వేసవికాలం సందరరేగా దాతల సహకరంతో యచకులకు మరియు నిరాశ్రయులకు చెప్పులు,వాటర్ బాటల్స్ పంపిణీ.. దాతలు : శ్రీమతి తెలుగు లీలావతి పుట్టినరోజు సందరరేగా వారి భర్త తెలుగు వెంకటేశ్వర్లు గారు కీర్తిశేషులు యర్రగుడి వెంకట సుబ్బారెడ్డి జ్ఞా వారి మనవడు వశిష‘కుమార్ రెడ్డి. దాతలందరికి మా హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటునాము .. దాతలు ముందుకు వచ్చి టోపీలు కానీ, గొడుగులు కానీ,చెప్పులు కానీ ,వాటర్ బాటల్స్ కానీ అందించవలసినదిగా కోరుకుంటున్నాము.. సదా నిరాశ్రయుల సేవలో

**మీ... శ్రీపాద శ్రీ వల్లభ అక్షయ సేవా సమితి. లింగాపురం గ్రామం, ప్రొద్దుటూరు. సెల్:86 881 881 91 90 30 65 66 67. కొండల భరద్వాజ్ రెడ్డి. (వ్యవస్థాపకులు).**



# మాజీ మంత్రి విడదల రజిని ట్వీట్



**నంద్యాల రూరల్, మార్చి 23 పల్లె వెలుగు :.** మనోధైర్యాన్ని దెబ్బతీయాలనే కుట్రలు.. వ్యక్తిత్వాన్ని హరిం చాలనే కుయుక్తులు-విడదల రజిని.. అక్రమ కేసులే మీ లక్ష్య మైతే వంద కేసులు ఎదు ర్కొంటా.. విష ప్రచారాలే లక్ష్య మైతే వేయి ప్రచారాలు ఎదు ర్కొంటా.. నా నిజాయితీ, సత్యం, ధర్మమే నా ధైర్యం- విడదల రజిని నిజం బయట పడ్డాక మీ ముఖాలు ఎలా ఉంటాయో చూడటానికి నేను ఎదురుచూస్తూ ఉంటా-విడదల రజిని



నారాయణ్ మేఘాజీ లోఖండే ఆదివారం సెలవు ఇవ్వాలని కోరితే బ్రిటిష్ వారు ఒప్పుకోలేదు. అప్పుడు నారాయణ్ లోఖాజీ 1881 నుండి 1889 వరకు పోరాటం చేస్తే 1889లో బ్రిటిష్ ఆదివారాన్ని సెలవు దినంగా ప్రకటించింది.

# నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## -ఉ.9:30 గం.ల నుండి మ.12:30 గం. వరకే పిజిఆర్ఎస్

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. మార్చి 23 . పల్లె వెలుగు ):**ఈ నెల 24వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ సూచనల మేరకు వేసవి కాలాన్ని ద ృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉ.9:30 గం.లకు ప్రారంభించి మ.12:30 గం.లకు పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 24వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శ్రీమన్యసుధా మంగళ మహోత్సవం 2025 మార్చి 23వ తేదీన గొప్పగా ప్రారంభించారు.

హెచ్.హెచ్. శ్రీ స్వామిజీ, గౌరవనీయమైన పీఠాధిపతులతో పాటు, శ్రీవేదాశ్య పూజ, శ్రీమన్యాయ సుధామంగళ శోభాయాత్ర, మరియు దీపప్రజ్వళనం ప్రదర్శించడం ద్వారా మహోత్సవంను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డయాస్ మీద శ్రీమన్యాయసుధ విద్యార్థుల అనువాద కులున్నారు, తరువాత తెలివైన వఖార్తా ఘోష్టి ఉన్నారు. శ్రీసుజయీంద్ర నిధితీర్థ స్వామిజీ, శ్రీ శ్రీపాదరాజ మఠం స్వామీజీ, షిరూర్ మఠంలో ఉనికి. తరువాత, స్వామిజీ ఒక ప్రత్యేక సభ కార్యక్రమంలో పీఠాధిపతులను సత్కరించారు. సాక్ష్య మివ్వడానికి పెద్ద సంఖ్యలో భక్తులు గుమిగూడారు

# వెలుగోడు ఎస్సై విష్ణు నారాయణపై బదిలీ వేటు..



**పల్లె వెలుగు వెలుగోడు:** ఎస్ఐ విష? నారాయణను తిరుపతికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కర్నూల్ రేంజ్ డీఐజీ గత రెండు నెలల క్రితం స్టేషన్ కు వచ్చిన గిరిజన సంఘ నాయకులను దురాషేలాడటం,వారి మనోభావాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడంపై జిల్లా ఎస్పీ మరియు డిఐజిలకు ఫిర్యాదు అందడంతో బదిలీ వేటు అంతే కాకుండా గిరిజన యువకులపై అక్రమ కేసులు బనాయించి,కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన వెలుగోడు ఎస్సై విష? నారాయణ కొన్ని నెలల కిందటే ఆయనపై విచారణకు ఆదేశాలు ఇచ్చిన ఉన్నతాధికారులు ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్న వెలుగోడు ఎస్ఐ విష? నారాయణను పనిష్మెంట్ కింద తిరుపతికి బదిలీ వేటు వేసినట్లు తెలుస్తోంది ఆనందోత్సవంలో వెలుగోడు మండల ప్రజలు మరియు గిరిజన సంఘాల నాయకులు.

# చిన్నపిల్లల్లో అత్యవసర పరిస్థితులు - అత్యాధునిక సాంకేతికత వైద్యం





**ఎక్మో, సీ.ఆర్.ఆర్.టి లాంటి చికిత్సలు**

**ఊపిరితిత్తులు, గుండె సంబంధిత కీలక వైద్యం, కిడ్నీ మార్పిడి పరిస్థితులు**

**కర్నూలు కిమ్స్ కడల్స్ లో వైద్యులకు వర్క్ షాప్**

**రాయలసీమ వ్యాప్తంగా వచ్చిన 140 మంది వైద్యులు**

కర్నూలు పల్లె వెలుగు......చిన్న పిల్లల్లో ఒక్కోసారి అత్యవసర పరిస్థితులు ఏర్పడతాయని, వాటిని సమర్థంగా ఎదుర్కోవాలంటే అత్యాధునిక చికిత్సలు చేయాల్సి ఉంటుందని సీనియర్ వైద్య నిపుణులు తెలిపారు. పిల్లల్లో ఎక్మో, సీఆర్ఆర్టీ (కంటిన్యువ్ రీనల్ రీప్లేస్‌మెంట్ థెరపీ) లాంటి చికిత్సలు చేయాల్సి వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన విధి విధానాలపై రాయలసీమ వ్యాప్తంగా ఉన్న పలువురు చిన్నపిల్లల వైద్య నిపుణుల కోసం కర్నూలు కిమ్స్ ఆస్పత్రి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రీషియన్స్ (ఐఏపీ) ఆధ్వర్యంలో ఆదివారం ఒక కంటిన్యువస్ మెడికల్ ఎడ్యుకేషన్ (సీఎంఈ) వర్క్‌షాప్ నిర్వహించారు. ఎక్స్‌ట్రా కార్పోరియల్ థెరపీస్ అంటే.. ఎక్మో, సీఆర్ఆర్టీ, ఇంకా పలు రకాల చికిత్సా విధానాలపై అక్కడకు వచ్చిన చిన్నపిల్లల వైద్యులందరికీ సమగ్రంగా వివరించారు. దాంతోపాటు అత్యాధునిక పరికరాలు కూడా అక్కడకు తీసుకొచ్చి, వాటిపై ఎలా పనిచేయాలో తెలిపారు. ప్రత్యక్షంగా ఆయా పరికరాలను ఉపయోగించడం ద్వారా చిన్నపిల్లలు, శిశువులకు ప్రాణాపాయ పరిస్థితిలో అందించాల్సిన అత్యవసర వైద్య విధానాలపై సమగ్రంగా విశ్లేషించారు. ఎక్మో అందించడంతోపాటు అందులో వస్తున్న అత్యాధునిక టెక్నాలజీలు, టెక్నిక్‌ల గురించి చెప్పారు. చిన్నపిల్లల్లో సీఆర్ఆర్టీ చేయాల్సి వచ్చినప్పుడు కొత్త ప్రోటోకాల్స్ ఏవేం వచ్చాయో, పరికరాలు ఏం ఉన్నాయో కూడా తెలిపారు. అలాగే ఇటీవలి కాలంలో చేసిన కొన్ని కేసుల గురించి, ఆ విషయంలో ఎదుర్కొన్న సవాళ్లు, విజయవంతంగా అయిన సందరాలే గురించి కూడా సమగ్రంగా చర్చించారు. ముందుగా శనివారం ఒక రోజంతా ఆన్‌లైన్ లెక్చర్లు నిర్వహించిన తర్వాత ఆదివారం ప్రత్యక్షంగా వర్క్‌షాప్ ఏర్పాటుచేశారు. రాయలసీమ ప్రాంతంలో ఇలా చిన్నపిల్లల సమస్యల విషయంలో నిర్వహించిన మొట్టమొదటి సీఎంఈ ఇదే కావడం గమనార్హమని ఐఏపీ అధ్యక్షుడు డాక్టర్ విజయ్ ఆనంద్ బాబు, కార్యదర్శి డాక్టర్ వి. వీర రత్నాకర్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ జె.ఎల్. ప్రకాష్ ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఏపీఎంసీ కానారేన్స్ పరిశీలకుడు డాక్టర్ జి.సుధాకర్, కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ పరాగ్ డెకాటే, డాక్టర్ చేతన్ ఆర్. ముందాడ, డాక్టర్ బాబు ఎస్. మదార్కర్, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ రవికిరణ్, డాక్టర్ సాహితి, డాక్టర్ అవినాష్ రెడ్డి, డాక్టర్ కల్యాణ్, డాక్టర్ సుమన్ తదితరులు పాల్గొని, వైద్యులందరికీ అవగాహన కల్పించేలా మాట్లాడారు. ఆస్పత్రి సీఓఓ డాక్టర సునీల్ సేపూరి మాట్లాడుతూ.. కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్యం అందించడంతో పాటు రాయలసీమ వైద్యులందరికీ అవగాహన కార్యక్రమాల నిర్వహణ ద్వారా సమాజానికి ఆధునిక వైద్యం అందిస్తున్నామని తెలిపారు.

# దివ్యాంగుల ముఖాల్లో చిరునవ్వులు చూశాం







## పండుగలా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణీ

## ఆత్మకూరులో దివ్యాంగులకి ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన ఎంపీ, మంత్రి, ఎమ్మెల్సీ

ఆత్మకూరు మార్చి 23పల్లె వెలుగు: రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సారథ్యంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ కార్యక్రమం ఆత్మకూరు లో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రూ. 60 లక్షలు విలువచేసే 150 ఎలక్ట్రిక్ మోటార్ ట్రై సైకిళ్లు మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పంపిణీ చేయడం జరిగింది. వికలాంగుల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిని మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ ఆప్యాయంగా పలకరించారు. ఒక్కొక్కరికి రూ. 40వేలు విలువచేసే ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను ఉచితంగా అందజేయడం పట్ల తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ నేతలకు దివ్యాంగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మర్రిపాడు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ నాయుడు, పుట్టం బ్రహ్మానందం రెడ్డి,యర్రమళ్ళ చిన్నారెడ్డి,కొనంకి శ్రీనివాసులు నాయుడు,కిష్టపాటి మధుసూదన్ రెడ్డి,యలగాల వెంకటేశ్వర్లు, పాళెం పోలయ్య,అన్నవరపు నారాయణ రెడ్డి,ఒంగోలు శ్రీనివాసులు రెడ్డి,గుడాల శ్రీనివాసులు,తంగేడుపల్లి శ్రీనివాసులు,గుమ్మా రవీంద్రారెడ్డి,శాఖాపురం సురేష్,దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# రక్తపు రహదారులు

## ఎదురెదురుగా వాహనాలు డీ ట్రాలీ ఆటో డ్రైవర్ కు గాయాలు రోడ్డు నిర్మాణ సంస్థ నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు అంటున్న ప్రజలు-:



పాములపాడు మార్చి 23 పల్లె వెలుగు: పాములపాడు మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామం వద్ద రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదం జరిగిన సంఘటనలో స్థానికులు తెలిపిన వివరాల మేరకు శ్రీశైలం నుండి రాయచూరు వెళుతున్న కేఏ 28 ఎం 9688 నంబర్ గల తుఫాన్ వాహనం, పాములపాడు నుండి ఆత్మకూరు వెళు తున్న ఏపీ 29 యు 68 31 నెంబర్ గల వాహనాలు ఎదురు ఎదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో వాహనాల్లో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ట్రాలీ ఆటో లో ఉన్న డ్రైవర్ కాశీం వలి కాలుకు గాయాలు అయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ సమాచారం అందించగా సంఘటనకి స్థలానికి చేరుకున్న అంబులెన్స్ లో గాయపడిన వారిని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ రోడ్డు నిర్మాణ సంస్థ నేషనల్ హైవే అధికారులు ఎటువంటి జాగ్రత్తలు పాటించకపోవడం వల్లే నిరంతరం ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్న సంఘటనను చూసి ప్రజలో తీవ్ర ఆందోళన నెలకొంది, వచ్చి పోయే వాహనాలను ఒకే ఒకే రహదారి గుండా ప్రయాణం చేస్తున్నప్పటికీ ఇక్కడ రోడ్డు నిర్మాణ సమస్య ఎటువంటి సూచికలు గాని వాహనాలను మళ్లించడం గాని చేయడం లేదని వాహనాలు అధిక స్పీడ్ తో వస్తున్నాయని , గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం అస్త వ్యస్తంగా నిర్మాణం చేసి అక్కడక్కడ గుంతలు ఉన్నప్పటికీ సరైన జాగ్రత్తలు పాటించకుండా పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు తెలిపారు. ప్రమాదాలు జరుగుతున్న రోడ్డు నిర్మాణ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల సమీపంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన తర్వాతనే వాహనాల రాకపోకలను అనుమతించాలని లేనిపక్షంలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించి వాహనాలకు తగు జాగ్రత్తలు తెలియజేయాలని కోరారు. రోడ్డు నిర్మాణ సంస్థల పనిచేసే డ్రైవర్లు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల గతంలో కొన్ని రోడ్డు ప్రమాదాలు కూడా జరిగాయి. అయినప్పటికీ నేషనల్ హైవే నిర్మాణాలు చేపట్టి కంపెనీలు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కొంతమంది టిప్పర్ డ్రైవర్లు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ చూసుకోకుండా కొన్ని ప్రమాదాలు చేశారు. ఇప్పటికే చాలామందికి గాయాలు తగిలి ఆసుపత్రిలో పాలై చికిత్స పొందుతున్నారని నిర్మాణ సంస్థ ఎవరికి ఎటువంటి పరిహారం చెల్లించకుండా రాజకీయ నాయకుల అండదండలతో ముందుకు సాగుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు రాజకీయ నాయకులు తోటి నిర్మాణ సంస్థ స్పందించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి తగు పరిహారం చెల్లించి వారిని వారిని వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రజల విమర్శనలు వెలువడుతున్నాయి.



## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి




పాములపాడు మార్చి 23 పల్లె వెలుగు-: మండల కేంద్రమైన పాములపాడు లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో 94వ భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కార్యదర్శి డి స్వామన్న వెంకటేశ్వరరావు నిర్వహించారు ఈ సందరరేగా సోమన్న మాట్లాడుతూ ఇంక్విలాల్ జిందాబాద్ అని నినదిస్తూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించి భగత్ సింగ్ ఆనాడు చేసిన తిరుగుబాటు యావద్దేశాన్ని వారు వైపు తలతిప్పి సుసేలా చేసిందన్నారు భారతదేశ విముక్తి కోసం ఆ యువకుడు ఉరికోయ్య కు ముద్దాడా డు అన్నారు విశ్వ మానవ సౌభ్రాతత్వం కోసం మనుషులంతా ఒకటే అనే భావన కోసం నిలబడిన వాడు భగత్సింగ్ అని పేర్కొన్నారు అంతరాలు లేని సమాజం సోషల్ జమే అని నమ్మి దాని ఆచరణకు శ్రీకారం చుట్టిన మేధావి అని మొదటి తరం మార్క్సు అని పేర్కొన్నారు నా జీవితం కన్నా దేశమే గొప్పదని ప్రతి ఒక్కడు తన జన్మభూమి రుణం తీర్చుకోవాలని భగత్ సింగ్ పేర్కొన్నాడన్నారు విప్లవ పోరాటంలో కూడిన ఈ కొద్దిపాటి జీవితం నాకు చాలని అన్నాడని ఆయన పేర్కొన్నారు అతని జీవితాన్ని యువకులు సూర్తిగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కె అంకన్న ముర్తుజావలి షర్ఫుద్ధిన్ మల్లికార్జున తదితరులు పాల్గొనడం జరిగింది

## భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్దేవ్ ల 94 వ వర్ధంతి



పల్లె వెలుగు మార్చి 23 డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన భగత్ సింగ్, రాజ్ గురు ,సుఖ్దేవ్ ల వర్ధంతి సందరరేగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందరరేగా జిల్లా గౌరవాధ్యక్షులు సుబ్బారాయుడు, జిల్లా పూర్వ గౌరవాధ్యక్షులు బాబు,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి మాట్లాడుతూ 23 ఏళ్ళ వయసులోనే స్వాతంత్ర్య సమర యోధుడుగా పోరాడి, ఉరికొయ్యను ముద్దాడిన వ్యక్తి భగత్ సింగ్ అని కొనియాడారు. జలియన్ వాలా బాగ్ ఉదంతం తర్వాత భగత్ సింగ్ ఉద్రేకంతో, ఆవేశం తో ఎలాగైనా తెల్ల దొరల పాలన నుండి విముక్తి కావాలని ఆశించి, అనేక కష్టనష్టాలను చవిచూసిన మహనీయుడు భగత్ సింగ్ అని, అలాంటి వారి అడుగు జాడల్లో నిలవాలన్నారు. ఈకార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుభాన్, రవిశేఖర్, సంజీవ రాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఐ ఎస్ యు ఆధ్వర్యంలో విప్లవ వీర కిశోరం కామ్రేడ్ భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు



ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 23 సామ్రాజవాదానికి భారత విద్యార్థి నిరుద్యోగులపై ట్రంప్ దూరంహంకారానికి వ్యతిరేకంగా యుజిసి ముసాయిదా డ్రాఫ్ట్ సవరణను వ్యతిరేకిస్తూ కామ్రేడ్ భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు ఏ ఐ ఎస్ యుఆధ్వర్యంలో ప్రొద్దుటూర్ కేంద్రంలో ఆదివారం నాడు విద్యార్థుల వసతి గ ృహంలో లో కామ్రేడ్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజ్ లు మాట్లాడుతూ..బ్రిటిష్ సామ్రాజవాదుల నుండి మాత ృభూమి విముక్తి కోసం ఎందరో వీరులు తమ ప్రాణాలను త ృణపాయంగా అర్పించారు. వారిలో అగ్ర గన్యులు కామ్రేడ్ భగత్ సింగ్,రాజుగురు,సుఖదేవ్ లని, 1931 మార్చి 23న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వీరి ముగ్గురిని క్రూరంగా ఉరితీసారన్నారు.బ్రిటిష్ సామ్రాజ్యవాదులు నాడు ప్రవేశపెట్టిన మోకాలే విద్యా విధానమే నేటికీ కొనసాగుతుందన్నారు.పాలక ప్రభుత్వాలు విద్యార్థి నిరుద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ కలగానే మిగిలిందన్నారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే రక్షణ రంగం విమానయానం బొగ్గ గనులు వంటి సమస్యలన్నీ ఆదానీ అంబానీ పోస్కో వంటి కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెడుతున్నారు.మాత ృదేశ విముక్తి కోసం అశువులు బాసిన భగత్ సింగ్,రాజ్ గురు సుఖదేవ్ ల త్యాగాల సూర్తీతో విద్యార్థి యువతరం దేశంలో రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా ఉన్నత విద్య పరిరక్షణ కొరకు యు జి సి ముసాయిదా డ్రాఫ్ట్ సవరణను వ్యతిరేకంగా ట్రంప్ అహంకార పూరిత విధానాలను విద్యార్థులు యువత తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారుఅమరుల త్యాగాల స్పూర్తితో కడప ఉక్కును సాధిద్దాం. దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయస్సులోనే అమరులైన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల త్యాగాల సూర్తీతో వారి సాధిద్దామని ప్రొద్దుటూరు లో ప్రభుత్వం అధికారులు భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలి దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి ఉరికోయ్యను ముద్దాడినటువంటి మహనీయులు ప్రాణ స్నేహితులు భగత్ సింగ్ రాజ్గురు సుగుదేవులు అని కొనియాడారు.వారి ప్రాణ త్యాగాలను కేంద్ర ప్రభుత్వం గౌరవించడం లేదన్నారు.అధికారికంగా ఎక్కడా వారి జయంతులు,వర్ధంతులు నిర్వహించడం లేదన్నారు.విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం అమలు చేయకుండా తాస్కరం చేస్తుంది అన్నారు.ముఖ్యమైనది కడప ఉక్కు ను విస్మరించి ఇక్కడి ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బతీసింది అన్నారు.ఇక్కడి వలసలు,కరువులు పాలకులకు కనిపించడం లేదన్నారు.యువత ఉద్యోగాలు ఉపాధి లభించక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అన్నారు.అలాగే కడపలో యువతకు ఆదర్శమూర్తి అయిన భగత్ సింగ్ విగ్రహం ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఆయన సూర్తీతో కడప ఉక్కు కోసం పోరాడదామని యువతకు పిలుపునిచ్చారు.సమావేశంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురంలోపోలేరమ్మ తిరుణాల సందర్భంగా బండలాగుడు పోటీలు.



రుద్రవరం ప్రతినిధి మార్చి 23 పల్లె వెలుగు మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో పోలేరమ్మ తిరుణాల సందరరేగా బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఈనెల 31, ఏప్రిల్ 1 వ తేదీన కేటగిరీల ప్రకారము ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 31వ తేదీ న 6 పండ్ల లోపు ఎద్దుల కు బండలాగుడు విభాగంలో మొదటి బహుమతి రూ40,000 రెండో బహుమతి రూ 30000 మూడో బహుమతి రూ 20000 నాలుగో బహుమతి రూ 15000 ఐదో బహుమతి రూ10000 ప్రకారము గెలుపొందిన ఎద్దులకు నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఏప్రిల్ 1వ తేదీన న్యూ కేటగిరి ఎద్దులకు బండ లాగుడు పందెంలో గెలుపొందిన ఎద్దులకు మొదటి బహుమతి రూ 50,000 రెండవ బహుమతి రూ40,000 మూడో బహుమతి రూ30000 నాలుగో బహుమతి రూ20000 ఐదో బహుమతి రూ 10000 ప్రకారము గెలుపొందిన ఎద్దులకు నగదు బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పందెములతో పాటు ఏప్రిల్ 2వ తేదీన బైక్ స్లో పందెం రూ 3000, ఇసుక సంచి ఎత్తే పందెం మొదటి బహుమతి రూ 3000 రెండో బహుమతి రూ 1500, ట్రాక్టర్ రివర్స్ పందెం రూ 3000 గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేస్తారన్నారు. వీటితోపాటు సాంస్క ృతిక కార్యక్రమంలో భాగంగా 31వ తేదీ రాత్రి కోలాటం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమాలకు హాజరయ్యే భక్తులకు భోజన వసతి కల్పించడం జరిగిందని గ్రామ పెద్దలు తెలిపారు. ఎద్దుల బండలాగుడు పోటీలలో పాల్గొనేవారు పోటీలకు 1 గంటముందు చీటీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు కోరారు.

## చలివేంద్రం ను ప్రారంభించిన : ఆలమోహన్ రెడ్డి

పల్లె వెలుగు మార్చి 23 డోన్ పట్టణంలోస్థానిక ఇందిరా నగర్ నందు చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రస్తుతము వేసవికాలం కావడంతో భానుడు భగభగ మండే ఎండలు కురిపించగా స్థానిక పట్టణ ప్రజలు దాహార్తులై ఇబ్బంది పడుతున్న ప్రజలను చూసి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడ్వకేట్ మాజీ సర్పంచ్ అలా మోహన్ రెడ్డి,రిబ్బన్ కట్ చేసి చలివేంద్రమును ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు మౌలాలి, దస్తగిరి, వీరయ్య, దత్తు, మహేష్, పాపారాయుడు, పెద్దయ్య, ప్రకాష్, మద్దిలేటి, అంజి, దొరపల్లి సాయి, రఘు, జయచంద్ర, పాల్గొన్నారు.



# క్రీడభారతి ద్వారా విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించవచ్చు






నంద్యాల ప్రతినిధి. మార్చి 23 .పల్లె వెలుగు– ):నంద్యాల పట్టణ రామక ృష? డిగ్రీ కళాశాల నందు దక్షిణ భారత స్థాయి క్రీడా భారతి జిల్లాల కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అఖిల భారతి క్రీడ భారతి ట్రెజరర్ నిలింజి పాల్గొన్నారు..వీరితో పాటు రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామక ృష? విద్య సంస్థల అధినేత రామక ృష? రెడ్డి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సురేంద్ర రెడ్డి క్రీడభారతి జిల్లా అధ్యక్షులు శాంతినికేతన్ విద్యాసంస్థలు అధినేత సుధాకర్ , రామక్రిష? డిగ్రీ కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమము నందు 2024–2025 సంవత్సరంలో క్రీడ కార్యక్రమాల గురించి చర్చ జరిగింది.ఈ రివ్యూ ని ఆధారం చేసుకొని రాబోయే సంవత్సరంలో ఏప్రిల్ ఫస్ట్ నుండి 2025 మార్చ్ 31 2026 వరకు ఓ ప్రణాళిక చేసుకుని దేశవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులు యువతలో క్రీడా నైపుణ్యాలని పెంపొందించడానికి ఏ ఏ కార్యక్రమాల్లో చేపట్టాలో అకాడమిక్ ప్లాన్ ను ఈ రోజు ఏర్పాటు చేసుకోవడ%శీ% జరిగింది.అలానే క్రీడాభారతి వివిధ జిల్లాల నుండి వచ్చినటువంటి క్రీడా భారతి సభ్యుల అనుమానాలను కూడా విలంజి నివ ృత్తి చేశారు ఈ సందఠరేగా రాబోయే సంవత్సరానికి సభ్యత్వం తయారు చేయడానికి ఎక్కువమందిని క్రీడా భారతి సభ్యులుగా చేర్పించి ఇంటింటికీ క్రీడాభారతి తీసుకుపోయేటువంటి కార్యక్రమాన్ని చేపట్టాలని వారు సూచించారు.ఈ సందఠరేగా రామక ృష? విద్యా సంస్థల చైర్మన్ ప్రొఫెసర్ రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ క్రీడభారతి అనేక క్రీడా టోర్నమెంట్ లను. కనెక్ట్ చేయడం ద్వారా విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించడం కోసం దీన్ని ఒక యజ్ఞం లాగా టేకప్ చేసి భవిష్యత్తులో ప్రపంచంలో గేమ్స్ లో కూడా మిగతా రంగాలలో కూడా భారతదేశం అనేక రంగాలలో అభివ ృద్ధి చెందింది. ఒలంపిక్ మెడల్స్ చూసినట్లయితే గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో కూడా ఇప్పుడు మనం ఇంకా సింగిల్ డిజిట్స్ లో ఉన్నాం అలా కాకుండా క్రీడాభారతి చేసే క ృషి వల్ల భవిష్యత్తులో ప్రపంచంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో దేశం ఒక అగ్రగామిగా నిలబెట్టడానికి చేయి చేయి కలిపి ఒక యుద్ధంలా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఎంకరేజ్ చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) వికేంద్రీకరణ

ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి 23: పల్లె వెలుగు– ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్) ను సోమవారం మండల, డివిజనల్ మరియు మున్సిపల్ ,జిల్లా స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి ఈ నెల 27 న పోలవరం పర్యటన సందఠరేగా ఏర్పాట్లు పరిశీలన నిమిత్తం జిల్లా కలెక్టర్ వారు,జాయింట్ కలెక్టర్ వారు ఈనెల 24న సోమవారం పోలవరం పర్యటన సందఠరేగా సోమవారం జిల్లా కేంద్రం లో నిర్వహించే పిజి అర్ ఎస్ కార్యక్రమంలో అందుబాటులో ఉండరు. కానీ జిల్లా స్థాయి అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులను యధావిధిగా స్వీకరించడం జరుగుతుందన్నారు.లి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్ )అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్, మున్సిపల్,మరియు జిల్లా స్థాయిలో కూడా నిర్వహిస్తారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు,డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ చేసిన... కర్నూలు పోలీసులు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.





కర్నూలు పల్లె వెలుగు– .ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసు అధికారులు రౌడీషీటర్లను హెచ్చరించారు. జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు.నేరచరిత్ర గలవారికి , రౌడీ షీటర్లకు, చెడు నడత కలిగిన వారికి జిల్లా వ్యాప్తంగా మొత్తం 584 మంది కి పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు.

**సబ్ డివిజన్ ల వారీగా...** 1) కర్నూలు – 199 , 2) ఆదోని – 87 , 3) పత్తికొండ – 112 , 4) ఎమ్మిగనూరు – 186. రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సిలింగ్ చేశారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జీవనోపాధికి వారు చేస్తున్న వ ృత్తులపై ఆరా తీశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# కొలిమిగుండ్ల గ్రామంలో వ్యక్తి మృతి

**నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న ట్రాక్టర్ డ్రైవర్**

**ట్రాక్టర్లో మినిమమ్ లోడు కంటే ఓవర్ లోడ్ వేసుకొని వెళ్లడం.**

**లైసెన్స్ లేకపోయినా కూడా ట్రాక్టర్లు నడపడం.**

**వాహనాలను వేగంగా నడపడం**

కొలిమిగుండ్ల పల్లె వెలుగు– (ప్రతినిధి) :– కొలిమిగుండ్ల గ్రామంలో నివాసముంటున్న శివ మురుగేషన్(48) అనే వ్యక్తి తాడిపత్రి నుండి వస్తుండగా మ ృతి చెందడం జరిగినది. వివరాల్లోకి వెళితే అతను తమిళనాడు రాష్ట్రం నుంచి ఇక్కడికి వచ్చి దాదాపుగా 20 సంవత్సరాలు అవుతుంది. అతను టీవీ, ఫ్యాను, కూలర్, ఫ్రిడ్జ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను వాయిదాల పద్ధతిలో ప్రజలకు ఇస్తూ జీవనం సాగిస్తుండేవాడు. వేసవి కాలం మొదలు కావడం చేత శివ మురుగేషన్ ను ప్రజలు కూల్ బాటిల్ తీసుకురండి తీసుకుంటామని చెప్పడం చేత అతను తాడిపత్రి షాప్ నుంచి తీసుకొని వస్తుండగా వెంకటరెడ్డి పల్లె గ్రామం సరిహద్దుల్లోకి రాగానే స్కూల్ దగ్గర ఇటిక్యాల కు చెందిన దుబ్బ రాముడు ట్రాక్టర్ బెలుం నుంచి తాడిపత్రి కి వెళ్తున్నటువంటి బండల ట్రాక్టర్ అతనికి ఎదురుగా వెళ్లి తగిలి అతని తలపైకి ఎక్కడం చేత అతను అక్కడికక్కడే మ ృతి చెందాడు. మ ృతిచెందిన శివ మురుగేషన్ కు ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె, పిల్లలు ఉన్నారు. అది చూసిన వారు ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం చేత ఇతనికి యాక్సిడెంట్ జరిగి మ ృతి చెందడం జరిగింది అని వారు తెలిపారు.



# ప్రశాంతంగా ఎఫ్ ఎల్ ఎన్ ఏ పరీక్షల నిర్వహణ..



పల్లె వెలుగు– వెలుగోడు : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకంలో భాగంగా జాతీయ సార్వత్రిక విద్యాసంస్థ ద్వారా ప్రాథమిక అక్షరాస్యత గణాంకాల అభ్యసించిన వయోజనులకు ఆదివారం ప్రాథమిక స్థాయిలో పరీక్ష నిర్వహించినట్లు జిల్లా అసిస్టెంట్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు తెలిపారు అందులో భాగంగా వెలుగోడు పరీక్ష కేంద్రాన్ని సందర్శించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం







**-లయన్స్ గవర్నర్ మాఘం గౌతం**

**-లయన్స్ గవర్నర్ పర్యటన సందఠరేగా మూడు లక్షల రూపాయల సేవా కార్యక్రమాలు**

**-దివ్యాంగులకు కుట్టు మిషన్లు, వినికిడి యంత్రాలు,చక్రాల కుర్చీలు , మందుల పంపిణీ**

**-దివ్యాంగ విద్యార్థులు 11 మందికి ఉపకార వేతనాలు**

**-30 దివ్యాంగ కుటుంబాలకు ఉగాది రంజాన్ సరుకుల కిట్లు పంపిణీ**

**-జీవనజ్యోతి అందులో పాఠశాలకు బియ్యము నిత్యవసర కిట్ల పంపిణీ**

**-లైఫ్ పరివర్తన సెంటర్ హెచ్ఐవి బాలలకు నిత్యావసర సరుకుల పంపిణీ**

నంద్యాల ప్రతినిధి. మార్చి 23 .పల్లె వెలుగు– ):ఆదివారం లయన్స్ జిల్లా గవర్నర్ మాఘం గౌతం నంద్యాల పర్యటన సందఠరేగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజుల నిర్వహణలో,ఐ.ఎమ్ ఏ .రాష్ట్ర మాజీ అధ్యక్షుడు,లయన్స్ జిల్లా చైర్మన్ డాక్టర్ రవి క ృష?,లయన్స్ జిల్లా చైర్మన్,దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం.పీ.వి. రమణయ్యల పర్యవేక్షణలో పట్టణంలో మూడు లక్షల రూపాయల వ్యయంతో సేవా కార్యక్రమాలు విస్త ృతంగా నిర్వహించారు.బాలాజీ కళ్యాణ మండపంలో నిర్వహించిన భారీ సేవా కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి నాగ మహేష్, కూర ప్రసాద్ అరవేటి రాఘవేంద్రల సహకారంతో పేద మహిళకు ఉపాధి కోసం తోపుడు బండి, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లగిశెట్టి విజయ్ కుమార్ శెట్టి,రావుస్ విద్యా సంస్థల అధినేత అప్పారావు, గురు రాజా స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి, గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి,తోట శ్రీనివాస్, కూర మురళీక ృష? ప్రసాద్,పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు, రవి ప్రకాష్ ,గోళ్ళ సుదర్శనం, రామన్న, సుధాకర్ రావు, వెంకటేశ్వర్లు, డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, బాలాజీ విద్యా మందిర్ కరస్పాండెంట్ ఆర్ల వెంకటస్వామిల సౌజన్యంతో 15 మోటార్ తో పనిచేసే కుట్టు మిషన్లు,బేకర్స్ పార్క్ అధినేత సవ్వా మనోహర్ రెడ్డి, దంత వైద్యులు డాక్టర్ రాజీవ్,ఇమ్మడి వెంకట రామక ృష?డు, రాయసం బాబురావు, శ్రీ రామ డిజిటల్ అధినేత చంద్రమోహన్ ల ఆర్థిక సహకారంతో 5 చక్రాల కుర్చీలు,బవిరిశెట్టి శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, రావుస్ కళాశాల మౌని చంద్ర, రాహుల్ ప్రింటర్స్ చంద్రమౌళీశ్వర రెడ్డి, దూదేకుల దస్తగిరి, నాగ వీరాంజనేయులు విరాళంతో ఆరు మంది బధిరులకు వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు.22 మంది పేద విద్యార్థులకు రెండు వేల రూపాయల చొప్పున గోళ్ల సుదర్శనం,బాల అకాడమీ రవీంద్రనాథ్,ఎలుకూరి సురేష్, చింతమాని లాలి స్వామి,గుండె వైద్య నిపుణులు డాక్టర్ మురళీక ృష? ల సహకారంతో ఉపకార వేతనం అందజేశారు.నంద్యాల వికలాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆంధ్ర మెడికల్స్ అధినేత రమేష్ సౌజన్యంతో 10 మంది దివ్యాంగులకు నెలవారి మందులు అందజేశారు.స్థానిక స్నేహ వ ృద్ధాశ్రమానికి లయన్స్ యువజన విభాగం సభ్యులు కూర ప్రసాద్, రాజ్ భవన్, వంకదారి భరత్, కిషోర్ , సుహాస్ రాఘవ, పవన్, రాఘవ, డాక్టర్ శ్రవణ్ కుమార్, సందీప్, సుజిత్ రాఘవ, బొగ్గరపు పవన్ ల సౌజన్యంతో 100 కేజీల కంది బేడలు అందజేశారు. స్నేహ వ ృద్ధాశ్రమంలో స్వామి రెడ్డి, ఉపేంద్ర రెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. నంద్యాల శివార్లలో పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు ఏర్పాటుచేసిన లయన్స్ క్లబ్ స్వాగత బోర్డ్ ను లయన్స్ గవర్నర్ మాఘం గౌతం ఆవిష్కరించారు. పోలూరురోడ్డు లో ఉన్న జీవనజ్యోతి అంధుల పాఠశాలలో ఉన్న 25 మంది అంధ విద్యార్థులకు కాస్మెటిక్స్ కిట్లు,50 కేజీల బియ్యం లైన్స్ క్లబ్ కోశాధికారి మామిళ్ల నాగరాజు సౌజన్యం తో అందజేశారు.40 మంది దివ్యాంగ కుటుంబాలకు ఉగాది, రంజాన్ సరుకుల కిట్లను సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కుంచా మహేశ్వరరెడ్డి,లెక్చరర్ కుమ్మరి సురేష్, రావుస్ కళాశాల ప్రిన్సిపల్ రొడ్డా సుంకయ్య, పాలూరి ప్రశాంత్,జాకీర్ హుస్సేన్ ,డివి సుబ్బయ్యల సహకారంతో అందజేశారు.లైఫ్ పరివర్తన సెంటర్ హెచ్ఐవి బాలలకు నిత్యావసర సరుకులు పసుపులేటి రఘురాముడు సహకారంతో అందించారు.వివిధ సేవా కార్యక్రమాలకు సహకరించిన దాతలను సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కసెట్టి వేణుమాధవ్, ఎం.పీ. వి. రమణయ్య, సతీష్ కుమార్ ల సహకారంతో శాలువా పూలమాలలతో సత్కరించి అభినందించారు. మధ్యాహ్నం బాలాజీ కళ్యాణమండపం సమావేశ భవనంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ జిల్లా గవర్నర్ మాఘం గౌతమ్ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ గత ఐదు దశాబ్దాల పైగా ప్రజలకు విస్త ృత సేవలు అందిస్తున్న దని ప్రశంసించారు. జీవనజ్యోతి అంధుల పాఠశాలకు క్లాస్ రూమ్ బెంచీల కోసం విరాళం ప్రకటించారు. డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు పలువురు తమ పిల్లలను లయన్స్ క్లబ్ లో చేర్పించి వారితో సేవా కార్యక్రమాలను నిర్వహింప చేసి సేవా వారసత్వాన్ని అందించడం విశేషం అన్నారు. పిల్లలకు ఆస్తులతో పాటు సేవా తత్వాన్ని కూడా వారసత్వంగా పంచాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ మాజీ చైర్మన్ ఏ. వి.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ అంధుల కోసం క ృత్రిమ మేధ తో రూపొందించిన కంటి అద్దాలను నంద్యాలలో, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ద ృష్టిలోపం ఉన్నవారికి అందించడానికి అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థతో సంప్రదిస్తామని ప్రకటించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్ భవిష్యత్తులో నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్త ృతం చేస్తామని ప్రకటించారు . లయన్స్ గవర్నర్ మాఘం గౌతమ్ ను నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ సంస్థల మాజీ చైర్మన్ ఎవిఆర్ ప్రసాద్ , జాన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, నెల్లూరు లయన్స్ క్లబ్ నాయకులు విక్రమ్, కిరణ్, ఎంపీ వి రమణయ్య,లయన్స్ సభ్యులు, వివిధ సేవా కార్యక్రమాలకి సహకరించిన దాతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సాహితీవేత్త కు ఘన సన్మానం




బనగానపల్లె మార్చి 23 పల్లె వెలుగు– ప్రముఖ సాహితీవేత్త, ఉపాధ్యాయులు పూజారి శ్రీనివాసులకుయుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎన్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ఎం .వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం పూజారి శ్రీనివాసులకు శాలువా పూలమాలతో ఘన సన్మానము నిర్వహించారు.మధురిమ అనే నూతన సాహిత్య ప్రక్రియ లో శతాధిక కవితలు వ్రాసినందుకు మేఘన సాహితీ కళా వేదిక వారు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందఠరేగా పూజారి శ్రీనివాసులు కు మధురకవి భూషణ పురస్కారం రావడం ఉపాధ్యాయ లోకానికి గర్వకారణం అని జిల్లా సహాధ్యక్షులు కే సత్య ప్రకాశం అన్నారు.జిల్లా ఆడిట్ కన్వీనర్ యు.దస్తగిరి మాట్లాడుతూ, కవి, పండితుడు ,ఆధునిక రచయిత 100 కవితలు రాసి బిరుదును పొందడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కమిటీ సభ్యులు కే యం నాగరాజు, ఎం విజయ కుమార్, సి క ృష?య్య ,కె గోపాల్ ,వి రమేష్ ,వి చంద్రశేఖర్ ,వీర కుమార్ రెడ్డి, వై మనోహర ,మద్దిలేటి నాయక్, శంకర్ నాయక్, లక్ష్మీ నాయక్ పాల్గొన్నారు.

# నామినేటెడ్ పోస్టుల్లో అర్హులకు అవకాశం



**-బిజెపి పార్టీ నిర్మాణం,బలోపేతానికి క ృషి చేద్దాం**

**-36 మండలాల్లో బిజెపి ఎదగాలి**

నంద్యాల ప్రతినిధి. మార్చి 23 .పల్లె వెలుగు–:రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వంలో భాగంగా నామినేటెడ్ పోస్టుల్లో బిజెపి నాయకులకు అవకాశం ఉంటుందని సంఘటన మంత్రి మధుకర్ జి పేర్కొన్నారు.స్థానిక జయంతా వెజ్ వరల్డ్ లో నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లా సంస్థాగత జిల్లా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సంఘటన మంత్రి మధుకర్ జి,జోనల్ ఇన్చార్జి భీట్రా శివనారాయణ,జిల్లా ఇన్చార్జి రమేష్ నాయుడు లు పాల్గొన్నారు.బిజెపి పెద్దలు జ్యోతిప్రజ్వలన చేశారు.ఈ సందఠరేగా నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మదు,సంఘటన మంత్రి మధుకర్ జి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వంలో భాగంగా నామినేటెడ్ పోస్టుల్లో బిజెపి అర్హులైన బీజేపీ నాయకులకు అవకాశం ఉంటుందని అన్నారు.జిల్లాల వారీగా అర్హులైల వారి పేర్లు అధిష్టానానికి పంపించాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా 222 మార్కెట్ యార్డ్ కమిటీలతో పాటు ,కమిటీ చైర్మన్లు,21 ప్రధాన దేవాలయాల్లో పలక మండళ్లు తో పాటు వివిధ నామినేటెడ్ పోస్టులు ప్రకటిస్తున్న నేపథ్యంలో కూటమిలో భాగంగా బిజెపి నాయకులకు అవకాశాలు లభిస్తాయని అన్నారు.36 మండలాల్లోని అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు పార్టీ నిర్మాణం,బలోపేతానికి క ృషిచేయాలని అన్నారు.బిజెపి అన్ని మండలాల్లో ఎదగాలని కోరారు.ఎన్నికలు ఏవి వచ్చినా ప్రతి బూతులో బలోపేతం చేయాలని పేర్కొన్నారు.బిజెపి పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు.దేశ వ్యాప్తంగా ప్రధాని మోది అభివ ృద్ధితో అన్ని రాష్ట్రాల్లో బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. డిల్లీ ప్రజలు బిజెపి నీ స్వాగతించిన విషయాన్ని గుర్తుచేశారు.బిజెపి నాయకులకు,కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో బీవీ సుబ్బారెడ్డి,ఎస్వీ రమణ,స్వామి రెడ్డి,ఉపేంద్ర రెడ్డి,కశెట్టి క ృష? మూర్తి,ఇంటి ఆదినారాయణ,నిమ్మకాయల సుధాకర్,షబానా,చల్లా దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# పింఛన్ సొమ్ము ఇంటి పన్నుకుజమ.



**వైద్యం కోసండబ్బులు లేక వితంతువు మృతి.**
**బతిమలాడిన కనికరించని అధికారి.**
**గ్రామ పెద్దలు చెప్పిన వినని వైనం.**
**వైద్యం కోసండబ్బులు లేకుంటే వడ్డీకి తీసుకోమని చెప్పిన అధికారి**
**కన్నీరు కార్చిన కుమారుడు.**
**మందులకు డబ్బులు లేక అనారోగ్యంతో మ ృతి చెందిన వితంతు మహిళ.**
**తన కన్నతల్లి మృతి పై అధికారుల నిర్లక్ష్యాన్ని చెబుతున్న కొడుకు.**

రుద్రవరం ప్రతినిధి మార్చి 23 పల్లె వెలుగు–: కాయ కష్టం చేసుకుంటూ బ్రతుకుతున్న నిరుపేద వ ృద్ధులకు, వితంతువులకు, వంటరి మహిళలకు , కుల వ ృత్తుల వారికి మీ కష్టానికి తోడుగా మేమున్నామంటూ ప్రభుత్వాలు కొంత డబ్బులు పింఛన్ రూపంలో అందిస్తుంది. ప్రభుత్వం అందించే ఈ సహాయంతో వారి జీవనానికి, వారి ఆరోగ్య స్థితి గతులకు , వ్యక్తిగత అవసరాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఆశతో వారి అవసరాలను తీర్చుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇందుకు విరుద్ధంగా కొందరు అధికారులు ఇంటి పన్ను ,నీటి పన్నులు కట్టాలంటూ మీ అవసరాలతో మాకేంటి మీ బాధలతో మాకేంటి అంటూ ముక్కు పిండి ప్రభుత్వం ఇచ్చే పింఛన్ల సొమ్మును వసూలు చేయడంతో తమకు కనీస అవసరమైన మందులకు డబ్బులు లేక అనారోగ్యంతో ఓ వితంతు మహిళ మ ృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి సమీపంలో ఉన్న లక్ష్మీదేవి 45 సంవత్సరాలు ప్రభుత్వం అందించే వితంతు పింఛన్ తీసుకుంటూ తన ఒక్కగానొక్క కొడుకును పోషించుకుంటూ జీవనం సాగిస్తుంది. స్థానిక ఎగ్జిక్యూటివ్ అధికారి మార్చి మాసానికి చెందిన వితంతు పింఛన్ 4 వేల రూపాయలను లక్ష్మీదేవికి ఇవ్వలేదు. తన వితంతు పింఛను నాకు ఎందుకు ఇవ్వలేదని తన కొడుకుతో సహా వచ్చి అధికారిని అడగగా మీరు ఇంటి పన్ను కట్టలేదంటూ అందుకు బదులుగా మీ పింఛను సొమ్మును జమ చేస్తున్నామని జవాబు ఇవ్వడంతో క ృంగిపోయిన ఆ మహిళ అయ్యా నాకు గత కొంతకాలంగా నేను షుగరు ఆయాసంతో నానా ఇబ్బందులు పడుతూ మందులను కొనుక్కొని వాటిని మింగుతూ బ్రతుకుతున్నాను నా మీద కనికరం ఉంచి నా పింఛను డబ్బులు ఇవ్వమని ప్రాధేయపడిన కనికరించని ఆయన మీకు మందులకు డబ్బులు లేకపోతే నేను ఏమి చేయాలి మీరు ఇంటి పన్ను కట్టలేదు కాబట్టి నేను జమ చేసుకున్నాను. మీకు మందులకు లేకపోతే డబ్బులను వడ్డీకి తీసుకొని హాస్పిటల్ కి వెళ్ళమని చెప్పడంతో ఏమి చేయాలో దిక్కుతోచక గత 15 రోజులుగా నంద్యాలకు వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకుంటూ ఉంది. తన పింఛను ఇప్పించమని లక్ష్మీదేవి గ్రామ పెద్దలతో చెప్పింది. గ్రామ పెద్దలు స్థానిక ఎగ్జిక్యూటివ్ అధికారికి పలుమార్లు చెప్పిన ఆయన వినలేదు. అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మీదేవి శనివారం అర్ధరాత్రి సమయంలో మ ృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. తన పింఛను డబ్బులు పన్నుల పేరిట జమ చేసుకోవడంతోనే సరైన సమయానికి మందులకు డబ్బులు లేకనే లక్ష్మి దేవి మ ృతి చెందిందని



గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన తల్లి కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ కేవలం ప్రభుత్వం ఇచ్చే పింఛను డబ్బుతో మందులను కొని వాటిని మింగుతూ బ్రతుకుతుందని తన కొడుకు రామ మోహన్ తెలిపారు. మా అమ్మకు వచ్చే పింఛను డబ్బును ఎగ్జిక్యూటివ్ అధికారి సుబ్బారావు పన్ను కట్టాలంటూ ప్రభుత్వం ఇచ్చే 4000 రూపాయలను మాకు ఇవ్వకుండా జమ చేసుకున్నానని చెప్పాడు. మా అమ్మకు బాగాలేదు డబ్బు లేకపోతే మందులను నేను కొనలేను మందులు కొనకపోతే మా అమ్మ చనిపోతుంది సార్ అని గత 15 రోజులుగా బ్రతిమాలుతూనే ఉన్నాను. మీ బాధలతో మాకేంటి పని మీకు డబ్బు లేకపోతే వడ్డీకి తీసుకొని మందులను కొనుక్కొని మీ అమ్మను బ్రతికించుకుపో అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడన్నారు. ఇవాళ కేవలం మా అమ్మకు మందులు కొనలేక మా అమ్మ మ ృతి చెందిందని ఒక్కగా నొక్క కొడుకు కన్నీరు కార్చాడు. ఇది చూసిన ఇరుగుపొరుగు వారు కన్నీరు కార్చారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం అందించే పింఛన్ సొమ్మును పన్నుల పేరట వసూలు చేస్తూ ప్రజల చావులకు కారణమవుతున్న ఇలాంటి అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నంద్యాల జిల్లా వి ఎస్ ఏ ఏ పి అధ్యక్షునిగా ఎస్ శివరామ కృష్ణ రెడ్డి



నంద్యాల ప్రతినిధి మార్చి 23 పల్లె వెలుగు–నంద్యాల జిల్లా విలేజ్ సర్వేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఆదివారం నంద్యాల పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ విశ్రాంతి భవనంలో జరిగిన జిల్లావిలేజ్ సర్వేయర్ అసోసియేషన్ కర్నూలు జిల్లా స్టేట్ కోఆర్డినేటర్ కె ఓంకార్ ఆధ్వర్యంలో జరిగింది జిల్లా నలుమూల నుండి విలేజ్ సర్వేర్లు హాజరయ్యారు ఈ సందరరేగా పలు అంశాలపై చర్చించారు అనంతరం నంద్యాల జిల్లా నూతన జిల్లా కార్యవర్గం ఏర్పాటు చేశారు నంద్యాల జిల్లా అధ్యక్షుడు మరియు స్టేట్ కోఆర్డినేటర్ పదవులకు ఎన్నికలు నిర్వహించారు ఎన్నికల అధికారిగా కర్నూలు జిల్లా స్టేట్ కోఆర్డినేటర్ కే ఓంకారం ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి నంద్యాల జిల్లా అధ్యక్షునిగా ఎస్ శివరామ క ృషా?రెడ్డి, ఎస్ మహబూబ్ మియా పోటీపడ్డారు అధ్యక్షునిగా ఎస్ శివరామ క ృషా?రెడ్డి 5 ఓట్ల తేడాతో గెలిచారు. స్టేట్ కోఆర్డినేటర్గా బి విజయభాస్కర్ రెడ్డి మంజునాథ్ పోటీ పడగా విజయ భాస్కర్ రెడ్డి 22 ఓట్ల తేడాతో గెలిచారు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎస్ అబ్దుల్ మన్నాను, సెక్రటరీగా దర్గా మస్తాన్వలి జాయింట్ సెక్రటరీగా ఎం మహబూబ్ బాషా ట్రెజరర్ గా పి గౌరీ శంకర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ పి.జలీల్ భాషను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు ఎన్నికైన ఎస్ శివరామక ృషా?రెడ్డి మాట్లాడుతూ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు జిల్లా సభ్యులందరికీ అభినందనలు తెలిపారు తనపై నమ్మకం ఉంచి తను ఎన్నుకున్నందుకు యూనియన్ కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు




శ్రీశైలం మార్చి 23పల్లె వెలుగు–దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) శ్రీ కె. రమాదేవి మరియు వారి బ ృందం హైదరాబాదు వారిచే సంప్రాదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రాదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, మూషిక వాహన, శివాష్టకం, శివస్తుతి, భో..శంబో, ఓం నమ:శివాయా తదితర గీతాలకు నిత్య, మహాలక్ష్మీ రమ్య, ప్రవల్లిక, సత్య తదితరులు న ృత్య ప్రదర్శనను చేయడం జరుగుతున్నది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.




## భగత్ సింగ్ రాజ్ గురు సుగుదేవ్ లను స్ఫూర్తిగా విద్యార్థులకు యువతి యువకులకు ఆదర్శం



నంద్యాల ప్రతినిధి. మార్చి 23 .పల్లె వెలుగు–:దేశ స్వాతంత్రం కోసం ఉరికొయ్యలను సైతం ముద్దాడిన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల జాతీయోద్యమ సూర్తీతో విద్యార్థి యువకులు విద్యా ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పనకై పోరాడాలని ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులు పూర్తి చేయడానికి ప్రభుత్వం పై చేసే పోరాటాలలో భాగస్వామ్యం కావాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధుశేఖర్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజా డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ పిలుపునిచ్చారు.దేశం కోసం బ్రిటిష్ ప్రభుత్వానికి ఎదురు నిలిచి పోరాడి ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజ్ గురు సుగుదేవుల వర్ధంతి సందరరేగా నంద్యాల పట్టణంలో ఉన్న డివైఎఫ్ఐ కార్యాలయం నుండి ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించడం జరిగిందని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు.డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మధు శేఖర్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజా పట్టణ నాయకులు సందీప్ మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదనికి వ్యతిరేకంగా,దోపిడీ,పీడన,అణిచివేత లేని సంపూర? స్వాతంత్రం కోసం ,దేశ విముక్తి కోసం,సమసమాజ స్థాపన కోసం పోరాటం సాగించిన వీరకిషోరం షాహిద్ భగత్ సింగ్,రాజ్ గురు ,సుఖ్ దేవ్ లను 1931 మార్చి 23న బ్రిటిష్ ప్రభుత్వం ఉరిశిక్ష పేరుతో హత్య గావించిందని అన్నారు.దేశ స్వాతంత్రం కోసం చనిపోయిన అమరవీరుల జాతీయోద్యమ స్ఫూర్తితో నేడు యువత బీజేపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పనకై పోరాడాలని %ఠ్ఖీ×% పట్టణ కార్యదర్శి శివ పిలుపునిచ్చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నేటి యువత జాతీయోద్యమ స్ఫూర్తితో ప్రజహక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## నందవరంలో భక్తులకు వసతుల లేమి
## స్నానాలు చేసేందుకు ఇబ్బందులు పడుతున్న మహిళా భక్తులు



బనగానపల్లె మార్చి 23పల్లె వెలుగు– నంద్యాల జిల్లాలో పేరెన్నిక గల ప్రముఖ అమ్మవారి దేవస్థానము నందవరం శ్రీ చౌడేశ్వరీ దేవస్థానం ఇక్కడ అమ్మవారి దర్శనం కోసం రాయలసీమ జిల్లా వాసులే కాకుండా కరా?టక మహారాష్ట్ర తమిళనాడు ప్రాంతాల నుండి అమ్మవారి భక్తులు దేవస్థానానికి వచ్చి అమ్మవారి ని దర్శనం చేసుకుని వెళ్తున్నారు. అయితే ఇక్కడ దేవాలయం లో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సరియైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా మహిళా భక్తులు స్నానాలు చేసేందుకు సరియైన స్నానాల గదులు లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గత కొంత కాలం క్రిందట నిర్మించిన నాలుగు స్నానాల గదుల్లోనే మహిళా భక్తులందరూ స్నానాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని మహిళా భక్తులు ఆవేదన చెందుతున్నారు. మహిళలు స్నానాలు చేసే గదులు సరిగా లేకపోవడం వల్ల ఆకతాయిలు స్నానాలు చేస్తున్న మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని మహిళా భక్తులు వాపోతున్నారు. ఆదివారం ఒక మహిళ భక్తురాలు స్నానం చేస్తుండగా ఒక ఆకతాయి ఫోన్లో వీడియోలు తీయడంతో గమనించిన భక్తురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా నందివర్గం పోలీసులు ఆకతాయి మీద కేసు నమోదు చేశారు.

**దేవాలయానికి వస్తున్న ఆదాయము ఎటు పోతుంది** ప్రతి సంవత్సరము దేవాలయ హుండీలలో, భక్తులు సమర్పించే కానుకలు, దేవాలయం వద్ద నిర్వహించే అంగళ్ళ వేలం పాటల ద్వారా దేవాలయానికి ఒక సంవత్సరంలో లక్షల రూపాయలలో ఆదాయం వస్తున్నది. అయితే ఇక్కడి అధికారులు ఆ ధనాన్ని ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని దర్శనానికి వచ్చే భక్తుల కోసం కనీస వసతులు కూడా కల్పించకపోవడం బాధాకరమని మహిళా భక్తులు వాపోతున్నారు.

## శ్రీశైలానికి తరలి వస్తున్న కన్నడ భక్తులు

### ఎండను లెక్కచేయకుండా పాదయాత్ర



శ్రీశైలం మార్చి 23 పల్లె వెలుగు–ఏపీలోని నంద్యాల జిల్లా శ్రీశైల మహాక్షేత్రంలో కన్నడ భక్తుల రద్దీ భారీగా పెరిగింది. ఈ నెల 27 నుంచి శ్రీశైలంలో ఉ గాది మహెూత్సవాలు ప్రారంభం కానున్నాయి. దీంతో కన్నడ భక్తుల తాకిడి క్రమ క్రమంగా పెరుగుతోంది. ఎండను సైతం లెక్కచేయకుండా కరా?టక, మహారాష్ట్ర భక్తులు నల్లమల అడవుల గుండా పాదయాత్ర చేసుకుంటూ వస్తున్నారు. బేలూటీ, నా గులూటీ, భీముని కొలను మీదుగా నల్లమల కొండల్లో కఠోర మైన పాదయాత్ర సాగిస్తున్నారు. మార్గంమధ్యలో అడవిలోనే భక్తులు సేద తీరుతున్నారు. కైలాస ద్వారం, హటకేశ్వరం, సా క్షి గణపతి వద్ద భక్తులకు అన్నదానం. అల్పాహారం అందజేస్తు న్నారు. కన్నడ యువకులు కాళ్లకు చక్రాలు కట్టుకుని కాలినడ కన వస్తూ ఆకట్టుకుంటున్నారు. దర్శనం ముగిసిన తరువాత భక్తులు తమ ప్రాంతాలకు తిరుగుముఖం పడుతున్నారు.





## భగత్ సింగ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి. ఎస్ఎఫ్ఐ



జూపాడు బంగ్లా మార్చి 23 పల్లె వెలుగు– భగత్ సింగ్ యువత ఆదర్శంగా తీసుకోవాలని భగత్ సింగ్ 94వ వర్ధంతి ఆదివారం విద్యార్థులతో కలిసి భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఎస్ఎఫ్ఐ యూనియన్ కార్యదర్శి హర్షవర్ధన్ మాట్లాడుతూ కోట్లాది మంది ప్రజల గుండెల్లో భగత్ సింగ్ ఇంకా బతికే ఉన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా ఉద్యమకారుడిగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప వీరుడు బ్రిటిష్ దొరల నుంచి వారి బానిస సంకెళ్ల నుంచి దేశానికి విముక్తి కలిగించేందుకు భగత్ సింగ్ తన ప్రాణాలను అర్పించాడాని తెలిపారు. 23 సంవత్సరాల వయసులో దేశం కోసం యువతరాన్ని సమీకరించి బ్రిటిష్ వారిపై పోరాటం చేసేందుకు సంసిద్ధులు చేశారని అన్నారు. ఒక మనిషిని మరొక మనిషిని దోచుకోవడానికి వీలు లేని సమాజంలోనే నిజమైన స్వాతంత్రం ఉందని భగత్ సింగ్ తెలిపారు అన్నారు. తెల్ల దొరల గుండెల్లో సింహస్వప్నంగా నిలిచాడు భగత్ సింగ్ యువత మరియు విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని దేశం కోసం పని చేసే దేశభివ ృద్ధిలో ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శేషాద్రి నాయుడు, అబ్దుల్లా ఖాన్, వంశీ,రాము, సునీల్ తదితరులు పాల్గొన్నారు .

## విద్యతోనే సమాజం అభివ ృద్ధి
## గ్రామీణ డ్వాక్రా సంఘాల మహిళలకు ఉల్లాస్ పరీక్షలు



బనగానపల్లె మార్చి 23 పల్లె వెలుగు– సమాజం అభివ ృద్ధి చెందాలి అంటే విద్యతోనే సాధ్యపడుతుందని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళ డ్వాక్రా సంఘాల నిరక్ష్యరాశులను గుర్తించి అక్షరాస్యత నేర్పించి వారికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని బనగానపల్లె ఏపిఎం డాక్టర్.అడ్డాకుల శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని 75 కేంద్రాలలో 2100 డ్వాక్రా మహిళలు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా... 1744 మంది ఉల్లాస్ పరీక్ష కేంద్రాలకు హాజరై పరీక్ష రాయడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు అదే సమయంలో . గత 3 నెలల నుండి ఉల్లాస్ వయోజన విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు అక్షరాస్యత కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అంతాయు కూడా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలను ఐసిడిఎస్ శాఖ విఓఏస్ వారు ఇన్విజిలేటర్ గా ఉండి, పరీక్ష కేంద్రాలను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి మహిళ అక్షరాస్యత కలిగి ఉంటే కలుగు ప్రయోజనాల గురించి కూడా మహిళలకు వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, డి.ఆర్.డి.ఏబివెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయాలను సాధిస్తాం : కుళ్లాయి స్వామి



అనంతపురం అర్బన్ మార్చి 23 పల్లె వెలుగు– స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్ 94వ వర్ధంతి పురస్కరించుకొని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో ఆర్ట్స్ కాలేజ్ ఎదురుగా భగత్ సింగ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి మాట్లాడుతూ, భగత్ సింగ్ పోరాట సూర్తీతో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటం కొనసాగిస్తామన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ముందస్తు చర్యలు తీసుకున్నాం





## జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**తాడేపల్లిగూడెం: చీఫ్ బ్యూరో మార్చి 23, పల్లె వెలుగు** ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ అన్నారు ఆదివారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తాడేపల్లిగూడెం మండలం మోదుగుగుంట గ్రామం వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందరరేగా రైతులతో మాట్లాడారు వరి కోతలు ఎన్ని రోజుల్లో వస్తాయని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలాఖరు నుండి వరి కోతలు మొదలు అవుతాయని రైతులు తెలిపారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ ఎస్ కె లు ద్వారా ఏప్రిల్ మొదటి వారం నుండి ధాన్యం కొనుగోలు చేయడానికి ముందస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రబీ సాగుకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారానికల్లా సిద్ధము చేయాలని రైతు సేవా కేంద్రాలకు సంబంధించిన సిబ్బంది పూర్తిస్థాయిలో నియమించాలని అధికారులను ఆదేశించారు. అలాగే గోనె సంచులు, జిపిఎస్ పరికరాలు, హమాలీలు, వాహనాలు, ఏర్పాటు చేసుకుని సిద్ధముగా ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ద్వారా అన్ని రకముల ధాన్యమును సేకరించటం జరుగుతుందని అన్నారు. 17 శాతం లోపు నాణ్యత ప్రమాణాలను పాటించి శుద్ధి చేసిన ధాన్యమును రైతు సేవా కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రైతు సేవ కేంద్రాల వద్ద మిల్లు వద్ద ఒకే రకమైన కంపెనీకి చెందిన తేమ శాతం పరికరాలను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు ఆర్ ఎస్ కె లకు వెళ్ళనవసరం లేకుండా పారదర్శకమైన సేవలను అందించాలని, ఆన్లైన్ వాట్సాప్ చాట్ సేవలను ప్రభుత్వం కల్పించడం జరిగింది రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సాధారణ రకం క్వింటాకు 2,300 రూపాయలు, ఏ గ్రేడ్ రకం క్వింటాకు 2,320 రూపాయలు మద్దతు ధరను ప్రభుత్వం నిర?యించిందని తెలిపారు. మిల్లులకు ధాన్యం తోలిన 48 గంటలలో రైతులు ఎకౌంట్లో డబ్బులు పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. రైతులు మధ్య దళారులు నమ్మి మోసపోకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం నిర?యించిన మద్దతు ధర పొందాలని సూచించారు. పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు పై అవగాహన కల్పించాలని ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం సేకరణ కేంద్రాలను సిద్ధం చేసి డివిజన్ మండల గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి రవి సీజన్లో ధాన్యం కొనుగోలుకు సంసిద్ధులు కావాలని సంబంధిత శాఖల అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో వ్యవసాయ సహాయ సంచాలకులు పి.మురళీక ృష?, ఎం ఏ ఓ ఆర్ఎస్ ప్రసాద్, తహశీల్దార్ ఎం సునీల్ కుమార్, వీ ఎ వోలు, వీఆర్వోలు, రైతులు తదితరులు ఉన్నారు..

## పీఎం ఇంటర్న్ షిప్ నిరుద్యోగ యువత ఈ నెల 31 లోగా దరఖాస్తులు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో: మార్చి 23, పల్లె వెలుగు** ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ కార్యక్రమానికి నిరుద్యోగ యువత ఈ నెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు దీనికి సంబంధించి విస్త ృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పది, ఇంటర్, డిగ్రీ తరగతులు, ఐటిఐ, డిప్లమో ఉత్తీరు?లైన వారు దరఖాస్తు చేసుకోవచ్చుని, ఎంపికైన వారికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు తమిళనాడు, కరా?టక తదితర రాష్ట్రాల్లో ఎంపిక చేసిన 550 పరిశ్రమలో వీరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగుల వయసు 21-24 మధ్య ఉండాలని, ఏడాదికి కుటుంబ ఆదాయం రూ.8 లక్షలు లోపు ఉండాలని తెలిపారు. రూ. 5,000 స్టైఫండ్ లభిస్తుందని, అలాగే ఒకే మొత్తంగా రూ. 6000 ప్రోత్సాహకాన్ని కూడా అందజేయడం జరుగుతుందని వివరించారు. ఎంపికైన వారికి ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాల క్రింద బీమా రక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని కోరారు.

## అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని నిరూపించి , 14 సార్లు రక్తదానం చేసిన ప్రేమ్ కుమార్




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 23** కర్నూలు జిల్లా యెమ్మిగనూరు మెడికవర్ హాస్పిటల్ నందు భాగ్యమ్మ అనే వ ృద్ధురాలికి చెయ్యి విరిగి ఆపరేషన్ చేయాలి అని డాక్టర్ తెలపగా ఆపరేషన్ కొరకు రక్తం కూడా అవసరం అని తెలిపారు వెంటనే బాధితులు %ఖ్వా రాజ% సెల్ అధ్యక్షులు %వీ%. దావీదు కి చరవానితో చెప్పగా స్పందించిన దావీదు హాలహర్వి గ్రామానికి చెందినటువంటి ప్రేమ్ కుమార్ కి రక్తం కావాలని విషయం చెప్పగా స్పందించిన ప్రేమ్ కుమార్ 14 వ సారి రక్త దానం చేసి, , అయన మాట్లాడుతూ రక్తదానంలో ఎవరికైతే ఆపద ఉంటుందో, అటువంటి వారికి ఎన్నిసార్లైన రక్తదానం చేసి, ఇతరుల ప్రాణాలు నిలబెట్టడమే ధ్యేయంగా సేవ చేస్తానని మాట్లాడడం జరిగింది రక్తం ఇచ్చిన ప్రేమ్ కుమార్ ని బాధిత కుటుంబ కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు

## టీడీపీ శ్రేణులకు సభ్యత్వ కార్డుల పంపిణీ చేసిన మంత్రి సవిత



**అనంతపురంపెనుకొండ చీఫ్ బ్యూరో మార్చి 23పల్లె వెలుగు** క్యా%శీ%పు కార్యాలయం: ఇటీవల సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ,,నాయకులకు,సభ్యత కార్డులను పంపిణీ లిచేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత . ఈ సందరరేగా మంత్రి సవిత మాట్లాడుతూ నాయకులకు తెలుగుదేశం కార్యకర్తలకు సభ్యత్వ కార్డులే అసలైన గుర్తింపని,అధికారంతో సంబంధం లేకుండా ఎప్పుడూ ప్రజలకోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని మండల, గ్రామ నేతలు ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ కార్డులు పంపిణీ చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలిపినరాష్ట్ర మంత్రి సవిత ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## వికలాంగులకు ట్రై సైకిల్ లు పంపిణీ చేసిన మంత్రి సవిత .



**అనంతపురం చీఫ్ బ్యూరో మార్చి 23పల్లె వెలుగు** శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం ఎంపీడీఓ కార్యాలయం నందు సోమందేపల్లి పట్టణం కు చెందిన వికలాంగులైన హరిజన ధనగిరి,, రఘు కుమారుడు నవీన్, చౌడమ్మ, చాకలి లక్ష్మీ దేవమ్మ,లక్ష్మమ్మ కు ట్రై సైకిల్ లు పంపిణీ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితలి ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..





నంద్యాల జిల్లా గడివేముల మండలం మండలం పరిషత్ పాఠశాల ఆవరణంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి నంద్యాలలో సంజీవ్ నగర్ సమీపంలో ఉన్న శ్రీ సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ డాక్టర్ ఎం హరినాద్ రెడ్డివారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గడివేముల మండల గ్రామ ప్రజలందరికీ ఉచిత శిబిరంలో (బీపీ ) షుగర్,(ఈకో డిటి), ఈసీజీ, , ఆర్థోఫీటిక్, ఉచిత వైద్య పరీక్షలుపరీక్ష నిర్వహించి మందులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలోఎం. హరినాద్ రెడ్డి ఎండి, దిలీప్ కుమార్ రెడ్డి, ఎంబి.డాక్టర్ ప్రణీత్ కార్డియాలజీ, రమణారెడ్డి,జనరల్ ఫిజీషియన్, మోదలగున వారు గ్రామ ప్రజలకు సేవలందించారు ఉచిత శిబిరానికి విశేష స్పందన లభించింది.

## ప్రాచీన సంగమేశ్వరాలయంలో భక్తుల సందడి

### - మండుటెండల్లో తీవ్ర ఇబ్బందులు పడ్డ తెలంగాణ భక్తులు





**కొత్తపల్లి : ( పల్లె వెలుగు** మండలంలోని పుణ్యక్షేత్రమైన ప్రాచీన సంగమేశ్వర ఆలయం బయటపడడంతో భక్తుల సంఖ్య పెరిగింది ఆదివారం సెలవు కావడంతో తెలంగాణ భక్తులు సోమశిల నుండి బోట్ల మార్గం ద్వారా వచ్చి సంగమేశ్వరం ఆలయంలోని వేప దారు శివలింగానికి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. క ృషా? నదిపై ఏపీ ప్రాంతం వైపు మర బొట్ల నిషేధం ఉండడం వల్ల బిలం కామాక్షి ఆలయ సమీపంలో మర బోట్లను అధికారులు నిలిపివేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్వామివారి దర్శనానికి 42 డిగ్రీల మండుటెండలోను నడక మార్గం ద్వారా కిలోమీటర్ మేరా పిల్లల , పెద్దలు, వ ృద్ధులు నడిచి స్వామివారిని దర్శించుకోవాలనే తపన తో సంగమేశ్వరులయాన్ని చేరుకున్నారు. వేపదాయ శివలింగానికి పూలమాలలు వేసి కుంకుమార్చన, మంగళహారతి, అభిషేకాలతో తెలకపల్లి రఘురామ శర్మ విశేష పూజలు చేశారు. మరో నాలుగు నెలలపాటు భక్తులకు దర్శన భాగ్యం ఉంటుందని అన్నారు.

## పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసమే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం

### విజయవంతంగా 54వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం..





**నంద్యాల జిల్లా :-కోవెలకుంట్ల ప్రతినిధి :-లిమార్చి 23 పల్లె వెలుగు )** పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆద్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 54వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరికి సేవ చేస్తున్న డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి సేవలు అభినందనీయమనీ అన్నారు. ఆయనకు తన తండ్రి ఇచ్చిన 10 ఎకరాల స్థలాన్ని పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తున్నారని అన్నారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ తనకు జన్మ ఇచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే మాకు శ్రీరామరక్ష అన్నారు. 54వ మెగా వైద్య శిబిరంలో 1000 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్, షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి , ముక్కు , గొంతుకు సంబందించిన జబ్బులకు , దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.

## ఆకతాయి పై కేసు నమోదు

**బనగానపల్లె మార్చి 23 పల్లె వెలుగు** నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి గుడి వెనకాల గల మహిళలకు సంబంధించిన స్నానాల గదిలో ఒక భక్తురాలు స్నానం చేయుచుండగా ఆమె వీడియోను చిత్రీకరించిన నందవరం గ్రామానికి చెందిన ఆకతాయి కొప్పెర సంతోష్ పై భక్తురాలి ఫిర్యాదు మేరకు ఆదివారం నందివర్గం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవ కమిటి చైర్మన్ గా "పరెగెల భాస్కర్", వైస్ చైర్మన్ గా బుడగ జంగం రుద్రాక్షల పెద్దయ్య లు ఎన్నిక,,,






**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 23** ఎమ్మిగనూరు పట్టణంలో ప్రతి ఏటా ఏప్రిల్ 14 న అత్యంత ప్రతిష్టాత్మకంగా వేలాది మందితో నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న, డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు 2025- కమిటి కి చైర్మన్ గా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్.ఐ.సి) ఏ.ఓ. పరెగెల భాస్కర్, వైస్ చైర్మన్ గా బుడగ జంగం రుద్రాక్షల పెద్దయ్య లను ఎన్నుకున్నారు. ఆదివారం డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి కన్వీనర్ యస్. దేవ సహాయం అధ్యక్షతన జరిగిన సమావేశంలో... 2025- డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి చైర్మన్ గా పరెగెల భాస్కర్, వైస్ చైర్మన్ గా బుడగ జంగం రుద్రాక్షల పెద్దయ్య లను ఉత్సవ కమిటీ సభ్యులుగా ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ డి.బాలయ్య, జి.ఆనంద్ చైతన్య, కదిరికోట ఆదెన్న, మాల ఉసేని, టీచర్ ఎరుకల క్రిష?, సొగనూరు ఆనందరావు, యస్.రాజు, రోజా ఆర్ట్స్ ఉసేని, కనక వీడు రాజు, టీచర్ ఆరెకంటి భాస్కర్, మాల రాజా రమేష్, గంజహళ్ళి మహాదేవ్, సుమాల అంతోని, రుద్రాక్షల దస్తగిరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ... 2025 ఏప్రిల్ 14న ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మిగనూరు మండల తహాశీల్దార్ కార్యాలయ ఆవరణం నందు వేలాది మందితో భారీ ఎత్తున డా.బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతోత్సవ సభను మరియు భారత రాజ్యాంగ వజ్రోత్సవాలు(75 ఏళ్ళు)నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు, దళిత నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రేమ పేరుతో మోసం.... కేసు నమోదు

### సిఐ నారాయణరెడ్డి



**కదిరి సత్యసాయి జిల్లా 23 పల్లె వెలుగు** కదిరికి చెందిన మనోహర్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో మోసం చేశాడని, నిజాం కాలనీకి చెందిన షేక్ సోనీ అనే యువతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ నారాయణరెడ్డి తెలిపారు. నా పేరు ఉద్యోగం చేస్తున్న తనను పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి రూ 18 లక్షలు తన పేరుమీద వివిధ బ్యాంకుల్లో తీసుకొని తనను మోసం చేశాడని ఆమె (షేక్ సోనీ ) ఫిర్యాదులో పేర్కొన్నారు. వాటిని తిరిగి తరలించకుండా, మనం బెదిరిస్తున్నట్లు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణను సమర్ధించిన కూటమి ప్రజాప్రతినిధులకు రుణపడి ఉంటాం.

### ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు విజ్జి మాదిగ.

**నందికొట్కూరు మార్చి 23 (పల్లె వెలుగు)** మాదిగ మాదిగ ఉప కులాల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణకు శాసనసభలో కూటమి ప్రజా ప్రతినిధులందరికీ మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని , నియోజవర్గ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు, టిడిపి నేత గౌర వెంకట్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాట శివానందరెడ్డి కి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు విజ్జి మాదిగ, ప్రేమ్ రాజు మాదిగ, రామక ృష? మాదిగ లు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకులు విజ్జి మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి పై వారు పత్రికా ప్రకటనలో అభినందనలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందక ృష? మాదిగ నాయకత్వంలో కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ అమలుకై, చట్టబద్ధతకై ఉద్యమం సాగిస్తూ ఎంతోమంది మాదిగ మాదిగ ఉప కులాలకు చెందిన ప్రజలు ప్రాణ త్యాగాలకు సైతం వెనకాడ లేదన్నారు. వివిధ ప్రభుత్వాలు మాదిగ మాదిగ ఉపకులాల ఆకాంక్ష ను పెడచెవిన పెట్టిన ఎన్డీఏ కూటమి సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా అసెంబ్లీలో తీర్మానం చేయడం ఎస్సీలలో సామాజిక న్యాయం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి అని వారు కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ పట్ల జీరి?ంచుకోలేని వైసీపీ నాయకులు, జగన్మోహన్ రెడ్డి భజన పరులు వర్గీకరణకు మద్దతు ఇవ్వకపోవడం విచారకరమని, వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని మండిపడ్డారు. మాదిగ మాదిగ ఉపకులాల ప్రజల పట్ల వారికి సామాజిక న్యాయం జరిగేందుకు కట్టుబడి ఉన్న కూటమి ప్రజా ప్రతినిధులందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు.



# నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం








**లయన్స్ గవర్నర్ మాఘం గౌతం**

**లయన్స్ గవర్నర్ పర్యటన సందర్భంగా మూడు లక్షల రూపాయల సేవా కార్యక్రమాలు**

**.దివ్యాంగులకు కుట్టు మిషన్లు, వినికిడి యంత్రాలు,చక్రాల కుర్చీలు , మందుల పంపిణీ.**

**. దివ్యాంగ విద్యార్థులు 11 మందికి ఉపకార వేతనాలు**

**. 40 దివ్యాంగ కుటుంబాలకు ఉగాది రంజాన్ సరుకుల కిట్లు పంపిణీ**

**. జీవనజ్యోతి అంధుల పాఠశాలకు బియ్యం, నిత్యావసర కిట్ల పంపిణీ**

**. లైఫ్ పరివర్తన సెంటర్ హెచ్ఐవి బాలలకు నిత్యావసర సరుకుల పంపిణీ**

"నంద్యాల ప్రతినిధి:- మార్చి 23 పల్లె వెలుగ ఆదివారం లయన్స్ జిల్లా గవర్నర్ మాఘం గౌతం నంద్యాల పర్యటన సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజుల నిర్వహణలో,ఐ.ఎమ్ ఏ .రాష్ట్ర మాజీ అధ్యక్షుడు,లయన్స్ జిల్లా చైర్మన్ డాక్టర్ రవి క ృష?,లయన్స్ జిల్లా చైర్మన్,దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం.పీ.వి. రమణయ్యల పర్యవేక్షణలో పట్టణంలో మూడు లక్షల రూపాయల వ్యయంతో సేవా కార్యక్రమాలు విస్త ృతంగా నిర్వహించారు.బాలాజీ కళ్యాణ మండపంలో నిర్వహించిన భారీ సేవా కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి నాగ మహేష్, కూర ప్రసాద్ అరవేటి రాఘవేంద్రల సహకారంతో పేద మహిళకు ఉపాధి కోసం తోపుడు బండి, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లగిశెట్టి విజయ్ కుమార్ శెట్టి,రావుస్ విద్యా సంస్థల అధినేత అప్పారావు, గురు రాజా స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి, గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి,తోట శ్రీనివాస్, కూర మురళీక ృష? ప్రసాద్,పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు, రవి ప్రకాష్ ,గోళ్ళ సుదర్శనం, రామన్న, సుధాకర్ రావు, వెంకటేశ్వర్లు, డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, బాలాజీ విద్యా మందిర్ కరస్పాండెంట్ ఆర్ల వెంకటస్వామిల సౌజన్యంతో 15 మోటార్ తో పనిచేసే కుట్టు మిషన్లు,బేకర్స్ పార్క్ అధినేత సవ్వా మనోహర్ రెడ్డి, దంత వైద్యులు డాక్టర్ రాజీవ్,ఇమ్మడి వెంకట రామక ృష?దు, రాయసం బాబురావు, శ్రీ రామ డిజిటల్ అధినేత చంద్రమోహన్ ల ఆర్థిక సహకారంతో 5 చక్రాల కుర్చీలు,బవిరిశెట్టి శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, రావుస్ కళాశాల మౌని చంద్ర, రాహుల్ ప్రింటర్స్ చంద్రమౌళీశ్వర రెడ్డి, దూదేకుల దస్తగిరి, నాగ వీరాంజనేయులు విరాళంతో ఆరు మంది బధిరులకు వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు.22 మంది పేద విద్యార్థులకు రెండు వేల రూపాయల చొప్పున గోళ్ల సుదర్శనం,బాల అకాడమీ రవీంద్రనాథ్,ఎలుకూరి సురేష్, చింతమాని లాలి స్వామి,గుండె వైద్య నిపుణులు డాక్టర్ మురళీక ృష? ల సహకారంతో ఉపకార వేతనం అందజేశారు.నంద్యాల వికలాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆంధ్ర మెడికల్స్ అధినేత రమేష్ సౌజన్యంతో 10 మంది దివ్యాంగులకు నెలవారి మందులు అందజేశారు.స్థానిక స్నేహ వృద్ధాశ్రమానికి లయన్స్ యువజన విభాగం సభ్యులు కూర ప్రసాద్, రాజ్ భవన్, వంకదారి భరత్, కిషోర్ , సుహాస్ రాఘవ, పవన్, రాఘవ, డాక్టర్ శ్రవణ్ కుమార్, సందీప్, సుజిత్ రాఘవ, బొగ్గరపు పవన్ ల సౌజన్యంతో 100 కేజీల కంది బేడలు అందజేశారు. స్నేహ వ ృద్ధాశ్రమంలో స్వామి రెడ్డి, ఉపేంద్ర రెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. నంద్యాల శివార్లలో పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు ఏర్పాటుచేసిన లయన్స్ క్లబ్ స్వాగత బోర్డ్ ను లయన్స్ గవర్నర్ మాఘం గౌతం ఆవిష్కరించారు.పోలూరురోడ్డు లో ఉన్న జీవనజ్యోతి అంధుల పాఠశాలలో ఉన్న 25 మంది అంధ విద్యార్థులకు కాస్మెటిక్స్ కిట్లు,50 కేజీల బియ్యం లైన్స్ క్లబ్ కోశాధికారి మామిళ్ల నాగరాజు సౌజన్యం తో అందజేశారు. 40 మంది దివ్యాంగ కుటుంబాలకు ఉగాది, రంజాన్ సరుకుల కిట్లను సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కుంచా మహేశ్వరరెడ్డి,లెక్చరర్ కుమ్మరి సురేష్, రావుస్ కళాశాల ప్రిన్సిపల్ రొడ్డా సుంకయ్య, పాలూరి ప్రశాంత్,జాకీర్ హుస్సేన్ ,డివి సుబ్బయ్యల సహకారంతో అందజేశారు. లైఫ్ పరివర్తన సెంటర్ హెచ్ఐవి బాలలకు నిత్యావసర సరుకులు పసుపులేటి రఘురాముడు సహకారంతో అందించారు.వివిధ సేవా కార్యక్రమాలకు సహకరించిన దాతలను సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కసెట్టి వేణుమాధవ్, ఎం.పీ. వి. రమణయ్య, సతీష్ కుమార్ ల సహకారంతో శాలువా పూలమాలలతో సత్కరించి అభినందించారు. మధ్యాహ్నం బాలాజీ కళ్యాణమండపం సమావేశ భవనంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ జిల్లా గవర్నర్ మాఘం గౌతమ్ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ గత ఐదు దశాబ్దాల పైగా ప్రజలకు విస్త ృత సేవలు అందిస్తున్న దని ప్రశంసించారు. జీవనజ్యోతి అంధుల పాఠశాలకు క్లాస్ రూమ్ బెంచీల కోసం విరాళం ప్రకటించారు. డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు పలువురు తమ పిల్లలను లయన్స్ క్లబ్ లో చేర్పించి వారితో సేవా కార్యక్రమాలను నిర్వహింప చేసి సేవా వారసత్వాన్ని అందించడం విశేషం అన్నారు. పిల్లలకు ఆస్తులతో పాటు సేవా తత్వాన్ని కూడా వారసత్వంగా పంచాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ మాజీ చైర్మన్ ఏ. వి.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ అంధుల కోసం క ృత్రిమ మేధ తో రూపొందించిన కంటి అద్దాలను నంద్యాలలో, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ద ృష్టిలోపం ఉన్నవారికి అందించడానికి అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థతో సంప్రదిస్తామని ప్రకటించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్ భవిష్యత్తులో నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్త ృతం చేస్తామని ప్రకటించారు . లయన్స్ గవర్నర్ మాఘం గౌతమ్ ను నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ సంస్థల మాజీ చైర్మన్ ఎవిఆర్ ప్రసాద్ , లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మాఘం గౌతమ్ పర్యటనలో జరిగిన సేవా కార్యక్రమాలలో సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు , ఆంజనేయులు గుప్తా, జామ్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, నెల్లూరు లయన్స్ క్లబ్ నాయకులు విక్రమ్, కిరణ్, ఎంపీ వి రమణయ్య,లయన్స్ సభ్యులు, వివిధ సేవా కార్యక్రమాలకి సహకరించిన దాతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ విద్యతో మహిళలకు వరం....ఏపీఎం అంబమ్మ

### పరీక్షలకు 746 మహిళలు హాజరయ్యారు



జూపాడుబంగ్లా మార్చి 23 పల్లె వెలుగు ఉల్లాస్ నిరక్షరాసులైన మహిళలకు జీవిత కాలం అభ్యసన ఒక వరం వయోజనావిద్య అభ్యసించిన మహిళలకు ఆదివారం ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఏపిఎం అంబమ్మ ఆధ్వర్యంలో ఉల్లాస్ పరీక్షలు నిర్వహించారు. జూపడుబంగ్లాలో 16 పరీక్ష కేంద్రాల్లో 781 మంది మహిళలు పరీక్ష హాజరు కావాల్సి ఉండగా 746 మంది మహిళలు పరీక్షలు హాజరయ్యారు. 35 మంది పరీక్షలకు హాజరు కాలేదు. ఉల్లాస్ పరీక్షలతో మహిళ లు చైతన్యవంతులు, మెరుగైన జీవనోపాదులు చేస్తూ అందరికి ఆదర్శంగా ఉంటారని ఏపీఎం అంబమ్మ అన్నారు. 1.రాతపరీక్ష 2. చదవడం 3. రీసనింగ్ లెక్కలు మొత్తము 150 ప్రశ్నలు ఉంటాయి. 45% మార్కులు తెచ్చుకుంటే పాస్ అయినట్లుఅన్ని తెలిపారు.పరీక్షల్లో మహిళలు వాలంటీర్స్ ఇన్విసిలేటర్సగా సీసీలు గాంధి, దాస్సింగ్, డిపాల్, జి. నాగేశ్వరావు, బి. నాగేశ్వరావు, కరెన్న, జయలక్ష్మి రమేష్, బాలస్వామి, ఖైరన్, విజయభాస్కర్ కిరణ్ వీరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## భగత్ సింగ్ సూర్తితో ఉద్యమాలను ఉద్ృతం చేయాలి

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు ఎస్ రాజు,,,,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 23 భారతదేశ స్వతంత్రం కోసం దిశా భవిష్యత్తు ప్రజల శ్రేయస్ కోసం ప్రాణాలు సైతం లెక్కచేయక పోరాడి భారతదేశ ప్రజలతో చిరస్మినీయునిగా మిగిలిన కామ్రేడ్ భగత్ సింగ్ ను పూర్తిగా తీసుకొని నేటి యువతరం ప్రభుత్వం ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు ఉద ృతం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కే ప్రసాద్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 94 వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 27వ తేదీన పంజాబ్ రాష్ట్రంలోనే బట్కర్ కలాన్ లో పుట్టి ప్రపంచ చరిత్రలో 23 ఏళ్ల అతి చిన్న వయస్సులో పెట్టుబడిదారీ పాలన మార్గమైన బ్రిటిష్ చేతుల్లో ఉరికంభం ఎక్కిన భగత్ సింగ్ త్యాగజనుడు గాక గొప్ప దేశభక్తుడు అని కొనియాడారు. దేశానికి స్వతంత్రం వస్తే చాలదని సోషలిజం రావాలని కోరుతూ మార్క్స్ లెనిన్ రచనలను అధ్యయనం చేసిన నిజమైన కమ్యూనిస్టు అని తెలిపారు అయితే నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్య వాదం అని కూలీ కార్మిక ఉద్యోగరైతంగా ప్రజా వ్యతి ఈ కార్యక్రమంలో మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ బెట్టింగులు జోలికెళ్ళి జీవితాలు నాశనం చేసుకోకండి.

**క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు, పందెం రాయుళ్లుపై ప్రత్యేక నిఘా.**

**బెట్టింగులకు పాల్పడినా, నిర్వహించినా కఠిన చర్యలు...**

**బెట్టింగ్ ముఠాల కార్యకలాపాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి.**

**క్రికెట్ బెట్టింగులు పాల్పడినా, సహకరించినా కఠిన శిక్షలు..**

**- డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా..**

అమరావతి: చీఫ్ బ్యూరో మార్చి 23 పల్లె వెలుగ ఐపీఎల్ క్రికెట్ సీజన్ నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలాపాలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సీరియస్. అమాయక ప్రజలను యువతను లక్ష్యంగా చేసుకొని క్రికెట్ బెట్టింగ్ ద్వారా ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని వారిని ప్రలోభ పెట్టి క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తున్న వారిని వదిలే ప్రసక్తే లేదని వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని డిజిపి హెచ్చరించారు. ఐపీఎల్ క్రికెట్ సీజన్ నేపథ్యంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ బెట్టింగులు, బుకీల కదలికలపై ప్రత్యేక పోలీసు నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రికెట్ బెట్టింగులు నిర్వహించే వ్యక్తుల సమగ్ర సమాచారం పోలీస్ శాఖ వద్ద ఉందని అన్నారు. వినోదం కోసమే క్రికెట్ చూడాలని, బెట్టింగుల వైపు ప్రజలు మొగ్గుచూపుకూడదని పిలుపునిచ్చారు.

అప్పులు చేసి బెట్టింగులు పెట్టి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవద్దు అన్నారు. బెట్టింగ్ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల పట్ల యువత మరియు విద్యార్థులు ఎక్కువగా ఆకర్షితులు అవుతున్నారని వారిపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా పెట్టాలని అన్నారు. యువత బెట్టింగ్ రాయుళ్ళ వలలో పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. క్రికెట్ బెట్టింగులు పాల్పడినా, సహకరించినా కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ తరహా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని వ్యవస్థీక ృత నేరస్తులుగా పరిగణించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బెట్టింగులు జరుగుతున్నట్టు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియచేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బెట్టింగ్ ముఠాల చేతిలో మోసపోయిన వాళ్ళు ఫిర్యాదు చేస్తే నిందితులపై కేసు నమోదు చేసి చర్యలు చేపడతామన్నారు.



## పేకాట ఆడుతున్న ఎనిమిది మంది అరెస్ట్

పల్లె వెలుగ మార్చి 23 సమాచారం మేరకు డోన్ పట్టణం లో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1,02,390/- రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగినది. ముద్దాయిలపై కేసు నమోదు చేయడం జరిగినది.

**ముద్దాయిల వివరములు:** శివ శంకర్ గౌడ్,ఆల సురేంద్ర, మద్దిలేటి నాయుడు, భాస్కర్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,నాగా చారి,మనోహర్, లోకేష్

## జిల్లాలో సుమారు 47.8 మిల్లీమీటర్ల వర్షపాతం : అశోక్ కుమార్

అనంతపురం ( వాతావరణం) మార్చి 23 పల్లె వెలుగ అనంతపురం జిల్లా లో వాతావరణం భగభగ మండే ఎండల నుంచి భారీవర్ష బాదం మొదలైంది అనంతపురం జిల్లా వ్యాప్తంగా సుమారు 47.8 ల వర్షపాతం నమోదయినట్లు ముఖ్య ప్రణాళిక అధికారి అశోక్ కుమార్ పత్రిక ముఖ్యంగా తెలిపారు. శనివారం రాత్రి కురిసిన వర్షానికి అత్యధికంగా పెద్ద పప్పురు లో 13.2, పుట్లూరు 10.4, యాడికి 6.0, క్రాస్ సముద్రం 4.2, రాప్తాడు 4.0, కూడేరు 4.0, ఎల్లనూరు 2.4, పామిడి 2.4, అనంతపూర్ అర్బన్ 1.2 వర్షపాతం నమోదైనట్లు తెలిపారు.



## 26న గౌడనకుంట శ్రీ కెంచమాంభదేవి మరు జాతర మహోత్సవం



అమరాపురం పల్లె వెలుగ వార్చి : ఇదే నెల 26న బుధవారం అమరాపురం మండలం, తమ్మడేపల్లి పంచాయతీ, గౌడన కుంట గ్రామంలో వెలసిన శ్రీ కెంచమాంభదేవి మరు జాతర మహోత్సవంను నిర్వహించనున్నట్లు దేవాలయం యజమానులు, కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడనకుంట గ్రామంలో నూతన%శ్రీ%గా నిర్మించిన అమ్మవారి దేవాలయం ప్రారంభోత్సవం, శ్రీదేవి నూతన విగ్రహం ప్రాణప్రతిష్టపాన, పెద్ద జాతర మహో త్సవాలను ఘనంగా నిర్వహించిన విషయం తెల్సిందేనన్నారు. దీనిలో భాగంగానే 48 రోజులు మండల పూజ బుధవారం ముగుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో అదేరోజు అమ్మవారి మరు జాతర మహోత్సవంను నిర్వహించడం జరుగుతుం దన్నారు. కావున కుంచిటి సముదాయం నకు చెందిన సోమేనళ్ళి జానకల్లు గోత్రంనకు చెందిన అన్న దమ్ములు, అక్క చెల్లెమ్మలు, కుబంధావులు, అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కెంచమాంభ దేవి క ృపకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు. అదేవిదంగా 27న గురువారం నూతన దేవాలయం నిర్మాణం, అమ్మవారి పెద్ద జాతర మహోత్సవం నకు సంబందించిన లెక్కచారం నిర్వహించడం జరుపుతుందని గుడి యజమానులు, కమిటీ సభ్యులు తెలిపారు.

## రాయలసీమ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కు చిత్తశుద్ధి లేదు : అనంతపురం జిల్లా ప్రజా సంఘాలు




సీఎం చంద్రబాబు నాయుడయు కు రాయలసీమ అభివ ృద్ధిపై ఎటువంటి చిత్తశుద్ధి లేదని అనంతపురం జిల్లా ప్రజా సంఘాలు ఆవేదాన్ని వ్యక్తం చేశాయి. నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాకు బుందేల్ ఖండ్ ప్యాకేజీని అమలు చేయాలని ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివ ృద్ధి వేదిక డిమాండ్ చేసింది. అనంతపురం నగరంలో ప్రజా సంఘాలు... మేధావులు.. రైతు సంఘంల తో పాటు ఏపీ వెనుకబడిన రంగాల అభివ ృద్ధి వేదిక సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

## త్రాగునీరు సమస్యను పరిష్కరించాలి

### యు.ఈరమ్మ ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ,,,,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 23 ఎమ్మిగనూరు పట్టణంలోని సంజీవయ్య నగర్ సమీపంలో ఉన్న రాఘవేంద్ర కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించి కాలనీ ప్రజలను ఆదుకోవాలని ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) పట్టణ కార్యదర్శి యు. ఈరమ్మ మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. ఆ కాలనీలో ఆదివారం మున్సిపల్ నీటి ట్యాంక్ రావడంతో నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏపీ మహిళా సమాఖ్య నిరసన తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాఘవేంద్ర కాలనీలో త్రాగునీరు పైప్ లైన్ లేక పోవటంతో మున్సిపల్ వాటర్ ట్యాంక్ నీరుతో ప్రజలు కాలం గడుపుతున్నారని, ఈ మున్సిపల్ వాటర్ ట్యాంక్ 2 లేక 3 రోజులకు ఒకసారి లేక రావడంతో ఈ నీటి కోసం కాలనీ ప్రజలు కూలీ పనులు వదిలి ఇంటి దగ్గరే ఉండి నీరును పట్టుకోవడం జరుగుతుందని, ఇంటికి 5 బిందుల కన్నా ఎక్కువ దొరుకువని,ఈ ట్యాంక్ నీరు తాగి ప్రజలు అనేక రోగాల పాలవుతున్నారని వారు తెలిపారు. ఎన్నికల ముందు అనేక పార్టీల వారు వచ్చి ఓట్ల కోసం మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత చేతులెత్తేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి పైపులను వంటివి ఏర్పాటు చేయకుండా ఇంటి పన్నులు మాత్రం మున్సిపల్ అధికారులు ముక్కు పిండి వసూలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. కాబట్టి తక్షణమే రాఘవేంద్ర కాలనీలో తాగునీటి పైప్ లైన్, సీసీ రోడ్డు లు, డ్రైనేజీ సౌకర్యం కల్పించి ప్రజలను ఆదుకోవాలని లేని పక్షంలో ఏపీ మహిళా సమైక్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాట నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగవేణి, మునెమ్మ,షాహిన్,గౌరీ, సావిత్రమ్మ, సలీం తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందుకు ప్రాముఖ్యత ఉంది





డోన్, పల్లె వెలుగ మార్చి 23 రంజాన్ నెలలో ముస్లింలు సూర్య స్తమయ సమయంలో ఉపవాసం ముగించే సమయంలో తీసుకునే భోజ నాన్ని ఇఫ్తార్ అంటారు. ఉపవాసం ఉన్నవారికి ఇది రోజులోని ప్రధాన భోజనం ఉపవాసం ఉన్న వారికి రోజులోని మరో భోజనాన్ని సుహూర్ అంటారు. దీనిని తెల్లవారుజామున తింటారు.డోన్ పట్టణంలోని వైయస్సార్ నగర్ మోమిన్ మసీద్ నందు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం సాయంత్రం ముస్లిం సోదరులకు మహిళా సంఘం అధ్యక్షురాలు షమీం బేగం ఇఫ్తార్ విందు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాధవి లత, సూర్య పద్మ, లక్ష్మీదేవి, జోషు, రుక్సానా బేగం, షబానా పాల్గొన్నారు.

## జె న్ టి యూ లో బోర్డు ఆఫ్ స్టడీస్ సమావేశం.. సిలబస్ లో మార్పులు :వీసీ సుదర్శన్



అనంతపురం (విద్యా) మార్చి 23 పల్లె వెలుగ అనంతపురం జె ఏ న్ టి యూ యూనివర్సిటీ లో ని వీసీ కానారేన్స్ హాల్ లో శనివారం బోర్డు ఆఫ్ స్టడీస్(బి .ఓ. యస్.) సమావేశన్ని నిర్వహించారు. దీనికి సంభందించి వీసీ హెచ్. సుదర్శన్ రావ్ మాట్లాడుతూ... యూ యూనివర్సిటీ పరిధిలోని బీ. టెక్ 3,4 సంవత్సరాలకు ఆర్ 23 సిలబస్ లో మార్పులు చేయ్యను న్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వీసీ తో పాటు రిజిస్టార్ తో పాటు క ృష?య్య, డైరెక్టర్లు భానుమూర్తి సత్యనారాయణ పలురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపు

**ములుగు జిల్లా ప్రతినిధి .మార్చి 23 పల్లె వెలుగ** జగిత్యాల జిల్లా స్థాయి సమావేశం గ్రాండ్ సక్సెస్కొండగట్టు (జగిత్యాల జిల్లా): దేశంలో ప్రతి పౌరుడు తమ హక్కులను బాధ్యతలు తెలుసుకొని అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది సుంకనపల్లి రాము, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వడ్డిక అనిల్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మీడియా కన్వీనర్ రాచర్ల వేణు తదితరులు హాజరైన ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ రోజురోజుకు అవినీతి రాజ్యమేలుతుందని, దేశ సంపద అవినీతి అక్రమార్కుల చేతిలో దుర్వినియోగం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బలమైన ప్రజా పోరాటాల ద్వారానే దేశాన్ని అవినీతిపరుల నుండి కాపాడుకోగలమని ఆయన అన్నారు. అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించే కార్యచరణను జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రూపొందించిందని ఆయన పేర్కొన్నారు. అవినీతి రహిత సమాజం కోసం తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది సుంకనపల్లి రాము మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘనపై స్పందించడమే కాకుండా మంచిని పెంచడం మానవత్వాన్ని పంచడం వంటి కార్యక్రమాలతో పాటు భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి పెన్ను పేపర్ ను ఉపయోగించి దేశంలో మార్పు, చైతన్యం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ ప్రయత్నంలో 14 రాష్ట్ర కమిటీలు మన రాష్ట్రంలో 33 జిల్లా కమిటీల నిర్మాణం పూర్తి చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి కోల రాజేశం గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి గణేష్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు గుగ్గిళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోని పలు మండల కమిటీల ప్రతినిధులకు నియమక పత్రాలు అందించారు.

గొల్లపల్లి మండల కమిటీ
అధ్యక్షులుగా: దేవరకొండ శ్యాంసుందర్
ప్రధాన కార్యదర్శిగా: ఎండి నజీర్ పాషా
సంయుక్త కార్యదర్శిగా: సిరికొండ గణేష్
వెలగటూరు మండల అధ్యక్షులుగా: ధర్మాజీ ప్రమోద్
జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులుగా: పాలకుర్తి రంజిత్ ప్రధాన కార్యదర్శిగా: ముద్దసాని అజయ్
మల్యాల మండల అధ్యక్షులుగా: సామల లక్ష్మీనారాయణ
ప్రధాన కార్యదర్శిగా: ఆడెపు భరత్ కుమార్
సారంగాపూర్ మండల కమిటీ
అధ్యక్షులుగా: న్యారబోయిన వంశీ
ఉపాధ్యక్షులుగా: తుపాకుల జితేందర్
ప్రధాన కార్యదర్శిగా: రాసమల్ల రాకేష్
సంయుక్త కార్యదర్శిగా: నలువాల సుమన్
కోరుట్ల మండల అధ్యక్షులుగా: మిట్టపల్లి గణేష్
కోరుట్ల పట్టణ అధ్యక్షులుగా: ఆదిపెల్లి మహేష్ గౌడ్



కథలాపూర్ మండల కమిటీ
అధ్యక్షులుగా: గండి రాజేశం
ఉపాధ్యక్షులుగా: మల్యాల ప్రశాంత్
ప్రధాన కార్యదర్శిగా: బుర్ర మనోజ్ కుమార్
సంయుక్త కార్యదర్శిగా: మర్రిపెల్లి గణేష్

తదితరులకు నియామక పత్రాలు అందించి సంస్థ విధివిధానాలకు అనుగుణంగా కృషి చేయాలని పేద ప్రజల పక్షాన నిలబడాలని సూచించారు.

# భగత్ సింగ్ విప్లవ స్ఫూర్తి చిరస్మరణీయం.

## ఎంసిపిఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి. ఎంసిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

**కేసముద్రం, మార్చి 23( పల్లె వెలుగు** దేశంలోని యువతలో విప్లవ భావాలను రగిలించిన ధీరుడు భగత్ సింగ్ అని, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చిరస్మరణీయుడని ఎంసిపిఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి కొనియాడారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కట్టు కాలువ తండాలో ఆదివారం విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతిని ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఎంసిపిఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ భగత్ సింగ్ వంటి మహనీయుల త్యాగం వల్లనే మనకు స్వేఛ్ఛ, స్వాతంత్ర్యం అందిందన్నారు. దేశాన్ని బ్రిటిష్ పాలకుల గుదిబండ నుండి విముక్తం చేయడానికి భగత్ సింగ్ తన జీవితాన్ని అంకితం చేశాడని తెలిపాడు. స్వేఛ్ఛ కోసం పోరాడే ప్రతి భారతీయుడి హృదయంలో భగత్ సింగ్ ఆత్మ సజీవంగా ఉంటుందన్నారు. నిర్భయంగా ఉరిశిక్షను స్వీకరించిన భగత్ సింగ్ ధైర్యానికి ప్రతీకగా నిలిచాడని కొనియాడారు. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో



భగత్ సింగ్ పోరాటం ఒక అజరామర గాధగా నిలిచిందన్నారు. ఇంకొకరు బతికేందుకు తాను చనిపోవడానికి సిద్ధం అన్న భగత్ సింగ్ మాటలు ఇప్పటికీ దేశభక్తిని రగిలిస్తాయని అన్నారు. యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని, సమాజానికి మార్గదర్శకులుగా మారాలని సూచించారు. భగత్ సింగ్ చూపిన మార్గంలో నడిచినప్పుడే మన దేశం నిజమైన స్వేఛ్ఛను పొందుతుందని అన్నారు. ఈ రోజు భగత్ సింగ్ త్యాగాన్ని గర్వంతో స్మరించుకుంటూ, ఆయన ఇచ్చిన పోరాట స్ఫూర్తితో విప్లవ జోహార్లు అర్పిస్తూ ప్రజా పోరాటలకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాటోత్ బిచ్చానాయక్, గుగులోతు దేవ్లా, వాంకుడోత్ కుమారస్వామి, ఆంగోత్ భీమా, మంగ కట్టయ్య, వాంకుడోత్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో కొత్త పాలనా వ్యవస్థ: జీపీఓల విధులు ఏమిటంటే..?


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 23(పల్లె వెలుగు**

తెలంగాణా పాలనలో సరికొత్త వ్యవస్థ ఆవిష్కృతం కాబోతోంది. రాష్ట్రంలో రెవెన్యూ శాఖ తరపున 10,954 కొత్త పోస్టులను మంజూరు చేస్తూ ప్రభుత్వం నిన్న ఉత్తర్వు జారీ చేసిన సంగతి తెలిసిందే. విలేజ్ లెవెల్ ఆఫీసర్లు ( వి ఎల్ ఓ ) పేరుతో క్రియేట్ చేసిన ఈ ఉద్యోగాల భర్తీతో గ్రామ పరిపాలనను బలోపేతం చేయనున్నట్లు ప్రభుత్వం తన ఉత్తర్వులో స్పష్టం చేసింది. అయితే వ్యవహారికంలో మాత్రం ఈ పోస్టుల్లో నియమితులయ్యేవారిని గ్రామ పాలనా అధికారులు ( జిపిఓ )లుగా సంబోధించనున్నారు. ఇంతకీ వీళ్లేం చేస్తారు? నిత్యం వీళ్ల విధులేమిటి? అనే ప్రశ్నలు సహజంగానే ఉదయిస్తున్నాయి. మంజూరైన మొత్తం 10,954 పోస్టుల్లో గతంలో వీఆర్వో, వీఆర్ఏలుగా వ్యవహరించినవారినీ తీసుకోనున్నారు. ఆప్షన్ల ద్వారా వీరిని ఈ పోస్టుల్లో నియమించనున్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రద్దయిన వ్యవస్థలోని వీఆర్వో, వీఆర్ఏలను కూడా జీపీవోలుగా నియమించనున్నారు. ఆసక్తి గల మాజీ వీఆర్వోలు, వీఆర్ఏలను రాత పరీక్షల ద్వారా మాత్రమే జీపీవోలుగా నియమించే అవకాశముంది. మంజూరైన మొత్తం పోస్టుల్లో మొత్తం కొత్తవారినే నియమిస్తే ప్రభుత్వం ఖజానాపై భారం పడే పరిణామాల్లో మాజీ వీఆర్వో, వీఆర్ఏలవైపు సర్కారు మొగ్గు చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. జీపీవోల నియామకానికి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు ప్రతి జీపీవోలుగా నియమితులైన వారు




భూహక్కులు, ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపిక, భూముల సర్వేల్లో సహకరించడం, విద్యార్హత ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించిన ఎంక్వయిరీలు, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కుదర్చడం వంటి కీలక బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుంది. మొత్తంగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వ్యవహరించేందుకు వీరి నియామకం జరుగుతోంది. ఓరకంగా చెప్పాలంటే వైఎస్ జగన్ హయాంలో ఏపీ ప్రభుత్వం నిర్వహించిన వలంటీర్ల వ్యవస్థ తరహాగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అయితే జగన్ ప్రభుత్వ తరహా వలంటీర్ల నియామకం కాకుండా, ప్రభుత్వ ఉద్యోగాల్లోనే ఇటువంటి వ్యవస్థను తెలంగాణా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుండడం గమనార్హం. ఇది ఏమేరకు ప్రభుత్వ లక్ష్యాన్ని, ఆశయాన్ని నెరవేరుస్తుందనేది మున్ముందు చూడాల్సిందే. ఎందుకంటే గ్రామ స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం జీపీవోల నియామకం ద్వారా రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తుండడం ప్రజలు ప్రజాస్వామ్యవాదులు సంతోషం వ్యక్తం చేశారు

# ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

## – అధ్యక్షునిగా కె.శంకర్ రావు,ప్రధాన కార్యదర్శిగా ఎం కృష?, కోశాధికారిగా ఏ.సదానందం

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 23పల్లె వెలుగు**

ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్లో ములుగు మండల ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఆదివారం ఎన్నుకున్న ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీ అధ్యక్షుడు గా కే శంకర్రావు, ప్రధాన కార్యదర్శిగా ఎం కృష?, కోశాధికారిగా ఏ సదానందం ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం బలపడడానికి మా వంతు కృషి చేస్తామని అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆర్ఎంపీల మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలపై



చర్చించి సంఘం బలపడడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆర్.ఎం.పి లు డిపి జనార్ధన్, కే రాజమౌళి, బి రవీందర్, ఎండి రహీముద్దీన్ ఇతర ఆర్ఎం పి పాల్గొన్నారు.

# బీజేపీ ఉత్తర,దక్షిణ భారతదేశా ల మధ్య ఆరని చిచ్చు పెట్టింది : రామకృష్ణ




**అనంతపురం మార్చి 23 పల్లె వెలుగ** కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా అనంతపురం సీ .పీ.ఐ. ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. డి లిమిటేషన్ పై సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. లౌకిక వాదానికి, ప్రజాస్వామ్యానికి... సోషలిస్ట్ భావాలను పెను ప్రమాదం ఏర్పడిందని సీ పీ ఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష? ఆవేదన ను వ్యక్తం చేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే మరియు ఎంపీ



**గుంతకల్ అనంతపురం జిల్లా (సాంస్కృతిక వెలుగు ) నంది మార్చి 23 పల్లె వెలుగు** గుంతకల్లు ఈద్ ఘా మైదానంలో ఉపవాస దీక్షపరులకు ఎమ్మెల్యే స్థానిక గుమ్మనూరు జయరాం, స్థానిక ఎంపీ అంబికా లక్ష్మీనారాయణలు హాజరయ్యారు. ముందుగా మసీదులో సామూహిక ప్రార్థన ను నిర్వహించారు. అనంతరం ఉపవాస దీక్షపరులకు ఫలహారాలు ఇచ్చి దీక్ష ను విరమింప చేశారు. ఉపవాస దీక్షపరుల కోసం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును ఎమ్మెల్యే, ఎంపీ ప్రారంభించారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడిగా కొనకొండ్ల రాజేష్



**అనంతపురం మార్చి 23 పల్లె వెలుగు** బిజెపి జిల్లా అధ్యక్షుడిగా కొనకొండ్ల రాజేష్ ఎంపికయ్యారు. ఆదివారం అనంతపురం నగరం షిరిడి లేడీస్ హాస్టల్ లో కురవ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమంలో కొనకొండ్ల రాజేష్ ను ఘనంగా సన్మానించారు. బిజెపి లో సాధారణ కార్యకర్తగా పనిచేసి, అంచలంచలుగా ఎదిగి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో కురబ కులస్తులు అందరూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సూపర్ సింగర్ ఫైనల్ పోస్టర్ ఆవిష్కరణ : డైరెక్టర్ దినేష్ తేజ చింతలూరు




**అనంతపురం మార్చి 23 పల్లె వెలుగు** అనంతపురంలో సూపర్ సింగర్ ఫైనాన్స్ పోస్టర్ను డైరెక్టర్ దినేష్ తేజ చింతలూరు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొదటి,రెండు రౌండ్లు ముగియడంతో ఫైనల్ రౌండ్ అనంతపురం హౌసింగ్ బోర్డ్ విద్యుత్ కళాసక్తి వేదికలో ఉగాది రోజున మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఫిలిం మేకర్ రషీద్ బాషా, తోట బాలన్న మొదలైన వారు పాల్గొన్నారు.

# భగత్ సింగ్,రాజగురు సుఖ్ దేవుల త్యాగం అజరామరం.

**కేసముద్రం, మార్చి 23( పల్లె వెలుగు:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్లో ఆదివారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు సిపిఎం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ నూనూగు మీసాల నూతన యవ్వనం లోనే దేశభక్తిని అణువణువున నింపుకొని దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహోన్నత త్యాగమూర్తులు భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవులని, వారి ఆశయ సిద్ధికై కంకణ బద్ధులమై సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో మన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు. యువతి, యువకులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో చాగంటి కిషన్, జల్లే జయరాజు, కావటి నరసయ్య, వేల్పుగొండ సావిత్ర, యాకాంబరం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ పోరాట స్పూర్తితో దోపిడిపై ఉద్యమించాలి.



**కేసముద్రం, మార్చి 23 పల్లె వెలుగు:** దోపిడీ లేని వ్యవస్థ కోసం ఉద్యమించి తమ ప్రాణాలను అర్పించిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవుల సూార్తితో నేటి యువత పోరాడాలని ప్రగతి శీల యువ జన సంఘం జిల్లా కార్యదర్శి కందాల రంగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం పివైఎల్, పిడిఎస్ఎస్ రాష్ట్ర కమిటీ ల పిలుపులో భాగంగా భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవుల 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి జోహార్లు అర్పించి, మాట్లాడుతూ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం యుక్త వయసులో ఉన్న భగత్ సింగ్ లాంటి వారు అనేక మంది విప్లవ వీరులు ఉరికంబానికేక్కడం జరిగిందన్నారు. తెల్ల దొరలు వెళ్లి నల్ల దొరలు గద్దెనెక్కే బూటకపు స్వాతంత్ర్యం వద్దు అంటూ గర్జించి సామ్యవాద, సోషలిస్టు దేశం కావాలంటూ నినదించిన మహా గొప్ప వీరులన్నారు. కులం, మతం వద్దు అంటూ అందరూ సమానమే అంటూ సమ సమాజం కోసం కలలుగన్న మహా గొప్పవీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. 23 సంవత్సరాల యువ ప్రాయంలోనే నా నెత్తురు వ ృధా కాదు, నేను ఎందుకు నాస్తికుడినయ్యాను అంటూ మంచి విశ్లేషణ తో కూడిన రచనలు చేసాడని రవి తెలిపారు.నేడు దేశంలో మత కల్లోలాలు స ృష్టిస్తూ దేశాన్ని రక్తపాతం లోకి కేంద్ర ప్రభుత్వం నెట్టుతుందని ఆరోపించారు. హిందూ,ముస్లిం,క్రిస్టియన్ల మధ్యన విభేదాలు స ృష్టించి గొడవలు స ృష్టించి తమ స్వార్థం కోసం యువతను పక్కదారి పట్టించడం జరుగుతుందని అన్నారు. దేవుని పేరుతో రాజకీయం చేస్తూ ఆదాని, అంబానీ లాంటి వాళ్లకు వేలకోట్ల రూపాలు దేశ సంపదను దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా యువత, విద్యార్థులు ఆలోచించి కుల, మత, దోపిడి లేని నవ సమాజాన్ని నిర్మించుకునే బాధ్యత తమపై ఉందని కోరారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలను విస్మరిస్తుందని, వార్షిక బడ్జెట్లో ఉద్యోగ భ ృతి ఎందుకు ప్రతిపాదించలేదని ప్రశ్నించారు.

# ముదిరాజులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి





**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు మేనిఫెస్టో హామీల మేరకు ముదిరాజులను బిసి-డి నుండి బి సి (ఎ ) మారుస్తామని హామీ ఇచ్చారు ముదిరాజ్ ఎంప్లాయిస్ %ఉ% ప్రొఫెషనల్ అసోసియేషన్ ( మేప )లి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ (మేపా) రాష్ట అధ్యక్షుడు రేగుల మొగిలి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బీస రమేష్ ముదిరాజ్ గార్ల సారధ్యంలో,లి సన్మాన కార్యక్రమం**

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 23 పల్లె వెలుగు )** హనంకొండ న్యూస్ టుడే : ఆదివారం (మేపా) తెలంగాణ రాష్ట్రలి లికార్యాలయంకి ఘన స్వాగతం పలుకుతూ,లితెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ లిబొౌర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది...ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ.లి ఎన్నికల హామీ ప్రకారం,

బిసి-(డి) నుండి బీసీ(ఏ) కి మార్చాలని, ముదిరాజ్ లకి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి కార్పొరేషన్ నుండి ముదిరాజ్ లందరికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ గారిని కోరడం జరిగింది. అలాగే (మేప) రాష్ట్ర అధ్యక్షులు రేగుల మొగిలి ముదిరాజ్ గారు మాట్లాడుతూ...లి అనేకమంది మత్స్య కారులు చెరువులలో చేపలు పట్టుకున్నప్పుడు ఆకస్మాత్తుగా మరణించిన సందర్భంలో వారికి ఇన్సూరెన్స్ రూపంలో గానీ, మరే రూపంలో కానీ ఆర్థిక సహాయం అందేలా చూడాలని కోరారు, అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ.. ముదిరాజులకు రాష్ట్రస్థాయిలో మరియు జిల్లా,మండల స్థాయిలో ప్రత్యేక భవనాలు నిర్మించి, ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు, అలాగే రాష్ట్ర కోశాధికారి పెండెం మధుసూదన్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ, 60 సంవత్సరాలు నిండిన ప్రతీ మత్స్య కారుడికి పెన్షన్ విధానం అమలు చెయ్యాలని కోరారు... రాబోయే స్థానిక ఎన్నికలలో ముదిరాజులకు సముచిత స్థానం ఇచ్చే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో (మెప) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భయ్య అశోక్ ముదిరాజ్, మల్లిక్ ముదిరాజ్,పోతిరెడ్డి సత్తయ్యలి ముదిరాజ్, బుర్రి సంపత్ ముదిరాజ్, పోలు పరమేశ్వర్ ముదిరాజ్, గూళ్ల వెంకన్న ముదిరాజ్, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్,

హనుమకొండ జిల్లా ఫిషరీస్ చైర్మన్ ప్రణయ్ ముదిరాజ్,ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, హైకోర్టు అడ్వకేట్ వినోద్ ముదిరాజ్, మాజీ. కార్పొరేటర్ మండల సమ్మయ్య ముదిరాజ్, గూళ్ల రవికిరణ్ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు...



# ములుగు పద్మశాలి సహకార పరపతి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 23 పల్లె వెలుగు** ములుగు మండల కేంద్రంలో పద్మశాలి పరపతి సంఘం 26వ వార్షిక సర్వసభ సమావేశం లక్నవరం లో అధ్యక్షుడు సామల మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ సందర్భంగా సామల మోహన్ రావు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా ములుగు సహకార పరపతి సంఘం సభ్యుల సహకారంతో దిగ్విజయంగా నడుస్తుందని అన్నారు. ఈ సర్వసభ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగనది. దీనికి ఎన్నికల అధికారులు గా మార్త రమేష్ బాబు, ఎన్ చంద్రమౌళి సబ్బాని రవీందర్ పరపతి సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా సామల మోహన్ రావు కార్యదర్శిగా ఎన్ చంద్రమౌళి కోశాధికారిగా ఆడెపు రాజు ఉపాధ్యక్షులుగా పెండం బిక్షపతి, కోడూరు రవి, సహాయ కార్యదర్శిగా చుంచు రమేష్, సబ్బాని రవీందర్ సహకోశాధికారిగా కొండ యుగంధర్ డైరెక్టర్గా ఈర్నవడ్ల రాజమౌళి, అంకం సాంబయ్య,ఇంజపూరి వెంకట్, మామిడాల కోటయ్య,బంక మార్కండేయ గౌరవ సలహాదారులుగా కొండి సదానందం చేరాల రాజలింగం,గుర్రపు శ్రీధర్, ఇంజపురి నరసింహారావు ఆడిటర్లుగా మార్త రమేష్ బాబు ఆముదాల భాస్కర్, గౌరవ అధ్యక్షులుగా కందగట్ల సారయ్య ములుగు పద్మశాలి సహకార పరపతి సంఘం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా వీరిని ఎన్నుకోవడం జరిగినది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులచే మార్త రమేష్ బాబు ప్రమాణ స్వీకారం చేయించినారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సామల మోహన్ రావు మాట్లాడుతూ సభ్యుల సహకారంతో ములుగు పరపతి సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ములుగు పద్మశాలి పరపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు

# శారద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు






**డాక్టర్ పోరిక ప్రశాంత్ నాయక్**

**ములుగు జిల్లా బ్యూరో: మార్చి 23 పల్లె వెలుగు** ములుగు మండలం పత్తిపల్లి గ్రామంలో శారదా మల్టీస్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ పోరిక ప్రశాంత్ నాయక్ ఉచిత మెడికల్ హెల్త్ క్యాంపు మరియు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి మొత్తం100 కు పైగా మందికి పరీక్షలు చేయగా అందులో 27 మందికి గాను కంటిచూపు లోపన్ని గుర్తించి వారికీ ఆపరేషన్ చేయించుకోవాలని సూచించటం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు యువకులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యా లకు అలవాటు పడి అమాయక యువకులు జీవితాలు చిద్రం అయి పోతున్నాయి. మత్తు మాదకద్రవ్యాలు అలవాటు పడ్డ యువకుల యొక్క అవయవాలు పని చేయకపోవడం వివిధ రకాల వ్యాధులకు గురి కావడం జరుగుతుంది మత్తు పదార్థాలు వల్ల జరిగే అనార్థలే ఎక్కువ ఉంటాయని అలాంటి చెడు అలవాటులు ఉన్నవారు నిషేధించి కుటుంబాన్ని క్షేమంగా చూసుకోవాలని డాక్టర్ ప్రజలకు యువకులకు తెలిపారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది టెక్నీషియన్ సోహెల్. సిస్టర్ వెన్నెల. ఫార్మసిస్ట్ నవీన్ పాల్గొన్నారు

# భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్ ల త్యాగం మహోన్నతమైనది.



**కేసముద్రం, మార్చి 23 పల్లె వెలుగు:** కేసముద్రం మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే సెంటర్లో ఆదివారం భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్ ల 94 వ వర్ధంతి కార్యక్రమం ఎంసిపిఐయు-ఏఐసీటీయుల ఆధ్వర్యంలో నిర్వహించి, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా ఎంసిపిఐయు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఆనాడు భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్ లు పరాయి దేశస్థులు మా దేశాన్ని వదిలిపెట్టి వెళ్ళండి అని దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాడితే, నాటి పాలకులు ఉరిశిక్ష విధించగా 1931 మార్చి 23న ఉరికంభం ఎక్కి తమ ప్రాణాలను అర్పించారని అన్నారు. ఆ వీరుల ప్రాణ త్యాగం మహోన్నతమైనదన్నారు. నేటి యువతీ యువకులు వారి ప్రాణ త్యాగాలను, పోరాట సూార్తిని ఆదర్శంగా తీసుకొని నేటి పాలకులు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు నాయకులు బొల్లోజు రాంమ్మోహన చారి, వేల్పుల వెంకన్న, ఏఐసీటియు నాయకులు రమణబోయిన సురేష్, ధారావత్ వీరన్న, సింగిరెడ్డి కరా?కర్, నేరడ వీరస్వామి, ఎండి హబీబ్, పనికర యాకమల్లు, భాషబోయిన మల్లయ్య, దుగ్గిరాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ హెచ్ పి ఎస్ మండల, పట్టణ అధ్యక్షుల నియామకం





**కేసముద్రం, మార్చి 23 పల్లె వెలుగు:** కేసముద్రం మండల లంబాడి హక్కుల పోరాట సమితి కేసముద్రం మండల అధ్యక్షులుగా అజ్మీర బాలు నాయక్, కేసముద్రం టౌన్ అధ్యక్షులుగా గుగులోతు నరేష్ నాయక్ లను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్, జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ లు నియమించారు. ఆదివారం కేసముద్రం మండలంలో జరిగిన లంబాడి హక్కుల పోరాట సమితి సమావేశంలో వీరిని నియమించగా, కేసముద్రం మండల లంబాడి జాతి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఎల్ హెచ్ పి ఎస్ తరపున హక్కులను సాధించడంలో ప్రజల తరపున ప్రజలతో పాటు ముందుంటామని తెలిపారు.

# రావెప్ కార్యక్రమం నిర్వహించిన ఆగ్రి విద్యార్థులు



**కేసముద్రం, మార్చి 23( పల్లె వెలుగు:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థులు రిభ్కా, రోహిణి, సిరి, శ్రేయ, ఉష ఆదివారం అమీనాపురంలో రైతులకు రావెప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉల్లికొడు, కత్తెర పురుగు నివారణకు పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆరుద్రపు శ్రీనివాస్, గడిపెల్లి రవికుమార్, అంబటి నాగమల్లు, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, కాసు సతీష్, లింగాల యుగేందర్, గునుగంటి శ్యామ్, కొడుకటి ఐలయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సేన కేసముద్రం మండలం అధ్యక్షుడుగా కొండపల్లి రాకేష్ రెడ్డి నియామకం.

**కేసముద్రం, మార్చి 23 పల్లె వెలుగు:** కెటీఆర్ సేన కేసముద్రం మండలం అధ్యక్షుడుగా కొండపల్లి రాకేష్ రెడ్డిని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వాంకుడోత్ తరుణ్ నాయక్ లు నియమించారు. ఈ సందర్భగా తనపై నమ్మకంతో కెటిఆర్ సేన మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన కేటీఆర్ సేన రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులకు, బిఆర్ఎస్ రాకేష్ రెడ్డి క ృతజ్ఞతలు తెలిపారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501

EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499